# ప్రజల ఆవేదనపై పట్టింపేదీ?



2లో...

**పరిష్కారానికి దారేదీ..!!**

ప్రజాపాలన దరఖాస్తులపై సందిగ్ధత

కార్యాలయాల చుట్టు తిరుగుతున్నా పనులు కావడంలేదంటున్న ప్రజలు




# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

సోమవారం 11, మార్చి 2024 | 16 పేజీలు


# బీఆర్ఎస్.. సైలెంట్

## ఖాళీ అవుతున్న కారు

- కాంగ్రెస్‌లోకి పరకాలు, తొర్రూరు, వర్ధన్నపేట మునిసిపల్ చైర్మన్లు, కౌన్సిలర్లు.. అదేబాటలో వరంగల్ మేయర్ గుండు సుధారాణి?
- తాజాగా డీసీసీబీ చైర్మన్ రవీందర్‌రావు, అతడి సతీమణి..
- అడ్డుకట్ట వేయడంలో నాయకత్వం విఫలం
- ఇప్పటికీ స్తబ్దుగానే గులాబీ నేతలు
- దిక్కుతోచని స్థితిలో క్యాడర్
- చర్చనీయాంశంగా మారిన పార్టీ ఫిరాయింపులు



2 లో..

**వరంగల్, ప్రభాతవార్త :** ఉద్యమాల ఖిల్లా ..ఓరుగల్లులో టీఆర్ఎస్‌కు షాక్ మీద షాక్ తగులుతోంది. ఉమ్మడి జిల్లాలో రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. బీఆర్ఎస్‌కు చెందిన మాజీ ఎమ్మెల్యేలు, మాజీ ఎంపీలు, మునిసిపల్ చైర్‌పర్సన్‌లు, కౌన్సిలర్లు, జడ్పీటీసీలు, ఎంపీటీసీలు, సీనియర్ నాయకులు ఒక్కొక్కరుగా పార్టీని వీడుతున్నారు. క్యాడర్ పార్టీనీ వీడుతున్నా వారి అడ్డుకునే నాయకత్వం కరువైంది. తాజాగా శనివారం ఉమ్మడి వరంగల్ జిల్లా డీసీసీబీ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు, ఆయన సతీమణి ఐనవోలు ఎంపీపీ మధుమతిలు బీఆర్ఎస్‌ను వీడీ కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాగా, బీజేపీ, కాంగ్రెస్ పార్టీ రానున్న ఎంపీ ఎన్నికల్లో పోటీకి సంబంధించి దూసుకుపోతుంటే బీఆర్ఎస్ మాత్రం అందుకు విరుద్ధగా సైలెంట్ అయిపోయింది. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో అధికార బీఆర్ఎస్ ఓటమి పాలై కాంగ్రెస్ అధికారం దక్కించుకుంది. అసెంబ్లీ ఎన్నికలకు ముందు గెలుపు ధీమాతో ఉన్న నాయకులు ఓటమి చవిచూడడంతో ముఖ్య నాయకులతో పాటు ద్వితీయ శ్రేణి క్యాడర్ కూడా బీఆర్ఎస్ పార్టీని వీడుతున్నారు.



# ఇచ్చిన మాటకు.. కట్టుబడి ఉన్నాం

2 లో..

- ఆరు గ్యారంటీలను అమలు చేస్తాం
- పేదరిక నిర్మూలన కోసం కృషి
- ప్రజల సంక్షేమానికి చిత్తశుద్ధితో పనిచేస్తాం
- మంత్రులు పొంగులేటి, కొండా సురేఖ, సీతక్క
- వరంగల్‌లో రూ.280.85కోట్లతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

## మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, కొండా సురేఖ, సీతక్క

**వరంగల్, ప్రభాతవార్త :** కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి పనిచేస్తుందని మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, కొండా సురేఖ, ధరసరి సీతక్క అన్నారు. గ్రేటర్ వరంగల్ నగర అభివృద్ధిలో భాగంగా ఆదివారం వరంగల్‌లోని ఎస్ఎన్ఎం క్లబ్ ప్రాంగణంలో జరిగిన కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ఇక్కడ నుంచి రూ.280.85కోట్ల వ్యయంతో పలు అభివృద్ధి పనులకు రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, రాష్ట్ర పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, రాష్ట్ర పంచాయతీ

విగత జీవులుగా ఉన్న చిన్నారులు



2 లో..

# అమానుషం

**విషం కలిపిన పాలుతాగి చిన్నారుల కన్నుమూత**

**పరారీలో తల్లిదండ్రులు**

**గార్ల, మార్చి10 ప్రభాతవార్త:** విషం కలిపి ఉన్న పాలుతాగి అభంశుభం తెలియని ఇద్దరు చిన్నారులు అనుమానాస్పద స్థితిలో కన్నుమూసిన విషాదసంఘటన ఆదివారం మండలంలో జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధి సీతంపేట పంచాయితీ అంకన్నగూడెం గ్రామానికి చెందిన పెండగట్ల అనిల్ బయ్యారం మండలం నామాలపాడు గ్రామానికి చెందిన దేవితో ప్రేమవివాహం జరిగిందని, కూలీపనులు చేసుకుంటు

# రైతులను ముంచిన.. కిలాడీ


**మంగపేట ప్రభాతవార్త:** రైతులు కష్టపడి 10నెలలు పంట పండిస్తేనే అంతంత మాత్రమే లాభాలు కానీ నష్టాలు కానీ వస్తాయి. రైతుల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని కొందరు బ్రోకర్లు తమ మందులు మిర్చి తోటల్లో వాడితే నల్లి, ముడత, పురుగు పోతుందని, వారం రోజుల్లో తోట పచ్చగా కొత్త ఇగురు వస్తుందని, తోట పెరుగుదల వస్తుందని రైతులకు మాయ మాటలు చెప్పి ఒక్కో ఎకరాకు 3రకాలు మందు కేవలం రూపాయలు 2వేల నుండి 26వందల వరకు వసూళ్ళు చేసుకుని ఉడాయించిన కాళేశ్వర సీడ్స్ బయోకంపెనీ వారి ఘనకార్యం మంగపేట మండలంలో జరిగింది.

- రైతుల అమాయకత్వంతోనే మోసపోతున్నారా
- ఒక్క ఎకరాకు రెండు వేల నుండి 24వందలు
- కిలాడి మందు కొడితే ఎండిన మిర్చి తోటలు
- కిలాడి మందు వాడి నష్టపోయిన రైతులు
- కంపెనీపై చర్యలు తీసుకోవాలంటున్న రైతులు




8లో..

# స్వాములోరి కబంధ హస్తాల్లో.. ఐటీడీఏ బంధీ?




2 లో..

**ఏటూరునాగారం ఐటిడిఏ ప్రభాతవార్త:** గిరిజనుల అభివృద్దే ధ్యేయంగా ఏర్పడ్డ ఐటిడిఏలో అవినీతి తిమింగలం గుత్తాధిపత్యం చలాయిస్తోంది. తానే రాజు తానే మంత్రి అన్నట్లు ఐటిడిఏలో ఓ స్వామిలోరి అవినీతి లీలలు ప్రస్ఫుటంగా కనిపిస్తున్నాయి. ఐటిడిఏలో ఆ అవినీతి అధికారి కొన్ని ఏండ్ల నుండి తిష్టవేసి గిరిజనుల సొమ్మును పందికొక్కులా కాజేస్తున్నారని అడవి బిడ్డలు ఆవేదన చెందుతున్నారు. ఐటిడిఏలో ఏండ్ల తరబడి

- ఐటిడిఏని భ్రష్టు పట్టిస్తున్న దామోదరుడెవరు...?
- గిరిజన బతుకులను చింధ్రం చేస్తున్న స్వాములోరి లీలలపై పిఓ దృష్టిసారించేనా...?

## బీఆర్ఎస్ సైలెంట్

### (మొదటి పేజీ తరువాయి..)

రోజురోజుకు బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్, బీజేపీలో చేరే వారి సంఖ్య పెరుగుతుంది. ఉద్యమ జిల్లా ఓరుగల్లులో బీఆర్ఎస్‌కు దెబ్బమీద దెబ్బ తగులుతోంది.

**రాజయ్యతో మొదలు..**

ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలో రెండు లోక్‌సభ స్థానాలు ఉండగా వరంగల్ నియోజకవర్గం ఎస్సీలకు, మానుకోట నియోజవర్గం ఎస్టీలకు రిజర్వ్ చేయబడింది. ఈ రెండు స్థానాలను గత ఎన్నికల్లో బీఆర్ఎస్ కైవసం చేసుకుంది. వరంగల్ నుంచి పసునూరి దయాకర్, మానుకోట నుంచి మాలోతు కవిత విజయం సాధించింది. అయితే ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఘోర ఓటమి చవిచూసిన బీఆర్ఎస్ ఈ ఎన్నికలపై సైలెంట్‌గా ఉన్నది. దీంతో ముఖ్య నాయకులతో పాటు ద్వితీయ శ్రేణి క్యాడర్ కూడా బీఆర్ఎస్ పార్టీని వీడుతున్నారు. స్టేషన్‌ఘన్‌పూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్యతో మొదలైన రాజీనామాల పరంపర ఊపందుకుంది. ఎన్నికలకు ముందు హనుమకొండ గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజీజ్‌ఖాన్ బీఆర్ఎస్ పార్టీని వీడారు. అలాగే మహబూబాబాద్ మాజీ ఎంపీ సీతారాంనాయక్ కూడా బీజేపీ తీర్థం పుచ్చుకోనున్నారు. శుక్రవారం వరంగల్ పర్యటనకు వచ్చిన కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి అతడి ఇంటికి వెళ్లి చర్చలు కూడా జరిపారు. దీంతో పాటు కాంగ్రెస్‌లోకి పరకాలు, తొర్రూరు, వర్ధన్నపేట మునిసిపల్ చైర్మన్లు, కౌన్సిలర్లు చేరారు. అదేబాటలో దాదాపు 30 మంది వరంగల్ గ్రేటర్ వరంగల్ కార్పొరేటర్లు కాంగ్రెస్ చేరడంతో పాటు మేయర్ గుండు సుధారాణి కూడా చేరేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిసింది. మొత్తంగా బీఆర్ఎస్ క్యాడర్ అంతా కాంగ్రెస్, బీజేపీ బాటపడుతున్నారు. పదేళ్ల అధికారాన్ని అనుభవించిన బీఆర్ఎస్ నేతలు.. అధికారం కోల్పోయిన రెండు నెలల్లోనే కాంగ్రెస్ కండువకప్పుకుంటున్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా చాలా మంది నేతలు, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు ఇతర పార్టీలోకి వెళ్లిపోయినా అధినాయకత్వం కనీసం పట్టించుకోకపోవడంపై దిక్కుతోచని స్థితిలో క్యాడర్ ఉన్నారు.

**కేడర్ అయోమయం..**

బీఆర్ఎప్ క్యాడర్ ఖాళీ అవుతున్నా పట్టించుకునే నాయకులు కరువైయ్యారు. ఎంపీ ఎన్నికలు దగ్గర పడుతున్న నేపథ్యంలో ఇప్పటికీ బీఆర్ఎస్ పార్టీ అటువైపుగా ఆలోచించకపోవడంతో నేతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పెద్ద ఎత్తున బీఆర్ఎస్ కేడర్ కాంగ్రెస్‌లోకి జంప్ చేస్తుంటే కనీసం నిలువరించే నేతలు కరువయ్యారు. జిల్లా పార్టీ అధ్యక్షులు సైతం చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వినవస్తున్నాయి. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమిపాలైన బీఆర్ఎస్ పార్టీ బతికిబట్టకట్టాలంటే పార్లమెంట్ ఎన్నికల్లో తన బలం నిరూపించుకోవాలి. ఈ క్రమంలో ఇప్పటికే ఆ పార్టీలో జోష్ కనిపించాలి. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు ఎంపీ ఎన్నికల్లో పోటీకి సంబంధించి దూసుకుపోతుంటే బీఆర్ఎస్ మాత్రం అందుకు విరుద్ధంగా సైలెంట్ అయిపోయింది. మరీ క్యాడర్‌లో ఉన్న స్తబ్దత పోగొట్టేందుకు అధిష్టానం ఏం చేస్తుందో వేచి చూడాలి.

## ప్రజల ఆవేదనపై పట్టింపేదీ..!

### (మొదటి పేజీ తరువాయి..)

జనగామ నెట్‌వర్క్, ప్రభాతవార్త : తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ప్రజాపాలన దరఖాస్తు దారులకు ఇబ్బందులు తప్పడంలేదు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు 200యూనిట్లలోపు ఉచితంగా కరెంటు అందించడంలోను, రూ.500లకు గ్యాస్ సిలిండర్ లోను కొందరికి మాత్రమే వరంగా మారింది. ప్రజాపాలన దరకాస్తుల వెబ్‌సైట్‌లో ఎడిట్ ఆప్షన్ లేకపోవడంతో అసలైన లబ్ధిదారులుక సమ న్యాయం జరగడం లేదని లబ్ధిదారులు వాపోతున్నారు. అన్ని అర్హతలు ఉన్నవారికి మాత్రం లబ్ధిచేకూరడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు.

**- కార్యాలయాల చుట్టు తిరుగుతున్నా పనులు కావడంలేదంటున్న ప్రజలు..:**

జీరో కరెంటుబిల్లు రాలేదని, గ్యాస్ కనెక్షన్ నెంబర్ కరెక్ట్‌గా ఉన్నా ప్రజాపాలన దరఖాస్తుల సైట్‌లో సక్రమంగా చూపించకపోవడంతో అర్హులైన ప్రజలు గ్రామపంచాయతీ, మున్సిపల్, జిల్లా పరిషత్ కార్యాలయాలు, కరెంటు,గ్యాస్ ఆఫీసుల చుట్టు తిరుగుడుకే సరిపోతుందని దరఖాస్తులపై నిరుత్సాహం చెందుతూ ఎండలో ఇబ్బందులు గురవుతున్నారని, అధికారులు స్పందించి తగుచర్యలు తీసుకుని ప్రజలకు న్యాయం చేయాలని కోరుతున్నారు.

**-ప్రజాపాలన దరఖాస్తులపై సందిగ్ధత..:**

ప్రభుత్వం దరఖాస్తులు చేసుకోమని చెప్పిన సమయంలో కొందరు వాటిపై అవగాహన లేకపోవడంతో కరెంటుబిల్లు, గ్యాస్ నెంబర్లను దరఖాస్తుల్లో నమోదు చేయలేకపోయారు. దరఖాస్తుల స్వీకరణ అనంతరం గ్రామాల్లో, పట్టణాల్లో విద్యుత్ అధికారులు, అంగన్‌వాడీలు ఇంటింటికి తిరిగి దరఖాస్తులను పరిశీలించి దరఖాస్తుల్లో నమోదు చేసుకోని వారికి నమోదు చేసకున్న వారిలోను తప్పులు గుర్తించి వాటిని సరిచేశారు. అయినప్పటికీ ప్రభుత్వ వెబ్‌సైట్‌లో అప్‌డేట్ కాకపోవడంతోపాటు ఇలా వచ్చిన వాటికి ఎలా పరిష్కారం చూపాలో అధికారులకు సైతం తోచకపోవడంతో లబ్ధిదారులు నిరుత్సాహంతో ఇంటిబాట పడుతున్నారు. ఇట్టి సమస్యపై ఉన్నతాధికారులు అధికారులకు అవగాహన కల్పించి లబ్ధిదారులకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని అధికారులు కోరుతున్నారు.

**గ్యాస్ సబ్సిడీ వర్తించడం లేదు..: సింగిరెడ్డి తిరుమల్‌రెడ్డి (వెల్ది గ్రామ మాజీ ఉపసర్పంచ్-రఘునాథపల్లి)**

ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్నప్పటికీ ఆన్‌లైన్‌లో ఎన్రోల్మెంట్ చేయించడం జరిగింది. దీంతోగృహజ్యోతి కింద విద్యుత్ సబ్సిడీ వచ్చినప్పటికీ గ్యాస్ సబ్సిడీ వర్ధించడం లేదు. గ్యాస్ ఆఫీస్‌కు పోయినా మాదగ్గర ఎలాంటి సమాచారం లేదని చెబుతున్నారు.

**- గ్యాస్ సిలిండర్ సబ్సిడీ ఇంటివద్దే ఇవ్వాలి..: వనమైన పావని(గృహిణి - బచ్చన్నపేట)**

ప్రజాపాలన కార్యక్రమంలో గృహజ్యోతికి దరఖాస్తు చేసుకున్నప్పటికీ జీరోబిల్లు అందరికి వర్తిస్తుందని చెప్పగానే సంతోషపడ్డాం. కానీ కరెంటు బిల్లుకు సంబంధించి ఏం లోపాలు ఉన్నాయో ఏమోగాని చాలామందికి జీరోబిల్లు రాలేదు. అదేవిధంగా గ్యాస్ సిలిండర్ సబ్సిడీకింద ఇంటివద్దనే రూ.500లకు గ్యాస్‌ను ఇవ్వాలి.

**-ప్రజాపాలన గ్యారంటీలు ఖచ్చితంగా అమలు అయ్యేవిధంగా చూడాలి..: కాయితసంపత్‌కుమార్ (మాన్సింగ్‌తండా, తరిగొప్పుల)**

ప్రజాపాలన కార్యక్రమంలోని గృహజ్యోతి దరఖాస్తు చేసుకున్నప్పటికీ గ్యాస్ సిలిండర్ రూ.500లకు ఇవ్వాలని అన్నప్పటికీ గ్యాస్ సిబ్బంది రూ.1020 తీసుకొని మిగతా సబ్సిడీ కింద మీ అకౌంట్‌కు జమ అవుతాయన్నారు. కానీ ఇప్పటివరకు డబ్బులు జమకాలేదు. ప్రజాపాలనలో ప్రభుత్వం ప్రకటించిన ఆరుగ్యారంటీలు ఖచ్చితంగా అమలు అయ్యేవిధంగా అధికారులు చూడాలి.

**- మావద్ద ఎలాంటి సమాచారం లేదని చెబుతున్న అధికారులు..: తాళ్లపల్లి వేణు (గామవాసి - సింగరాజుపల్లి)**

ప్రజాపాలనలో ఆరు గ్యారంటీలకోసం దరఖాస్తు చేసుకున్నప్పటికీ ఆన్‌లైన్‌లో ఎన్రోల్మెంట్ చేయిండం జరిగింది. దీంతో గృహజ్యోతి, గ్యాస్ సిలిండర్ విద్యుత్ సబ్సిడీ వచ్చినప్పటికీ ఆ పథకాలు స్థానిక అధికారులను అడిగి సరైన సమాధానం లేదు. ఆ పథకాలు వర్తించడం లేదు. గ్యాస్ ఆఫీస్‌కు పోయినా మాదగ్గర ఎలాంటి సమాచారం లేదంటున్నారు.

## ఇచ్చిన మాటకు కట్టుబడి ఉన్నాం

### (మొదటి పేజీ తరువాయి..)

రాజ్, గ్రామీణ అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి సీతక్క, వరంగల్ నగర మేయర్ గుంటు సుధారాణి, స్థానిక ఎమ్మెల్యేలతో కలిసి ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన హామీలకు కట్టుబడి పనిచేస్తుందని తెలిపారు. ఇందులో భాగంగా హామీ ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేసే దిశలో ముందుకు సాగుతున్నామని చెప్పారు. అధికారంలోకి వచ్చిన 75 రోజులలోనే కోట్లాది రూపాయలు వెచ్చించి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు అందజేస్తూ పేదరిక నిర్మూలన కోసం కృషి చేస్తున్నామని తెలిపారు.

**ఇందిరమ్మ ఇళ్ల పథకం ప్రారంభం..**

ప్రజల మనసులో కోరికగా ఉన్న ఇందిరమ్మ ఇళ్ల కార్యక్రమాన్ని సోమవారం సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభిస్తారని మంత్రులు తెలిపారు. లోక్‌సభ ఎన్నికల నియమావళి రాకముందే ప్రజలకు మరిన్ని సౌకర్యాలు అందించేలా చూడాలన్నదే ప్రభుత్వం లక్ష్యమని చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో పేదవారికి చేసింది శూన్యమని ఆరోపించారు. ఇందిరమ్మ రాజ్యం వచ్చిన సంవత్సరంలోనే రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చామని తెలిపారు. ఈ క్రమంలోనే ప్రభుత్వం ఏర్పడి 75 రోజుల్లో 31వేల ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చిందని చెప్పారు. టీఎస్‌పీఎస్‌ని ప్రక్షాళన చేసి నిబద్ధతగల సిబ్బంది నియమించి యుద్ధప్రతిపాదికన నోటిఫికేషన్లు ఇచ్చామన్నారు. ఉద్యోగస్తులకు మూడో తేదీలోపే జీతాలు ఇస్తున్న ప్రభుత్వం తమదని ఈ సందర్భంగా మంత్రులు తెలిపారు. వచ్చే మూడేళ్లలో వరంగల్ నగరంలో పచ్చదనం పెంపొందించి హరత నగరంగా తీర్చిదిద్దడం జరుగుతుందని తెలిపారు. అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని చెప్పారు. వరంగల్ నగర అభివృద్ధి మీద ఉన్న ఆకాంక్షతో సీఎం రేవంత్‌రెడ్డి నగరానికి రూ.260 కోట్ల నిధులు అందజేశారని తెలిపారు. వరంగల్ నగరం ముంపునకు గురికాకుండా నిధులు అందజేస్తున్న సీఎంకు వారు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులు, 12 ద్విచక్ర వాహనాలు, ఐదు బ్యాటరీ వీల్ చైర్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, మహబూబాబాద్ ఎమ్మెల్యే మురళీనాయక్, కార్పొరేటర్లు చింతాకుల అనిల్‌కుమార్, పోశాల పద్మ, తూర్పాటి సులోచన, బైరబోయిన ఉమాదామోదర్ యాదవ్, గుండు చందన పూర్ణచందర్, గుండేటి నరేందర్, పస్కుల బాబు, ముష్కమల్ల అరుణ, కావేటి కవిత, అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి, డీఆర్‌డీవో కృష్ణవేణి పాల్గొన్నారు.

## టాస్క్‌ఫోర్స్ అధికారుల కక్కుర్తి..?

**- పేకాటరాయుళ్ల డబ్బులు జేబుల్లోకి..!**

**- స్వాధీనం చేసుకున్న డబ్బుల్లో సగం స్వాహా..!!**

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :



జూదాన్ని అరికట్టి వారిని అరెస్టు చేసి జూదగాళ్ల ప్రవర్తనలో మార్పు తీసుకురావాల్సిన అధికారులే కుక్కుర్తిగా వ్యవహరించిన తీరు విమర్శలకు దారి తీస్తోంది. ఓ పేకాట శిబిరంపై మెరుపు దాడులు నిర్వహించిన టాస్క్‌ఫోర్స్ అధికారులు రికవరీ డబ్బులను స్వాహా చేసిన వైనం బచ్చన్నపేట పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పేకాటరాయుళ్ల వద్ద స్వాధీనం చేసుకున్న డబ్బుల్లో సగం రికవరీ చూపించి మరో సగం డబ్బులు తమ జేబుల్లో వేసుకున్నట్లు సమాచారం. వివరాల్లోకెలితే.. బచ్చన్నపేట మండలం పోచన్నపేట గ్రామ శివారులో 13 మంది వ్యక్తులు పేకాట ఆడుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న వరంగల్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు ఆ శిబిరంపై ఆకస్మికంగా దాడులు నిర్వహించారు. శనివారం రాత్రి శిబిరంపై దాడులు నిర్వహించి 13మందిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద రూ.లక్షా 28 వేలు, నాలుగు కార్లు, ఒక బైక్, 12 మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు చూపించారు. నిందితులను అదుపులోకి తీసుకుని బచ్చన్నపేట పోలీసులకు అప్పగించారు. అయితే స్వాధీనం చేసుకున్న డబ్బుల్లో చాలా వ్యత్యాసం ఉన్నట్లు తెలుస్తోంది. సుమారు 13 మంది వద్ద రూ.3 లక్షలకు పైగా స్వాధీనం చేసుకోగా.. ఇందులో సగం డబ్బులు రికార్డుల్లో చూపించకుండానే జేబుల్లోకి వేసుకున్నట్లు సమాచారం. జూదగాళ్ల డబ్బులను సైతం టాస్క్‌ఫోర్స్ అధికారులు నొక్కేయడంపై విస్మయం వ్యక్తమవుతోంది. చట్టవ్యతిరేక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేసే అధికారులే.. చేతివాటం ప్రదర్శించడం విమర్శలకు తావిస్తోంది.

## స్వాములోరి కబంధహస్తాల్లో ఐటిడిఏ బంది..?

తిష్టవేసిన స్వామివారు ఆర్థిక ప్రలోభాలతో తనపై ఉన్న వ్యతిరేక గళానికి అడ్డుకట్ట వేస్తున్నాడన్న దానికి ప్రత్యక్ష సాక్ష్యాలు ఉన్నాయి.అడవి బిడ్డల అభివృద్ధి కోసం కట్టుబడి ఉండాల్సిన ఐటిడిఏ కార్యాలయంలో స్వామిలోరి ఛాంబర్‌లో నిత్యం గిరిజనేతర కాంట్రాక్టర్లు, కొంత మంది గిరిజనేతర రాజకీయ చోటా మోటా చిల్లర నాయకులు దర్శనమివ్వడం ఆదివాసుల అభివృద్ధికి ఎంత ప్రాధాన్యం ఇస్తున్నారో,గిరిపుత్రుల అభివృద్ధికి గిరిగీసుకొని మరి ఎంత కృషి చేస్తున్నారో ఆ అధికారి పనితీరు తేటతెల్లమవుతోంది. ఈ అవినీతి అధికారి లీలలు సిసి పుటేజ్‌లు చూస్తే అర్ధం అవుతోందని గిరిజన సంఘాలు ఐటిడిఏ పివోను కోరుతున్నారు.ఐటిడిఏలో ఎన్నో ఏండ్ల నుండి తిష్టవేసిన అధికారి విధులకు సమయపాలన పాటించడం లేదనే ఆరోపణలు మెండుగా ఉన్నాయి. కోట్ల రూపాయల నిధులతో అడవిబిడ్డల అభివృద్ధికి బాటలు వేస్తూ ముందుకు సాగాల్సిన ఐటిడిఏ కార్యాలయంలో ఏళ్ల తరబడి తిష్ట వేసిన ఇట్టి అధికారి కొంతమంది అక్రమ దందాదారులతో చేతులు కలిపి గిరిజనుల అభివృద్ధికి ఉపయోగించాల్సిన సొమ్ముకు గండి కొడుతున్నారని ఆదివాసిలు ఆవేదన చెందుతున్నారు. ఐటిడిఏలోకి గిరిజనేతర కాంట్రాక్టర్లు అక్రమ చొరబాటుకు మార్గం సుగమం చేసిన సూత్రదారుడు, ప్రధాన పాత్రదారుడు స్వాములోరే అనే చర్చ ఐటిడిఏలో వినపిస్తోంది.ఎన్నో ఏళ్ళ నుండి తిష్ట వేసిన స్వాములోరుపై ఆదివాసీ సంఘాలు ప్రత్యక్ష ఉద్యమాలకు సిద్ధం అవుతున్నట్లు తెలుస్తోంది.ఐటిడిఏ ప్రక్షాళనపై పివో త్వరతిగతిన సుదీర్ఘకాలంగా ఐటిడిఏని పట్టుకొని వేలాడుతున్న అధికారిని సస్పెండ్ చేయాలని అదివాసీ సంఘాలు కోరుతున్నారు.

**అక్రమ బిల్లుల వ్యవహారం ఐటిడిఏ పివో నిగ్గు తేల్చేనా...?**

ఐటిడిఏలో అక్రమ బిల్లుల వ్యవహారం గత కొన్నేళ్లుగా యదేచ్చగా స్వాములోరి కనుసన్నల్లో కొనసాగుతోంది.ఐటిడిఏ గిరిజనులకు సుమారు 180వస్తువులను విక్రయం చేసి 300 వస్తువులకు పైగా విక్రయం చేసినట్టు లెక్కల్లో పేర్కొన్న ఆధారాలు ఉన్నాయి.గిరిజనుల సొమ్మును అడ్డు అదుపు లేకుండా దోచుకోవడమే లక్ష్యంగా పావులు కదుపుతున్న వీరి అక్రమాల చిట్టా గుట్టు చిక్కుముడి వీడనుంది.గిరిజనుల అభ్యున్నతి కోసం అదివాసుల ఇసుక సొసైటీల వ్యవహారంలో స్వామిలోరు బల్ల కింద ఎన్నోసార్లు చెయ్యిచాచినట్లు ఆదివాసీ ఇసుక సొసైటీల దగ్గర ఆధారాలు లేకపోలేదు.గిరిజనుల సొమ్మును కాజేస్తూ గిరిజనుల అభివృద్ధికి అడ్డుగా మారుతన్న అధికారిపై చర్యలు నేటికి లేకపోవడం విడ్డూరంగా ఉందని, ఐటిడిఏలో దండిగా సొమ్ము దండుకుంటున్న ఆ ఆ దామోదరుని లీలలు అన్ని ఇన్ని కావు అని వినికిడి.ఆదివాసుల ఆశపడి,కట్టుబడి ఉండాల్సిన ఈ అధికారి ఎంగిలి మెతుకులకు ఆశపడి,ఆదివాసి బిడ్డల భవిష్యత్తుకు పెనుముప్పుగా మారుతున్న ఈ అధికారిపై ప్రస్తుత పివో చర్యలు చేపట్టాలనే చర్చ బలంగా వినిపిస్తోంది.

## అమానుషం

నామాలపాడు గ్రామంలో ఉంటు అప్పుడప్పుడు అంకన్నగూడెం గ్రామంలోని తన తండ్రి వెంకన్న వద్దకు వస్తుపోతు సుఖంగా జీవనం గడుపుతున్నారని తెలిపారు. వీరికి ఇద్దరు పాపలు లోహిత(3సం.), జస్విత(11నెలలు) బంగారు బొమ్మలు లాంటి సంతానం. గతవారం రోజు ల క్రితం నామాలపాడు నుండి పిల్లలతో కలిసి అంకన్నగూడెం గ్రామానికి వచ్చారని దంపతులు పిల్లలతో బాగానే ఉంటున్నారని, ఏంజరిగిందో తెలియదు, స్థానికంగా కిరాణం నడుపుకుంటున్న అనిల్ తండ్రి ఎప్పటిలాగే ఆదివారం ఉదయం లేచి ఇంటి నుండి కిరాణం షాపుకు వెళ్ళి తిరిగి 10గంటల సమయంలో ఇంటికి వచ్చేసరికే కొడుకు, కోడలు లేకపోవడం, ఇంటి తలుపులు తెరిచి చూసేసరికే చిన్నారులు విగతజీవుల్లా పడిఉండటం, పాలడబ్బా, మందుడబ్బా ఉండటం చూసి భయంవేసి చుట్టుపక్కల వారిని పిలవడం జరిగింది. స్థానికులు అందించిన సమా చారం మేరకు మహబూబాబాద్ డిఎస్పి తిరుపతి, గార్ల బయ్యారం సిఐ రవికుమార్, ఎస్సై జీనత్‌కుమార్ సంఘటన స్థలానికి చేరుకొని పరిశీ లించి వివరాలు తెలుసుకున్నారు. మృతిచెందిన చిన్నారుల తాత ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై జీనత్ కుమా్ తెలిపారు. చిన్నారుల తల్లిదండ్రులు అనిల్ దేవి పరారిలో ఉండ టాన్ని పలు అనుమానాలకు తావిస్తుందని పోస్టమార్టం నిమిత్తం చిన్నా రులను మహబూబాబాద్ ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు.

# శివాజీ మహారాజ్ దిమ్మెను కూల్చివేసిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలి

## -హిందూవాహిని జిల్లా అధ్యక్షులు రామకృష్ణ

*మిర్యాలగూడ, మార్చి 10 ప్రభాతవార్త*

మిర్యాలగూడ పట్టణంలోని 6వ వార్డు ఇందిరమ్మకాలనీలో ఏర్పాటు చేసిన హిందువుల అరాధ్యదైవం ఛత్రపతి శివాజీ మహారాజ్ దిమ్మెను(విగ్రహస్థూపం) కూల్చివేసి చిత్రపటాన్ని చెత్తలో పడేసి కాషాయ జెండాను చించేసిన వ్యక్తులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని హిందూవాహిని జిల్లా అధ్యక్షుడు పెద్దబోయిన రామకృష్ణ అన్నారు. ఈవిషయమై శనివారం రాత్రి డిఎస్పిని కలిసి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఫిబ్రవరి 19న చత్రపతి శివాజీ మహారాజ్ జయంతిని పురస్కరించుకొని స్థానిక ఇందిరమ్మకాలనీలో శివాజీ విగ్రహ(దిమ్మె) స్థూపాన్ని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. దిమ్మెను కూల్చి, చిత్రపటాన్ని చెత్తలో వేశారని అవేదన వ్యక్తం చేశారు. పరమత సహనం పాటిస్తూ ముందుకు సాగాల్సిన తరుణంలో శివాజీ మహారాజ్ చిత్రపటం చెత్తలో వేయడం సరైంది కాదన్నారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో



హిందూవాహిని జిల్లా ఉపాధ్యక్షుడు పందిరి మధు, పట్టణ ప్రధానకార్యదర్శి రాజేష్, కార్యదర్శులు వరకాల సురేష్, సాధినేని నాగేశ్వర్‌రావు, సతీష్, కాలనీవాసులు మురళిచారి, నందిపాటి నరేష్, శంకర్, గౌతమ్, శివ, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# సావిత్రిబాయిపూలే అశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

*మిర్యాలగూడ, మార్చి 10 ప్రభాతవార్త*



సావిత్రిబాయిపూలే ఉపాధ్యాయురాలుగా సమాజాన్ని మార్చిన ధీరవనిత చైతన్య స్ఫూర్తి, అమె అశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని బిసి జేఎసి నాయకులు మారం శ్రీనివాస్,డివిజన్ యాదవ సంఘం ప్రధానకార్యదర్శి గుడిపాటి కోటయ్యయాదవ్‌లు అన్నారు. అదివారం స్థానిక జ్యోతిరావుపూలే భవనం బయట బిసి జేఎసి అధ్వర్యంలో ఉద్యోగ, ఉపాధ్యాయ, అన్ని కుల సఘాలు సావిత్రిబాయిపూలే వర్ధంతి సందర్భంగా అమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా



వారు మాట్లాడుతూ స్త్రీల విద్యకై కృషి చేసిన తొలితరం మహిళా ఉపాధ్యాయుని, స్త్రీల విముక్తి కోసం అహర్నిశలు శ్రమించిన నాయకురాలు కులమతాలకతీతంగా స్త్రీ పురుషులు విద్యావంతులు కావాలని పాఠశాలలు నడిపి, ఎన్నో అవరోధానాలను, అటంకాలను ఎదుర్కొంటూ ముందుగు వేసిన సృజనశీలి అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిసి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు సర్నాల వెంకన్న, వివిధ సంఘాల నాయకులు జయరాజు, మురళి, బంటు కవిత, నాగభూషణం, సుదర్శన్‌రెడ్డి, అంగోతు కురువా, కొర్ర కృష్ణకాంత్‌నాయక్, తిరుపతినాయక్, ధీరావత్ ధర్మానాయక్, తావుర్యనాయక్, రాజేశ్వరి, మంగా తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉద్యోగుల పట్ల ప్రభుత్వం సానుకూలం

## -క్యాలెండర్‌ను అవిష్కరించిన ఎమ్మెల్యే బిఎల్అర్

*మిర్యాలగూడ, మార్చి 10 ప్రభాతవార్త*

ప్రభుత్వ ఉద్యోగుల పట్ల ప్రభుత్వం అనుకూలంగా వ్యవహరిస్తుందని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్అర్) అన్నారు. అదివారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి(బిఎల్అర్) మిర్యాలగూడ అర్బన్, రూరల్ టీఎన్జీఓ యూనిట్ల 2024 క్యాలెండర్‌ను అవిష్కరించారు. అనంతరం అయన మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలు పరిష్కారానికి ప్రభుత్వం జీఓ 317పై కమిటి ఏర్పాటు చేసిందన్నారు. ప్రభుత్వానికి ప్రజలకు వారిదిగా ఉండే ఉద్యోగుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టబడి ఉందన్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైన టీఎన్జీఓ అధ్యక్షులు నాగిల్ల మురళి, కార్యదర్శి జె.శేఖర్‌రెడ్డి, సహాధ్యక్షులు డి.ఎల్.రాజు, సంయుక్త కార్యదర్శి డి.సైదులును ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా కార్యదర్శి కె.చంద్రారెడ్డి, అర్బన్ అధ్యక్షులు తవిడబోయిన సైదులుగంగపుత్ర, రూరల్ యూనిట్



అధ్యక్షులు డి.నారాయణస్వామి, కార్యదర్శులు వడ్ల మధుసూదనాచారి, నుస్రత్‌అలీ, జిల్లా ఉపాధ్యక్షులు హబీబ్, సహాధ్యక్షులు ఎంఎ జానిపాషా, కోశాధికారులు కృష్ణనాయక్, ఎండి అజీమోద్దీన్, రవీందర్‌రెడ్డి, దయాకర్‌రెడ్డి, సోమ్లానాయక్, ప్రసాద్, వెంకటేశ్వర్లు, రవీందర్, రాహుల్, రాంకోటి, వేణు తదితరులు పాల్గొన్నారు.

# పాడి రైతుల సంక్షేమమే నార్ముల్ మదర్ డైరీ లక్ష్యం

## డైరెక్టర్ లచ్చ లక్ష్మీ నరసింహారెడ్డి

*మోత్కూర్ ప్రభాతవార్త:*

పాడి రైతుల సంక్షేమమే లక్ష్యంగా నార్ముల్ మదర్ డైరీ ముందుకు సాగుతోందని, మదర్ డైరీ డైరెక్టర్ రచ్చ లక్ష్మీనరసింహారెడ్డి అన్నారు. ఆదివారం పాటిమట్ల పాల సంఘంలో బీ.ఐలయ్య అనే పాడిరైతు మరణించగా వారి భార్య మీనమ్మకు నార్ముల్ మదర్ డైరీ యూనియన్ తరపున రూ.10వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. సంఘ డైరెక్టర్లు బి.నర్సిరెడ్డి, రఘుపతి రెడ్డి, ఎం.రాధాకిశన్ రెడ్డి, వేతన కార్యదర్శి, ఎం.విజయ్‌రెడ్డి, సూపర్వైజర్ జే.శ్రీనివాస్, పాడి రైతులు పాల్గొన్నారు.



# ఘనంగా పూర్వ విద్యార్థులు సమ్మేళనం

*పెన్‌పహాడ్,10మార్చి,ప్రభాతవార్త :*

మండల పరిధిలోని అనంతారం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2002-03 విద్యాసంవత్సరంలో పదవ తరగతి చదివిన విద్యార్థిని విద్యార్థుల పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బైరెడ్డి ప్రతాప్‌రెడ్డి, పూర్ణచారి, భిక్షం, నర్సారాజ, నారాయణ, మామిడి అంజయ్య, ద ంతాల శ్రీనివాస్, షరీఫ్, శ్రీనివాస్, పూర్వ విద్యార్థులు, త దితరులు పాల్గొన్నారు.

# హుజూర్‌నగర్ పట్టణంలో సావిత్రిభాయి పూలే వర్ధంతి

*హుజూర్‌నగర్‌టౌన్ మార్చి 10 ప్రభాతవార్త*



హుజూర్‌నగర్ పట్టణంలోని జాతీయ బిసి సంక్షేమసంఘం ఆఫీసునందు సావిత్రిభాయి పూలే వర్ధంతి కార్యక్రమం ఆదివారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్ర మంలో పట్టణ బిసి సంక్షేమసంఘం అధ్యక్షులు బొడ్డు గోవిందరావు మాట్లాడుతూ సావిత్రిభాయి పూలే అణగారిన వర్గాలకోసం, మహిళలకోసం పోరాడిన వీరనారి అన్నారు. భారతదేశపు మొట్టమొదటి మహిళ ఉపాధ్యాయురాలిగా స్వాతంత్ర్యానికి పూర్వం ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని అణగారిన మహిళలకు విద్యను అం దించడం కోసం పోరాడిన మహనీయురాలని అన్నారు. ఆ మహనీయురాలి సేవలను గుర్తు చేసుకుంటూ నివాళులు అర్పించడం ఎంతో గొప్పగా భావిస్తున్నామన్నా రు. ఈ కార్యక్రమంలో పట్టణ బిసిసంఘం మహిళ అధ్యక్షురాలు గూడెపు దీప, బిసి ఉపాధ్యక్షులు చేపూరి నర్సింహాచారి, బొడ్డు చందు, బండా రు రవి, ఆత్కూ రి సుధాకర్, క్రాంతికుమార్, ఒరుగంటి పుల్లయ్య, హనుమంతచారి తదితరులు పాల్గొన్నారు.

# తొలిదశ తెలంగాణ ఉద్యమకారులను ఆదుకోండి

## - ఉచిత వైద్యం, ఇంటి స్థలం ఇవ్వాలి

## - నేడు జరిగే సమావేశంను జయప్రదం చేయాలి

*హుజూర్‌నగర్‌టౌన్ మార్చి 10 ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్ర సాధన కోసం 1969నుంచి ఉద్యమం చేసిన ఉద్యమకారులను కెసిఆర్ ప్రభుత్వం విస్మరించిందని నూతనంగా అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆనాటి ఉద్యమకారులను గుర్తించాలని హుజూర్‌నగర్ నియోజకవర్గ ఉద్యమకారుల అధ్యక్షులు ముత్తినేని వెంకటేశ్వరరావు ఆదివారం ఒక ప్రకటనలో కోరారు. మలిదశ ఉద్యమకారులకు ఇచ్చినట్లుగా ఇంటిస్థలం, ప్రభుత్వ పథకాలు అందించాలని కోరారు. పోలీస్‌స్టేషన్‌లో ఎఫ్ఐఆర్ తో సంబంధం లేకుండా ఉద్యమకారులను గుర్తించి నెలసరి పింఛన్ సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కొట్లాడి తెచ్చుకున్న ప్రభుత వ్ంతో న్యాయం జరగలేదని, ఈ ప్రభుత్వంలోనైనా ఉద్యమకారులను గుర్తించి ప్రభుత్వం తగిన విధంగా సహకరించాలని ముత్తినేని వెంకటేశ్వరరావు ప్రభుత్వాన్ని కోరారు. ఉద్యమకారుల సమస్యలపై నీటిపారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని కలిసి వినతిపత్రం ఇవ్వడం జరిగిందని తెలిపారు. సోమవారం హుజూర్‌నగర్ పట్టణంలోని వర్తక సంఘం భవనంలో జరిగే 1969 తొలి దశ ఉద్యమకారుల సమావేశంలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశానికి ఆనాటి ఉద్యమకారుల రాష్ట్ర నాయకత్వం హాజరవుతున్నట్లు తెలిపారు.

# కాంగ్రెస్‌తోనే గ్రామాల అభివృద్ధి..

**-భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

**-ఐదుకోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు**

రేగొండ, మార్చి 10, ప్రభాతవార్త

కాంగ్రెస్ ప్రభుత్వం తోనే గ్రామాల అభివృద్ధి జరుగుతుందని భుపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మండలం లోని పలు గ్రామాల్లో ఆదివారం ఐదుకోట్ల 15 లక్షల అభివృద్ధి పనులకు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ముఖ్య అతిథిగా హాజరై శంకుస్థాపనలు చేశారు. మండలం లోని బాగిర్తిపేట ఎక్స్ రోడ్ వద్ద హనుమాన్ అలయానికి కాంపౌడ్ వాల్ నిర్మాణానికి శంకుస్థాపన, కొత్తపల్లి బి గ్రామంలో 10 లక్షల రూపాయలతో సిసి రోడ్ నిర్మానానికి శంకుస్థావన, గోరికొత్తపల్లి మండలం జగ్గయ్యపేట గ్రామంలో రూ.ఐదు లక్షలతో గ్రామపంచాయితి ప్రహరి గోడ నిర్మాణానికి శంకుస్థాపన, చిన్న కోడేపాక గ్రామంలో మూడు కోట్ల 60 లక్షలతో పెద్ద చెరువు మరమత్తు పనులకు శంకుస్థాపన, రేగొండ మండలంలోని రూపురెడ్డిపల్లి గ్రామాలలో 10 లక్షల రూపాయలతో రామాలయం ప్రహరి గోడ నిర్మాణానికి శంకుస్థావన, 49 లక్షలతో దమ్మన్నపెట పెద చెరువు మరమత్తు పనులకు



శంకుస్థాపన, రేపాకపల్లి చెరువు మరమత్తులకు 50 లక్షల రూపాయలతో చేపట్టేందుకు శంకుస్థాపన, మడతపల్లి పెద్దచెరువు మరమత్తుపనులకు కోటి యాభై లక్షల నిధులను మంజూరు కాగా శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆ గ్రామాల్లో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతు వర్షాకాలంలో విపత్తు సంభవించి నియోజకవర్గంలో 124 చెరువులు తెగిపోయి రైతులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. గత పాలకులు గత ప్రభుత్వం చెరువుల మరమత్తులకు ఎలాంటి నిధులు మంజూరు చేయకపోవడం దురదృష్టకరమని అన్నారు. వానకాలం పంటలు పోయి ఆ రైతన్నలు కనీసం వ్యానంగి పంటలు వేసుకున్నప్పటికి కాళేశ్వరం ప్రాజెక్టు కొట్టుకుపోయి మూడు పిల్లర్లు కుంగిపోవడంతో నీళ్ల చుక్క లేకపోవడం భూగర్భ జలాల్ అంటుకుపోవడం పంటలు ఎండిపోయే పరిస్థితి దాపురించిందని ఆందోళన వ్యక్తం చేశారు. అయినప్పటికి రైతులను ఆదుకునేందుకు ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టేందుకు అహర్నిశలు కృషి చేస్తున్నానని అన్నారు. ఎస్సారెస్పీ కాలువలు మరమ్మతులు చేపట్టి నీళ్ల అందించేందుకు కృషి చేస్తానని అన్నారు. ఇరిగేషన్ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి తో మాట్లాడి ప్రతి పంటకు నీళ్ల అందించడానికి ప్రయత్నం చేస్తానని అన్నారు. నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. అంతర్గత రోడ్లు సిసి రోడ్లు చెరువులు ప్రతి ఒక్కటి అభివృద్ధి చేసి రైతులను ప్రజలను ఆదుకుంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపి పున్నం లక్ష్మీరవి, కాంగ్రెస్ జిల్లా నాయకులు నాయిని సంపత్ రావు, పుల్లూరి బాబురావు, సూరం వీరేందర్, గుటోజు కిష్టయ్య, ఇప్పకాల నరసయ్య, మోడెమ్ ఉమేష్ గౌడ్, మేకల బిక్షపతి, పట్టేం శంకరయ్య, నడిపెల్లి శ్రీనివాసరావు, గంజి రజినీకాంత్, ఎంపిటీసిలు కేతిరెడ్డి ప్రతాప్ రెడ్డి, దుగ్యాల సునీత రాజేశ్వరరావు, మైస సుమలత బిక్షపతి, బొట్ల కవిత రవి స్వామాట్, ఐలి శ్రీధర్ గౌడ్ నాయకులు లెంకలపల్లి రవి, ఒడ్డెల రాజు, వీరబ్రహ్మం, బండారి దేవేందర్, ముడతనపల్లి శంకర్, నాగపురి శ్రీధర్, క్యాతం సదయ్య, తోట రఘు, మద్ది శంకర్, సిద్ద కర్ణాకర్ తదితరులు పాల్గొన్నారు.

# పేద విద్యార్థికి బండి చేయూత

భీమదేవరపల్లి ప్రభాతవార్త:

పేద విద్యార్థికి పై చదువుల కోసం కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ ఆర్థిక సహాయం చేసి చేయూతనిచ్చారు. ఆదివారం బీజేపీ హుస్నాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ బిజేపీ కార్యవర్గ సభ్యులు బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి ఆధ్వర్యంలో ముత్తారం గ్రామానికి చెందిన నిరుపేద విద్యార్థి అయిన లంక దాసరి శృతిపై చదువులు చదివేందుకు



ఆర్థిక సహాయం చేయాలని కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ నివాసంలో తల్లి భాగ్యలక్ష్మీతో పాటు మండల బీజేపీ నాయకులు కలవడంతో బండి సంజయ్ స్పందించి తక్షణమే రూ.50వేలు ఆర్థిక సహాయం చేసి భవిష్యత్తులో పై చదువుల కోసం ఆర్థిక సాయం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల బీజేపీ సీనియర్ నాయకులు దొంగల కొమురయ్య, నోముల బిక్షపతి, అంబీర్, కవిత, బొల్లంపల్లి శ్యామ్, సంపత్, బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వడివడిగా అభివృద్ధి వైపు పయనం..

**-ఒకేరోజు రూ.73లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన ఎమ్మెల్యే**

చిట్యాల, మార్చి 10, ప్రభాతవార్త

జాతిపిత మహాత్మాగాంధీ కలలుగన్న గ్రామ స్వరాజ్య స్థాపన కోసం పల్లె సీమలను కాంగ్రెస్ ప్రభుత్వం ప్రగతి బాట పట్టిస్తుందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు స్పష్టం చేశారు. మండలంలోని పలు గ్రామాలలో రూ.73లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. జూకల్ గ్రామంలో రూ.20లక్షల సీసీరోడ్లతో పాటు, రూ.10లక్షల వ్యయంతో నిర్మించనున్న మహిళా సమాఖ్య భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. చిట్యాలలో రూ.5లక్షలతో బస్టాండ్‌కు కంపౌండ్, రూ.10లక్షలతో నిర్మించనున్న బస్టాండ్ ఆవరణలో సీసీ పనులకు శంకుస్థాపన చేశారు. జడల్‌పేట గ్రామంలో రూ.10లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న మహిళా సమాఖ్య భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అందుకుతండా, ఒంటిప్పతండా గ్రామాలలో



రూ.5లక్షల చొప్పున నిర్మించనున్న సీసీ రోడ్ల నిర్మాణానికి వేర్వేరుగా శంకుస్థాపనలు చేశారు. వెంచరామి గ్రామ పంచాయతీ కార్యాలయానికి రూ.4.95లక్షల వ్యయంతో కంపౌండ్ వాల్ నిర్మాణానికి శంకుస్థాపన, జడల్‌పేట గ్రామ శివారు భీష్మనగర్ అంగన్‌వాడీ కేంద్రానికి మరమ్మతుల కోసం రూ.4.95లక్షల పనులకు శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం పాటుపడుతుందని చెప్పారు. ఏప్రభుత్వాలు అమలు చేయని పథకాలను సిఎం రేవంత్ రెడ్డి ప్రజా ఉపయోగ పథకాలను రూపొందించి అమలు చేస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నింటిని అమలుపరుస్తుందని తెలిపారు. మూడు నెలల్లోనే ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులను ఓర్వలేక ప్రతిపక్షాలు బురదజల్లే ప్రయత్నం చేస్తున్నాయని మండిపడ్డారు. ప్రజా సంక్షేమ పథకాలను పార్టీలకు అతీతంగా అందజేస్తామని హామీ ఇచ్చారు. ప్రజలు సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని ప్రభుత్వాన్ని ఆదరించాలని కోరారు. సమావేశంలో టేకుమట్ల జడ్పీటీసీ పులి తిరుపతి రెడ్డి, ఎంపిడిఓ రామయ్య, పంచాయతీ రాజ్ డిఇ వెంకటేశ్వర్లు, ఏఈ తిరుపతి, ఎంపిఓ రామకృష్ణ, ఏపిఎం మంజుల, పంచాయతీ కార్యదర్శులు దేవేందర్, రవికుమార్, మానస, జిల్లా, మండల నాయకులు ముకిరాల మధువంశీ కృష్ణ, గుమ్మడి శ్రీదేవి, దొడ్డి కిష్టయ్య, ఒరం సమ్మయ్య, చిలుకల రాజ కొమురయ్య, గుమ్మడి సత్యనారాయణ, కామిడి రత్నాకర్ రెడ్డి, తిప్పిరెడ్డి కృష్ణారెడ్డి, బుర్ర శ్రీనివాస్, లక్ష్మణ్ గౌడ్, మార్కండేయ, నరేందర్, రాజమౌళి, అల్లం రాజు, బైరం రామకృష్ణ, తిరుపతి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కాటారం వార్త

కాటారం

కాళేశ్వరం

మల్హర్‌రావు

మహాముత్తారం

## మద్యం సేవించి వాహనాలు నడిపితే చర్యలు తప్పవు

**-చిట్యాల ఎస్సై శ్రావణ్ కుమార్**

చిట్యాల, మార్చి 10, ప్రభాతవార్త



మద్యం సేవించి వాహనాలు నడిపితే చట్టపరమైన చర్యలు తప్పవని చిట్యాల ఎస్సై శ్రావణ్ కుమార్ హెచ్చరించారు. మండలకేంద్రంలో ఎస్సై శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో వాహనాలను ముమ్మరంగా తనిఖీ చేపట్టారు. వాహనాలకు సంబంధించిన ధృవ పత్రాలను పరిశీలించారు. ఇన్సురెన్సులతో పాటు, ప్రతి వాహనదారుడు లైసెన్సులను కలిగి ఉండాలని అన్నారు. పరిమితికి మించి ప్రయాణికులను తీసుకువెళ్లకూడదని సూచించారు. తనిఖీల్లో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## నేత్రపర్వంగా శివపార్వతుల గ్రామోత్సవం

**-పురవీధుల వెంట కొనసాగిన ఊరేగింపు**

గణపురం, మార్చి 10, ప్రభాతవార్త



కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్లలో కళ్యాణ మహోత్సవం పూర్తికావడంతో ఆదివారం సాయంత్రం నూతన వధూవరులైన శివపార్వతుల బ్రహ్మోత్సవం కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆలయం నుండి ప్రారంభమైన ఊరేగింపు పురవీధుల వెంట కోలాటాలు భక్తి పాటలతో కొనసాగింది. ఈసందర్భంగా భక్తులు శివపార్వతులకు ఎదురేగి స్వాగతం పలుకుతూ భక్తి భావంతో పూజలు నిర్వహించారు. సుమారు నాలుగు గంటల పాటు ఊరేగింపు మండలకేంద్రంలో కొనసాగింది.

## గోపాల్పూర్ ఆదర్శ పురుషుల పొదుపు సంఘం అధ్యక్షులుగా తాటికొండ అభిలాష

ప్రభాతవార్త, ఎల్కతుర్తి:

మండలంలోని గోపాల్‌పూర్ గ్రామంలో 29వ వార్షిక మహాసభ ఆదివారం నూతన పాలకవర్గం ఎన్నుకోవడం జరిగింది. సంఘం అధ్యక్షులుగా తాటికొండ అభిలాష్, ఉపాధ్యక్షులుగా జూపాక మధుకార్‌లు ఎన్నికైనట్లు పాలకవర్గం తెలియజేశారు. సభ్యులుగా మారుపాక సందీప్, కొమురవెల్లి మహేష్, వుట్కూరి నరేష్, పెండ్యాల శ్యామ్ తదితరులు ఎన్నికయ్యారు. వారు మాట్లాడుతూ.. సంఘ అభివృద్ధి కోసం పాటుపడి ముందు ముందు సభ్యుల సంఖ్య పెంచి పొదుపులు పెంచుతామని సందర్భంగా వారు అన్నారు.




# పలు అభివృద్ధి పనులకు మంత్రుల శంకుస్థాపన

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ: హనుమకొండ జిల్లాలో పలు అభివృద్ధి పనులను రాష్ట్ర రెవిన్యూ హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ(సీతక్క)లతో కలిసి ఆదివారం ప్రారంభించారు. కాకతీయ విశ్వవిద్యాలయంలో కే.హబ్ భారతరత్న పి.వి నరసింహారావు నాలెడ్జ్ సెంటర్, మెన్స్ హాస్టల్, సమ్మక్క-సారలమ్మ ఉమెన్స్ హాస్టల్స్ అకాడమిక్, అకాడమిక్ బ్లాక్ 3, ఎంబీఏ బిల్డింగ్, మెన్ డ్రైనింగ్ హాల్, అడ్మినిస్ట్రేషన్ బిల్డింగ్ రెండో ఫ్లోర్, కాంపౌండ్ హాల్, తదితర అభివృద్ధి పనులను మంత్రి శ్రీనివాస్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై శిలాఫలకాలను ఆవిష్కరించి ప్రారంభించారు. అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన అనంతరం పూర్తయిన భవనాన్ని మంత్రులు పరిశీలించారు. అనంతరం హనుమకొండ సమ్మయ్యనగర్‌లో సమగ్ర వరద నీటి కాలవల నిర్మాణానికి శంకుస్థాపన, బాలసముద్రంలోని చిల్డ్రన్స్ పార్క్(బాలబాలికలు, దివ్యాంగుల ఉద్యానవనం) ఆధునీకరణ పనులకు సంబంధించిన శిలాఫలకాన్ని వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర రెవిన్యూ, హౌసింగ్, సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని



ప్రభుత్వం విద్య, వైద్యానికి పెద్దపీట వేస్తుందని అన్నారు. కాకతీయ యూనివర్సిటీ పరిధిలో 11 అభివృద్ధి పనులకు గాను 68 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు, శంకుస్థాపన ప్రారంభోత్సవం చేసినట్లు తెలిపారు. యూనివర్సిటీ ఏర్పాటైనప్పటి నుండి కాంపౌండ్ వాల్ లేదని, యూనివర్సిటీ భూములు కబ్జా కాకుండా సర్వే చేసి కాంపౌండ్ వాల్ నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. కాంపౌండ్ వాల్ నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. కాంపౌండ్ వాల్ నిర్మాణం పనులు ఒకటి రెండు రోజుల్లోనే ప్రారంభం కానున్నాయని పేర్కొన్నారు. తెలంగాణలో మార్పు కావాలని ఇందిరమ్మ రాజ్యాం రావాలని, ప్రజల దీవెనలతో ఇందిరమ్మ రాజ్యం వచ్చి మూడు నెలలు పూర్తయిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని మంత్రులు, ఎమ్మెల్యేలు ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ ప్రజలకు విద్య వైద్యం అందిస్తే రాష్ట్ర అభివృద్ధి జరుగుతుందని తలంచి విద్య, వైద్యానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు. ఎన్నికలలో ఇచ్చి హామీ మేరకు అభయహస్తం ఆరు గ్యారంటీలతో ఇప్పటికే నాలుగింటిని ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. 11వ తేదిన భద్రాచలంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా ఇందిరమ్మ ఇల్లు కార్యక్రమానికి లాంచనంగా ప్రారంభించినట్లు తెలిపారు. మిగిలిన వాటిని కూడా కొద్ది రోజుల్లోనే అమలు చేస్తామని, ఇచ్చిన మాట ప్రకారం వంద రోజుల్లోనే అర్హుల ఇంటి ముందుకి చేరుస్తామని ఆ దిశగా రాష్ట్ర ప్రభుత్వం పయనిస్తుందన్నారు. గత ప్రభుత్వం పదేళ్ల నిరుద్యోగ యువతను విస్మరించిందని అన్నారు. ప్రజలందరి దీవెనలతో ఏర్పడిన ఇందిరమ్మ రాజ్యంలో మొదటి సంవత్సరంలోనే రెండు లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయో వాటిని భర్తీ చేస్తామన్నారు. దీనిలో భాగంగానే 70 రోజుల్లోనే సుమారు 31 వేల ఉద్యోగాలు ఇచ్చిన ఘనత మన రాష్ట్ర ప్రభుత్వానిదని తెలిపారు. గత ప్రభుత్వం యువతను విస్మరిస్తే ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో 2లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు, హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్, కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య రమేష్, వివిధ విభాగాధిపతులు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మంత్రి సీతక్కను మర్యాదపూర్వకంగా కలిసిన కోదాడీ ప్రభాకర్‌రావు కుటుంబ సభ్యులు

ప్రభాతవార్త, ఎల్కతుర్తి: మండలంలోని గోపాల్‌పూర్ గ్రామానికి చెందిన కోదాడి ప్రభాకర్‌రావు హనుమకొండలోని తన నివాసానికి వచ్చిన మంత్రి ధనసరి సీతక్కను శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా కోదాడి ప్రభాకర్‌రావు మాట్లాడుతూ.. మంత్రి సీతక్క ఇంటికి రావడం ఆనందంగా ఉందని, రాబోయే రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం బలపడి పార్లమెంట్ ఎన్నికల్లో



విజయం సాధిస్తుందని అన్నారు. మంత్రి సీతక్కకు కోదాడి ప్రభాకర్‌రావు గ్రామానికి సంబంధం చిన విషయాలు చర్చించుకొని పలు సమస్యలపై మాట్లాడినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ సమావేశానికి గోపాల్పూర్ వాసులు పాల్గొన్నట్లు వారు తెలిపారు.

# ఆర్టీసి పీఆర్సీపై ఆర్టీసి కార్మికుల భిన్న స్వరాలు

ప్రభాతవార్త- బాలసముద్రం: టిఎస్ఆర్టీసిలో నిన్న ప్రభుత్వం చేసిన 21 శాతం పీఆర్సీపై ఆర్టీసి కార్మికులు భిన్న విధాలుగా అభిప్రాయిన్ని తెలియజేశారు. గత పది సంవత్సరాల నుండి ఎటువంటి పీఆర్సీ లేకుండా కార్మికులు అనేక ఇబ్బంది పడ్డారు. ఏరంగానికి జరగని నష్టం ఆర్టీసి కార్మికులకు జరిగిందని చెప్పక తప్పదు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా టిఎస్ఆర్టీసిలో వేతన సవరణ లేకపోవడంతో కార్మికులు గ పది సంవత్సరాల నుండి అనేక ఇబ్బందులు పడ్డామన్నారు. గత ప్రభుత్వం మమ్మల్ని వంచించిందని కానీ ఆ ప్రభుత్వాన్ని పడగొట్టి కొత్త ప్రభుత్వానికి మా పూర్తి సహాయ సహకారాలు అందించి కాంగ్రెస్ మేనిఫెస్టోలో మా సమస్యలు పరిష్కరిస్తామని పెట్టడంతో ప్రతి ఒక్క ఆర్టీసి కార్మికుల కుటుంబ సభ్యులు బంధుమిత్రులందరితో ఓటు వేసి మా వంతు సహకారం ఇచ్చి ప్రభుత్వం రావడానికి పూర్తిగా తోడ్పాటు పడ్డామని ఆర్టీసి కార్మికులు అన్నారు. కాని కొత్త ప్రభుత్వంలో అయినా మా సమస్యలు తీరుతాయి అనుకుంటే గత ప్రభుత్వం మాకు ఇచ్చిన పదహారు శాతం ఐఆర్‌తో మరో ఐదు శాతం కలిపి కేవలం 21 శాతం మాత్రమే ఫిట్మెంట్ ఇవ్వడాన్ని మేము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని కార్మికులు ప్రభాతవార్తతో తమ అభిప్రాయం తెలియజేశారు. అంతేగాక కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాలకు న్యాయం చేస్తూ కేవలం ఆర్టీసిపై చిన్న చూపు చూస్తుందని వారు వాపోయారు. ఇంత వరకు సీపీఎస్ డబ్బులు ప్రభుత్వం రిలీజ్ చేయకపోవడంతో లోన్లు రావడం లేదని అలాగే సీపీఎస్ విత్‌డ్రా చేసుకుందామంటే ప్రభుత్వం వాడుకున్న పీఎఫ్ డబ్బులు పీఎఫ్‌లో జమచేయని కారణంగా పీఎఫ్ డబ్బులు రావడం లేదని అన్నారు. గత ప్రభుత్వం విద్యుత్ కార్మికులకు 35 శాతం ఫిట్మెంట్ చేసిందని అలాగే ఎన్‌జీవోస్ కూడా 30 శాతం ఫిట్నెస్ చేసిందన్నారు. మాకు కూడా కాంగ్రెస్ ప్రభుత్వం 30 శాతం ఫిట్మెంట్ చేసి ఉంటే బాగుండేదని అభిప్రాయ పడ్డారు. మహాలక్ష్మి పథకంతో పెరిగిన రద్దీకి అనుగుణంగా మేము ఎంతో కష్టపడి విధులు నిర్వహిస్తున్నామని కండక్టర్లు తెలియజేయగా పాత బస్సులతో డ్రైవర్లు కూడా అనేక ఇబ్బందులతో డ్రైవింగ్ చేస్తూ అనేక ఇబ్బందులు పడుతున్నామని మా కష్టానికి తగ్గ ఫలితం ఈ ప్రభుత్వం లభించిందని వారు వాపోయారు. అంతేగాక మరొక పీఆర్సీ 2021 రావాల్సి ఉండగా దాని గురించి ఎటువంటి వాఖ్యలు ప్రభుత్వం చేయలేదన్నారు. ఆర్టీసిని ప్రభుత్వంలో విలీనం చేసే సమస్యపై ప్రభుత్వం ఇంత వరకు ఎటువంటి వాఖ్య చేయలేదన్నారు. మరో పక్క పెంచిన 21 శాతం పీఆర్సీ 2017 ఏప్రిల్ నుండి అమలు చేస్తామని 2024 జూన్ నుంచి కొత్త ఫిట్మెంట్ అమలు చేస్తామని తెలియజేసిన ప్రభుత్వం 2017 నుంచి ఇప్పటి వరకు పెంచిన ఫిట్మెంట్‌పై ఎటువంటి వడ్డీ లేకుండా రిటైర్మెంట్ తర్వాత చెల్లిస్తామని తెలియజేయడం చాలా బాధాకరమని అన్నారు. ఇప్పటికే గత ప్రభుత్వం చేసిన పీఆర్సీ పై మాకు రావాల్సిన 50 శాతం బాండ్లను 2015 జూన్ నుండి 2020 జూన్ వరకు మాత్రమే వడ్డీ చెల్లించి బ్యాండ్ డబ్బులు ఇప్పటి వరకు చెల్లించకపోవడంతో మిగిలిన కాలానికి ఎటువంటి వడ్డీ లేదనడంతో బాగా నష్టపోయామన్నారు. కాగా ప్రభుత్వం వెంటనే స్పందించి పెంచిన పీఆర్సీ పై పునఃసమీక్షించి పీఆర్సీని 30 శాతం చేయాలని అలాగే 2021 పీఆర్సీని ఎప్పుడు అమలు చేస్తారో తెలియజేయాలని సీపీఎస్, పీఎఫ్ డబ్బులు వెంటనే ఇవ్వాలని ఆర్టీసిని ప్రభుత్వంలో విలీనం చేసి అపైంటెడ్ డేట్ ఇవ్వాలని కార్మిక సంఘాలను వెంటనే అనుమతించాలని వారు కోరారు.

## అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలి

ప్రభాతవార్త- బాలసముద్రం:



భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని రిటైర్డ్ డీఎస్పీ దామెర నర్సయ్య రిటైర్డ్ ఈఈ బండెల భద్రయ్య, రిటైర్డు హెడ్మాస్టార్ నక్క సుదర్శన్ అన్నారు. ఆదివారం హన్మకొండ పబ్లిక్ గార్డెన్ వద్ద గల డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల అలంకరణ కార్యక్రమం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహ పరిరక్షణ కమిటీ వరంగల్ జిల్లా కన్వీనర్ బండి అశోక్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన వారు మాట్లాడుతూ డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌ను అమ్ముకోకుండా నమ్ముకున్నప్పుడే అభివృద్ధి సాధ్యం అవుతుందన్నారు. బండి అశోక్ మాట్లాడుతూ వ్యక్తిగత ప్రయోజనాల కోసం కొందరు అంబేద్కర్ పేరును ఫోటోను వాడుకోవడం విచారమన్నారు. లబ్ధిదారులు అంబేద్కర్ ఆశయాలను విస్మరించడం దురదృష్టకరమన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు డీబీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు రౌతు రమేష్, బిఎస్‌పి నాయకులు దామెర ప్రభాకర్, పరిరక్షణ కమిటీ నాయకులు శేషాద్రినాగులు, సురాసి విక్రమ్, జక్కుల నిర్సింహ తదితరులు పాల్గొన్నారు.

## 31వ డివిజన్‌లో పలువురు కాంగ్రెస్‌లో చేరిక

ప్రభాతవార్త- బాలసముద్రం:



వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు ఆదివారం హన్మకొండ 31వ డివిజన్ శాయంపేటలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. డివిజన్‌లో పలు కాలనీలు తిరుగుతూ ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. సుభాష్‌బొమ్మనుండి గొల్లవాడ సీసీ రోడ్డు నిర్మాణానికి 25లక్షల నిధులతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం డివిజన్‌కు చెందిన పలువురు బిఆర్ఎస్ నాయకులు వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి సమక్షంలో వంద మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో సత్తు సుభాష్, వల్లెపుదేవేందర్, వెల్లండి శ్రీనివాస్, సత్తు శ్రీనివాస్, పిండి కుమార్, జి.సత్యనారాయణ, జీ.మధుసూధన్ తదితరులు పాల్గొన్నారు. డివిజన్ అధ్యక్షులు అంకేశ్వరపు సురేందర్, స్థానిక కార్పొరేటర్ మామిండ్ల రాజయ్యయాదవ్, మాజీ కార్పొరేటర్ మోహన్‌రావు, సీనియర్ నాయకులు సత్తు రమేష్, వెల్లండి రమేష్, కనుకుంట్ల స్వామి, ముప్పు వేణు, బండారి మురళి, పిండి రమేష్, గాంధ్రాతి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## 60వ డివిజన్‌లో భారీగా బిజెపిలో చేరిక

ప్రభాతవార్త- బాలసముద్రం: కేంద్రహోంమంత్రి అమిత్‌షాముఖ్య అతిథిగా పాల్గొనబోతున్న బిజెపి బూత్ సంకల్ప్ సమ్మేళనం విజయవంతం చేయాలని బిజెపి హన్మకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. మార్చి 12వ తేదిన హైదరాబాద్ ఎల్బీగ్రౌండ్‌లో జరిగే ఈ యొక్క సమావేశానికి జిల్లా నుండి పోలింగ్ బూత్ అధ్యక్షులు ఆపై స్థాయి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరుకావాలని రానున్న పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో జరుగుతున్న ఈ యొక్క సభలో కేంద్ర హోంశాఖామంత్రి హమీద్‌షా దిశా నిర్దేశం చేయనున్నారని అన్నారు. ప్రజలు కార్యకర్తలు నాయకులు స్వచ్ఛందంగా తరలివచ్చేందుకు సిద్దంగా ఉండాలని పార్టీ శ్రేణులను కోరారు.

**భారీగా చేరికలు...**60వ కార్పొరేటర్ దాస్యం అభినవ్ భాస్కర్ ఆధ్వర్యంలో ఆదివారం వడ్డేపల్లిలో జరిగిన కార్యక్రమంలో వివిధ పార్టీలకు చెందిన నేతలు ప్రజలు, యువత, స్థానిక నాయకులు రావు పద్మ ఆధ్వర్యంలో బిజెపిలో చేరారు. వీరికి పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి కొలను సంతోష్‌రెడ్డి. 52వ డివిజన్ కార్పొరేటర్ చాడ స్వాతిరెడ్డి, నియోజకవర్గ కన్వీనర్ కందకట్ల సత్యనారాయణ, రాష్ట్ర నాయకులు పులి సరోత్తంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మంత్రుల సుడిగాలి పర్యటన

## మంత్రుల సుడిగాలి పర్యటన
## వరంగల్‌లో రూ.280.85 కోట్లతో పలు పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు

వరంగల్ కలెక్టరేట్, ప్రభాతవార్త :
వరంగల్ నగరంలో రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, రాష్ట్ర పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి సీతక్క ఆదివారం సుడిగాలి పర్యటన చేశారు. వరంగల్ పట్టణంలో రూ.280.85 కోట్లతో పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపన చేశారు. త్వరలో లోక్‌సభ ఎన్నికల నోటిఫికేషన్ రానుండడంతో మంత్రులు పట్టణంలో ఆదివారం ఉదయం వరంగల్‌లోని ఎస్ఎస్ఎం క్లబ్ ఆవరణలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఇక్కడరూ.280.85 కోట్లతో పలు పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. రూ.4.10 కోట్లతో పుప్పాలగుట్టలో నిర్మించిన 1500కిలో లీటర్ల ఎలివేటెడ్ లెవెల్ సర్వీస్ రిజర్వాయర్‌ను, రూ.20లక్షలతో ఏర్పాటు చేసిన ఫాతిమానగర్ జంక్షన్‌ను మంత్రులు లాంఛనంగా ప్రారంభించారు. అలాగే రూ.272.12కోట్ల వ్యయంతో చేపట్టే పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. ఇందులో రూ.2 కోట్లతో కాజీపేట, క్యూసి ఆఫీస్(జీడబ్ల్యూఎంసీ), వడ్డెపల్లి, వెంకట్రామ. నాయుడు పెట్రోల్ పంపు, టీటీడీ జంక్షన్ వద్ద అభివృద్ధి, సుందరీకరణ పనులు, రూ.2కోట్ల వ్యయంతో బాలసముద్రంలోని చిల్డ్రన్ పార్క్ అభివృద్ధి, రూ.15లక్షలతో ఎంజీఎం పిడియాట్రిక్ బ్లాక్‌లో పిల్లలకు ఆట పరికరాల ఏర్పాటు, రూ.2కోట్లతో ఎస్ఎస్ఎం క్లబ్, సీకేఎం డివైడర్, బాలాజీ నగర్ జంక్షన్ల అభివృద్ధి, సుందరీకరణ పనులకు శంకుస్థాపన చేశారు. రూ.3.50 కోట్ల వ్యయంతో గోవిందరాజుల గుట్ట వద్ద ఎలివేటెడ్ లెవెల్ సర్వీస్ రిజర్వాయర్, రూ. 250 కోట్లతో జీడబ్ల్యుఎంసీ పరిధిలో వరద నీటి ముంపు నివారణ, అభివృద్ధి పనులకు, రూ.50లక్షలతో వరంగల్ తూర్పు నియోజకవర్గం శివనగర్‌లోని 34వ డివిజన్‌లోని మెట్లబావి అభివృద్ధికి, రూ.10కోట్లతో వరంగల్ తూర్పు నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలు, అవెన్యూ ప్లాంటేషన్ పనులకు, రూ.6.60కోట్లతో నర్సంపేట, ఖమ్మం రోడ్డులో, కరీంనగర్, ములుగు రోడ్లలో భారీ ముఖ ద్వార పనులకు మంత్రులు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో వరంగల్ మేయర్ గుండు సుధారాణి, హనుమకొండ ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్‌రెడ్డి, కేఆర్ నాగరాజు,మురళీనాయక్, అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి, డీఆర్‌డీవో కృష్ణవేణి, కార్పొరేటర్లు, తదితరులు పాల్గొన్నారు.

# గొర్రెల మందపై కుక్కల దాడి

వలిగొండ ప్రభాతవార్త:



గొర్రెల మందపై కుక్కల దాడి చేసి 18 మూగజీవాలను చంపిన సంఘటన మండలంలోని అక్కంపల్లి గ్రామ శివరల్లో ఆదివారం చోటు చేసుకుంది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రానికి చెందిన రేగు బీరప్ప అక్కంపల్లి గ్రామ శివారులో ఉన్న వెంచర్‌లో ఆరు నెలల క్రితం గొర్రెలకు దొడ్డికి ఏర్పాటు చేసి గొర్రెల మందను అక్కడ తోలుతూ రాత్రింబవ్వ కావలి ఉండేవారు. దొడ్డికి కాపలా ఉన్న రేగు బీరప్ప ఆదివారం ఉదయం ఎనిమిది గంటల సమయంలో అన్నం తినడానికి వలిగొండలోని తన నివాసానికి వచ్చిన సమయంలో గొర్రెల దొడ్డిలోకి దూకిన కుక్కలు గొర్రెలపై దాడి చేశాయి. ఈ దాడిలో 23 గొర్రెలు తీవ్రంగా గాయపడి అందులో 18 గొర్రెలు మృత్యువాత పడ్డాయని, గాయాలతో ఉన్న ఐదు గొర్రెలకు చికిత్స చేస్తున్నామని, చనిపోయిన గొర్రెల విలువ సుమారు రూ.1,50,000 వరకు ఉంటుందని, మందపై ఐదు రోజుల్లో ఇది రెండవసారి కుక్కలు దాడి చేశాయని, ఐదు రోజుల క్రితం కుక్కల దాడిలో రెండు గొర్రెలు మృతి చెందినట్లు గొర్రెల యజమాని రేగు బీరప్ప తెలిపారు. కుక్కల దాడిలో గొర్రెలు చనిపోయి ఆర్థికంగా నష్టపోయిన తనను ప్రభుత్వం ఆదుకోవాలని కోరాడు. కుక్కల నివారణకు ప్రభుత్వం చర్యలు తీసుకొని మూగజీవాల ప్రాణాలను కాపాడాలని గొర్రె కాపరులు ఆర్థికంగా నష్టపోకుండా చూడాలని ప్రభుత్వాన్ని కోరారు.

# భవాని శంకర స్వామి ఆలయంలో ఘనంగా అగ్ని గుండాల ప్రదర్శన

వలిగొండ ప్రభాతవార్త:



మండలంలోని రెడ్ల రేపాక గ్రామంలోని శ్రీ భవాని శంకర్ స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో మహాశివరాత్రి వేడుకల్లో భాగంగా చివరిరోజు ఆదివారం తెల్లవారు జామున అగ్నిగుండాల కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం స్వామి అమ్మవార్లను గ్రామంలోని ప్రధాన కూడలిలో డప్పు చప్పులతో కోలాట బృందాలతో డోలు వాయిదాలతో ఆటపాటలతో ఊరేగింపు నిర్వహించారు. అనంతరం దేవాలయంలో ఏర్పాటు చేసిన అగ్నిగుండ ప్రవేశానికి అధిక సంఖ్యలో భక్తులు, శివసత్తుల భక్తిశ్రద్ధలతో పాల్గొని, అగ్ని గుండాల నుండి నడుచుకుంటూ వెళ్లి తమ భక్తిని చాటుకున్నారు. అగ్ని గుండం నుండి నడుచుకుంటూ వెళితే శివయ్య అనుగ్రహం లభిస్తుందని, భక్తుల ప్రగాఢ విశ్వాసం, అగ్నిగుండం నుంచి నడిచినట్లైతే సమస్త రోగాలు అరిచిపోతాయని, సిరిసంపదలు కలుగుతాయని, పాడిపంటలు సమృద్ధిగా పండుతాయని, ప్రజలు సుఖసంతోషాలతో జీవిస్తారని, నమ్ముతారు. ఈ దేవాలయంలో ప్రతి ఏటా జరిగే శివరాత్రి ఉత్సవాలు ప్రతి సంవత్సరం భక్తులు వివిధ గ్రామాల నుండి అధిక సంఖ్యలో పాల్గొనడం విశేషం. గ్రామస్తులంతా శివరాత్రి వేడుకలకు తమ ఆడపడుచులను బంధుమిత్రులను పిలిపించుకొని పండుగ జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుంది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు, బంధుమిత్రుడు పాల్గొన్నారు.

# బహదూర్ పేట గౌడ సంఘం అధ్యక్షుడుగా పల్లె మహేష్ గౌడ్

ఆలేరు, ప్రభాతవార్త:



ఆలేరు నగర పురపాలక సంఘం 6వ వార్డు బహదూర్ పేట నూతన గౌడ సంఘం ఆదివారం రోజున నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది. నూతన అధ్యక్షులుగా పల్లె పెద్ద మహేష్ గౌడ్, ఉపాధ్యక్షులుగా పల్లె సత్యనారాయణ గౌడ్, గౌరవ అధ్యక్షులు పల్లె పెద్ద నర్సయ్య, కార్యదర్శులు పల్లె రమేష్, సహాయ కార్యదర్శి కొలనుపాక రామకృష్ణలను తదితరులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మహేష్ మాట్లాడుతూ.. బహదూర్ పేటలో గౌడ సంఘం బలోపేతం చేసేందుకు నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. నా ఎన్నికకు సహకరించి వారందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. నాకు చరవాణి ద్వారా, వాట్సాప్ ద్వారా శుభాకాంక్షలు తెలిపిన వారందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పల్లె సిద్దయ్య, శ్రీనివాస్, దుర్గయ్య, వెంకటేష్, నవీన్, పర్శి, సుధాగాని ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విఫ్ బీర్ల ఐలయ్యకు వినతిపత్రం అందజేత

రాజాపేట ప్రభాతవార్త:
కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి ప్రతిష్టాత్మకమైన ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ విద్య సంస్థ(ఐఐటిహెచ్)ఖ మంజూరు చేయగా అట్టి ఇన్స్టిట్యూట్‌ని ఆలేరు నియోజకవర్గంలో నిర్మించినట్లైతే చేనేత రంగం అభివృద్ధి జరగడంతో పాటు మెరుగైన టెక్నాలజీ, అందుబాటులో రాగలదని, చేనేత వృత్తి మీద ఉపాధి పొందుతున్న పద్మశాలియులు ఎంతో అభివృద్ధి చెందుతారని, ఆలేరు నియోజకవర్గంలో ఉండే పద్మశాలి యువతకు అందుబాటులో ఉండాలనే విధంగా ఏర్పాటు చేయాలని కోరుతూ ఆదివారం ప్రభుత్వ విఫ్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్యని కలిసి రాజాపేట మండలం రఘునాథపురం గ్రామానికి చెందిన కిసాన్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుడిగె పెంటయ్య, యాదాద్రి భువనగిరి జిల్లా పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి బొద్దుల



నాగేష్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు బింగి రమేష్, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బల్ల యాదేశ్, చిన్న పోశయ్య, బల్ల మహేష్, బల్ల హరీష్, గోలి కిరణ్, బొమ్మ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# రూ.22 కోట్ల రామభక్తులచే అయోధ్య ఆలయ నిర్మాణం

## -ప్రపంచ చరిత్రలోనే అరుదైన రికార్డ్
## -కాషెట్టి సత్యం జీ

రాజాపేట ప్రభాతవార్త:
ప్రపంచ చరిత్రలోనే అయోధ్య బాల రాముని ఆలయ నిర్మాణం ప్రత్యేక రికార్డు నమోదు చేస్తుందని, 22 కోట్ల రామభక్తుల సహకారంతో ఆలయ నిర్మాణం జరిగిందని ఉమ్మడి నల్లగొండ జిల్లా ఆర్ఎస్ఎస్ సంఘ విభాగ ప్రచారక్ కాశెట్టి సత్యం జీ అన్నారు. ఆదివారం రాజాపేట మండలం రఘునాథపురం గ్రామంలో ఖండ రామభక్తుల ప్రత్యేక ఆత్మీయ సమ్మేళన, సమీక్ష కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట, రాజాపేట మండలాల రామభక్తులు అయోధ్యలో బాల రాముని విగ్రహ ప్రాణ ప్రతిష్ట సందర్భంగా పాల్గొని భక్తులనిద్దేశించి ఆయన మాట్లాడారు. అయోధ్య రాముని విశిష్టతను రామ మందిరం నిర్మాణం ఇతర అంశాలపై ఆయన మాట్లాడారు. భవిష్యత్తులో చేపట్టాల్సిన కార్యక్రమాలను ఆయన తెలియజేశారు. రెండు మండలాలలో నిర్వహించిన కార్యక్రమాలపై రామ భక్తులు వివరించారు. యాదగిరిగుట్ట ఖండ సంఘ కార్యవాహ బూడిద మత్స్యగిరి, పబ్బోజు శ్రీనివాసులు, కటకం లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ గ్రామశాఖ ఆధ్వర్యంలో మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

వలిగొండ ప్రభాతవార్త:
మండలంలోని మొగిళిపాక గ్రామానికి చెందిన వట్టిపల్లి యాదయ్య దీర్ఘకాలికంగా అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందగా కాంగ్రెస్ గ్రామశాఖ ఆధ్వర్యంలో సీనియర్ నాయకులు ముద్దసాని రామచంద్రారెడ్డి సౌజన్యంతో సమకూర్చిన రూ.5వేలను ఆదివారం కుటుంబ సభ్యులను ఓదార్చి అందజేశారు. ఈ కార్యక్రమంలో ముద్దసాని నర్సింహా రెడ్డి, మామిడి సత్తిరెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు పబ్బు ఎల్లయ్య, పాపయ్య, నరేంద్ర చారి, తొండల సత్యనారాయణ, రాంబాబు, మహేష్, స్వామి, సిద్ధయ్య చారి, సురేష్, దేవయ్య, పోలయ్య, సత్తయ్య పాల్గొన్నారు.

# ప్రధాన రహదారి గుండా పశువుల రాకపోకలు

**దుమ్ము,దూలితో వ్యాపారులు,**

**ప్రజల ఇబ్బందులు**

**పట్టించుకోని అధికార**

**యంత్రాంగం, ప్రజా ప్రతినిధులు**

**ప్రత్యామ్నాయ ఏర్పాట్లు**

**చేయాలని పలువురి డిమాండ్**



*ఏటూర్‌నాగారం, మార్చి 10, ప్రభాతవార:*
ఏటూర్‌నాగారం మండల కేంద్రంలోని ప్రధాన రహదారి మార్గం ద్వారా పశువుల రాకపోకలతో వ్యాపారస్థులు, ప్రజలు నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పశువులు వెళ్లే సమయంలో దుమ్ము,దూలితో వ్యాపారస్థులు, ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. ముఖ్యంగా చిన్నారులు పాఠశాలలకు వెళ్లే సమయం పశువులు రహదారి గుండా రోడ్లపైకి రావడంతో పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు, వారి తల్లిదండ్రులు నానా అవస్థలు పడుతున్నారు. పశువులను ఎక్కడి వాటిని అక్కడి నుండే సమీప మార్గమైన జంపన్న వాగు మార్గం ద్వారా అడవిలోకి వెళ్లే అవకాశం ఉన్నప్పటికీ పశువుల యజమానులు ,పశువుల కాపరులు కావాలనే ప్రధాన రహదారి గుండా పశువులను తరలిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తున్నాయి. గత నెలలో ప్రధాన రహదారికి సిసి రోడ్డు వేసినప్పుడు పశువులను ఇతర మార్గల గుండా తరలించలేదా అని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఇట్టి విషయంపై గ్రామ పంచాయతీ అధికారులు, పోలీసులు, ప్రజా ప్రతినిధులు ప్రత్యేక దృష్టి సారించాలని పశువుల యజమానులను .పశువుల కాపరులను పిలిపించి అవగాహన కల్పించి పశువులు ఇతర మార్గాల గుండా వెళ్లే విధంగా పరిష్కార మార్గం చూపించాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

## ఏటూరునాగారం వార్త

మంగపేట, తాడువాయి, వాజేడు, వెంకటాపురం, కన్నాయిగూడెం

## హోటల్ నిర్వాహకులు ప్రభుత్వ జీతగాళ్లా?

**-దౌర్జన్యం చేసే ఆవారాగాళ్ళు!**

**-గొడవైతే 100 కు ఫోన్ చేస్తే నోరెస్పాన్స్**

*పరకాల- ప్రభాతవార్త*
హోటల్ నిర్వాహకుల పట్ల అవారాగాళ్ల దౌర్జన్యాలు రోజు రోజుకి మితిమీరి పోతున్నాయి. జులుం చేయడం ఆ అవారాగాళ్లకు పరిపాటిగా మారిపోయింది. తాము రౌడీషీటర్లమనే గుర్తింపు పొందాలనే వారి చర్యలను బట్టి విశదమవుతున్నది. ఏదేమైనా ఆర్డర్ చేస్తే చెప్పిన వెంటనే ఇవ్వాలని హుకుం జారీ చేస్తూ వర్కర్‌లను ఇష్టం వచ్చినట్లు దూషిస్తున్నారు. దినసరి వేతనంపై పనిచేసే వర్కర్‌లకు అది భరించడం కష్టంగా మారింది. నిర్వాహకులు ఏమైనా ప్రభుత్వ జీతం తీసుకొని నడిపిస్తున్నారా? ఈ ఆవారాగాళ్ళు దూషించడానికి అని నిర్వాహకులు, వర్కర్లు వాపోతున్నారు. ఒక్కొక్కసారి ఆ ఆవారాగాళ్ళు చేయిచేసుకుంటున్నారు. అలాంటి సమయంలో 100 కు ఫోన్ చేస్తే నో రెస్పాన్స్ వస్తోంది. దాంతో ఆవారాగాళ్ళు హంగామా చేసి వెళ్లడం మరుసటి హీరోలా ఆ హోటళ్ల ముందే తిరగడం జరుగుతుంది. ఒకప్పుడు ఉన్నప్పుడు ఇలాంటి ఆవారాగాళ్ల ఆగడాలు లేవని సంఘటన స్థలంలో ఉన్న ఇతరులు పేర్కొనడం గమనార్హం. మధ్యాహ్నం నుంచి రాత్రి దాకా ఆవారాగాళ్ళు, తాగుబోతులతో హోటల్ నిర్వాహకులు అనేక ఇబ్బందులకు గురి అవుతున్నారు. కొందరైతే పదార్థాలు పార్సిల్ కట్టించుకొని డబ్బులు చెల్లించకుండా దౌర్జన్యం చేస్తూ వెళ్లి పోతుంటారని నిర్వాహకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అలాంటి వారిపై నిఘా పెట్టి వారిని అరికట్టాలని నిర్వాహకులు పోలీసులను కోరుతున్నారు.

## కార్మిక సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

*పరకాల, మార్చి 10, ప్రభాతవార్త*



కార్మికుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని కాంగ్రెస్ పార్టీ పరకాల నడికూడ మండలాల అధ్యక్షులు కట్కూరి దేవేందర్‌రెడ్డి బుర్రదేవేందర్‌గౌడ్‌లు అన్నారు. 2017 పీఆర్సికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసి ఉద్యోగులకు 21 శాతంఫిట్మెంట్ ప్రకటించడంపై ఉద్యోగులు, కార్మిక నాయకులు హర్షం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ శ్రేణులతో కలిసి పరకాల ఆర్టీసి డిపో ఎదుట బాణాసంచాకాల్చి సంబరాలు చేసుకున్నారు. స్వీట్స్ తినిపించుకున్నారు. సీఎం రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి ప్లెక్సీలకు పాలాభిషేకం చేశారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రముఖ పాత్ర పోషించిన ఆర్టీసి కార్మికులకు గత ప్రభుత్వం పట్టించుకోలేదని ఉద్యోగుల జీతభత్యాల విషయంలో తీవ్ర అన్యాయం చేసిందని కార్మిక నాయకులు ఆరోపించారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ఫిట్‌మెంట్ ప్రకటించడం పట్ల ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే పెండింగ్ బెనిఫిట్స్ కూడా ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే ప్రభుత్వం గ్యారంటీ హామీల అమలుకు కృషి చేస్తూ నిరుద్యోగులకు మెగా డీఎస్సీ రూపంలో ఆర్టీసి కార్మికులకు 21 శాతం ఫిట్మెంట్ ప్రకటించి కార్మిక లోక సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఆర్థిక లోటు ఉన్నప్పటికి ప్రజలకు మేలు జరగాలన్న లక్ష్యంతో మంచి ప్రజాపాలన అందిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపిటిసి పర్నెం మల్లారెడ్డి, దాసరి భిక్షపతి చంద్రమౌళి, జదన్ కుమార్, వసంత శంకర్, నాగరాజు, చందుపట్ల రాజిరెడ్డి, సూర సతీష్, రాజు, ఒంటెరు రామ్మూర్తి, సంపత్, మోహన్, అనంతు, సురేష్, రవికుమార్, అనిల్, స్వామి, రఘు తదితరులు పాల్గొన్నారు.

## పెరుగుతున్న ఉష్ణోగ్రతలు

**-రోడ్లపై తగ్గిన వాహనాల వేగం**

*పరకాల- ప్రభాతవార్త:*
పరకాల మున్సిపాలిటీ, మండల పరిధిలో మెల్లమెల్లగా పెరుగుతున్న ఉష్ణోగ్రతలు వాతావరణంలో మార్పులు ప్రారంభమయ్యాయి. ఎండాకాలం వేడి ప్రారంభమైంది. చల్లగా ఉన్న వాతావరణంలో ఏకంగా వేడిగా మారుతూ ఉండడంతో చాలా మందికి ఆరోగ్యపరమైన సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా శరీరాలలో మార్పు రావాలంటే కొంచెం సమయం పడుతుంది. అంతలోపు ఆరోగ్యపరమైన సమస్యలు ఉన్న వాళ్లు మారుతున్న పరిస్థితులను తట్టుకొని ఉండేందుకు అవస్థలు పడుతున్నారు. వేడి వాతావరణం ఒకేసారి ప్రారంభం కావడంతో స్థానికంగా ఐస్‌క్రీమ్ పార్లర్‌లు, కొబ్బరిబోండాలు, పుచ్చకాయలు తినడానికి అందరు ముందుకు వస్తున్నారు. మెల్లగా రోడ్లన్నీ నిర్మాణుష్యంగా మారుతున్నాయి. ఇప్పటికీ ఉదయం పూట కాస్త చల్లగా ఉన్నప్పటికి మధ్యాహ్నం పూట మాత్రం వేడి బాగా ఉంటుంది. మారుతున్న వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా తమ జీవన విధానంలో మార్పులు తెచ్చుకోవాలని పలువురు కోరుతున్న పరిస్థితి నెలకొన్నాయి.

## పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు బుద్ధిచెప్పండి

**-పార్టీ మారినోళ్లతో అవసరం లేదు**

**-కొత్తవారు వస్తారు**

**-మాజీ ఎమ్మెల్యే చల్లా**

*పరకాల, మార్చి 10, ప్రభాతవార్త*



రాభోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఆదివారం పరకాల, నడికూడ మండలాలకు చెందిన నాయకులు, కార్యకర్తలతో విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. పార్టీ మారినోళ్లతో అవసరం లేదని, కొత్తవాళ్లు వస్తారని ఆయన అన్నారు. పరకాల ఇన్నేండ్లుగా చేసిన అభివృద్ధి ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డికి కనిపించడం లేదా అని ప్రశ్నించారు. గ్రామస్థాయి నుండి మండల స్థాయి వరకు ఏ ఒక్క కార్యకర్త అధైర్యపడవలసిన అవసరం లేదని ఉండగా ఉండి ఆదుకుంటానని భరోసా కల్పించారు. నిత్యం ప్రజాక్షేత్రంలోనే ఉంటూ ప్రజల బాగోగులు చేసుకోవడమే తమ యొక్క అభిమతం అన్నారు. మేడిగడ్డ మూడు పిల్లర్లను చూపి రామపాలన చేపెట్టిన బిఆర్ఎస్ పార్టీపై నిందలు వేస్తున్న కాంగ్రెస్ నాయకుల కాలం కొంతకాలమే అన్నారు. ప్రభుత్వం ఏర్పడి వంద రోజులు గడవక ముందే ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అసహ్యించుకుంటున్నారని తెలిపారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ ప్రభంజనం సృష్టించడం తథ్యమన్నారు. పరకాల పట్టణ, పరకాల నడికూడ మండలాల ఎంపిలు, జడ్పిటిసిలు, మాజీ సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, సొసైటి మార్కెట్ చైర్మన్లు సభ్యులు అనుబంధ కమిటీల అధ్యక్షులు, కార్యదర్శులు, నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు పాల్గొన్నారు.

## కొముురవెల్లిమల్లికార్జున స్వామిని దర్శించుకున్న పిసిసి సభ్యులు

*నెక్కొండ, మార్చి 10, ప్రభాతవార్త*
మండలంలోని చంద్రుగొండ శివారు క్రాస్‌రోడ్డు వద్ద కొమురవెల్లి మల్లికార్జునస్వామి ఆలయంలో పీసీసీ సభ్యులు సొంటిరెడ్డిరంజిత్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, నెక్కొండ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, ఓబీసీసెల్ మండల అధ్యక్షుడు మాదాటి శ్రీనివాస్, మండల కాంగ్రెస్ నాయకులు ఈదునూరి సాయికృష్ణ, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రావుల మైపాల్‌రెడ్డి, నాయకులు వంగరాజు, చెవ్వ రంజిత్, సాంబరాజు తదితరులు పాల్గొన్నారు.



## పద్మశాలి చేనేత ఐక్యవేదిక ఇల్లా అధ్యక్షులుగా పెండెం శివానంద్ నియామకం

*నర్సంపేట, మార్చి 10, ప్రభాతవార్త*



పద్మశాలి తెలంగాణ చేనేత ఐక్యవేదిక వరంగల్ జిలాల అధ్యక్షులుగా పెండెం శివానంద్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా నియామకపత్రాన్ని రాష్ట్ర అధ్యక్షులు రాపోలు వీరమోహన్ చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా పెండెం శివానంద్ మాట్లాడుతూ చేనేత ఐక్యవేదిక ద్వారా పద్మశాలి చేనేత కార్మికుల సమస్యలపై పోరాటం చేస్తామని తెలిపారు. చేనేత ఐక్యవదిక ద్వారా ప్రభుత్వం ద్వారా అందే సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకునేలా కృషి చేస్తామని తెలిపారు. తనపై నమ్మకం ఉంచి జిల్లా బాధ్యతలు అందించిన రాష్ట్ర అధ్యక్షులు రాపోలు వీరమోహన్‌కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## చిన్నారిని ఆశీర్వదించిన పిసిసి సభ్యులు

*నెక్కొండ, మార్చి 10, ప్రభాతవార్త*



నెక్కొండ మండలంలోని అప్పల్‌రావుపేట గ్రామ ఔసలితండాకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు మాలి బిక్షం కుమారుడు భరత్ అనిత దంపతుల కుమార్తె పుట్టిన రోజు వేడుకలకు హాజరై చిన్నారిని ఆశీర్వదించిన పిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, నెక్కొండ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, ఓబీసీ సెల్ మండల అధ్యక్షుడు మాదాటి శ్రీనివాస్, మండల కాంగ్రెస్ నాయకులు ఈదునూరు సాయికృష్ణ, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రావుల మైపాల్‌రెడ్డి, అప్పల్‌రావుపేట మాజీ ఉపసర్పంచ్ ఉడుగుల అశోక్, మాజీ ఎంపిటిసి మచ్చ వీరన్నరాజు తదితరులు పాల్గొన్నారు.

# రైతులను నిలువునా ముంచిన ఖిలాడి

- రైతుల అమాయకత్వంతోనే మోసపోతున్నారా
- ఒక్క ఎకరాకు రెండు వేల నుండి 24వందలు
- ఖిలాడి మందు కొడితే ఎండిన మిర్చి తోటలు
- ఖిలాడి మందు వాడి నష్టపోయిన రైతులు
- కంపెనీపై చర్యలు తీసుకోవాలంటున్న రైతులు






**మంగపేట మార్చి10, ప్రభాతవార్త:** రైతులు కష్టపడి 10నెలలు పంట పండిస్తేనే అంతంత మాత్రమే లాభాలు కానీ నష్టాలు కానీ వస్తాయి. రైతుల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని కొందరు బ్రోకర్లు తమ మందులు మిర్చి తోటల్లో వాడితే నల్లి, ముడుత, పురుగు పోతుందని, వారం రోజుల్లో తోట పచ్చగా కొత్త ఇగురు వస్తుందని, తోట పెరుగుదల వస్తుందని రైతులకు మాయ మాటలు చెప్పి ఒక్కో ఎకరాకు 3రకాలు మందు కేవలం రూపాయలు 2వేల నుండి 26వందల వరకు వసూళ్ళు చేసుకుని ఉడాయించిన కాళేశ్వర సీడ్స్ బయోకంపెనీ వారి ఘనకార్యం మంగపేట మండలంలో జరిగింది. ఈఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. ములుగు జిల్లా వ్యాప్తంగా సుమారు 50లక్షలకు పైగా అమ్మకాలు నిర్వహించారని సమాచారం. ఈమందు కొట్టిన మిరప తోటలు రంగుమారి ఎర్ర బడటం, ఎండి పోవడంతో రైతులు మోసపోయామని తెలుసుకుని కాళేశ్వర సీడ్స్ బయోకంపెనీ వారిని సంప్రదిస్తే ఫోన్ స్విచ్ ఆఫ్ చేసుకున్నారని రైతులు తెలుపుతున్నారు. అయితే ఈసంవత్సరం వ్యవసాయం ఆదిలోనే హంసపాదులా ఉంది. మొదటి నుండే విత్తన దశ నుండి రైతులకు కష్టాలు మొదలయ్యాయి విత్తన దశలో ఎక్కువగా వర్షాలు పడటంతో విత్తనాలు మునిగిపోయి రైతులు తీవ్రంగా నష్ట పోయారు. తెలుగుళ్ళ ఎక్కువగా వచ్చాయి ఇక పూద దశకు చేరుకునే సరికి ఎర్ర నల్లి, పూతలో పురుగు రావడంతో రైతులు ఆంధోళన చెందారు. ఏది పని చేస్తుందని తెలిస్తే ఆమందులను తోటలో కొట్టారు. అదే అదనుగా బావించిన కాళేశ్వర సీడ్స్ వరంగల్‌కు చెందిన బయో కంపెనీలకు చెందిన వారు ఎటువంటి బిల్లులు ఇవ్వకుండా నేరుగా రైతులను కలిసి మాకంపెనీ మందులు రైతులు వాడుతున్నారు అని చెప్పారు తోటల్లో అన్ని రకాల చీడపీడలు పోతాయని తోటలు మళ్ళీ కొత్తగా చిగురులు వస్తాయని నమ్మబలికి రైతులను కలిసి వారికి అంటగట్టారు. వారు చెప్పింది నిజమని నమ్మిన రైతులు రాజుపేట, వాగూడెం, పాలాయిగూడెం, చుంచుపల్లి, మల్లూరు, మంగపేట, కమలాపురం గ్రామాలకు చెందిన రైతులకు వచ్చి కలిసి గ్రామ శివారులో వారి వాహనాలను ఆపి రైతులకు మందులు ఇచ్చి డబ్బులు వసూళ్ళు చేశారు. కాళేశ్వర ం సీడ్స్ కంపెనీ వారు స్థానికంగా ఒక రైతులను ఎంచుకుని అతని చేత మిగతా రైతులకు చెప్పించడంతో కేవలం మంగపేట మండలంలోని వారం రోజుల్లో సుమారు 20లక్షల వరకు మందులు రైతులకు అంటగట్టారని ఆమందులు మిరప తోటల్లో వాడిన తోటలు మాడి పోవడం, ఎర్రగా రంగు మారడం, ఆకు రాలి పోవడం, గజ్జి ముడుతలు రావడంతో రైతులు ఆంధోళన చెందారు. ఈమందు వాడిన 10రోజుల వరకు వేరే మందు వాడవద్దని ఆవిధంగా అయితేనే మాకంపెనీ మందులు ఇస్తామని నమ్మబలకడంతో రైతులు నమ్మారు. వారం రోజులకే 20కింటాళ్ళ దిగుబడి వచ్చే తోటలు ఖిలాడి మందు వాడిన తర్వాత 5క్వింటాళ్ళు కూడా రావని రైతులు పేర్కొంటున్నారు. గతంలోనే వ్యవసాయ అధికారులు బిల్లు లేకుండా మందులు తీసుకోవద్దని హెచ్చరిస్తున్నా రైతులు దానిని పట్టించు కోకుండా ఎవరు మందులు తీసుకుని వస్తే వారి మాయ మాటలు విని రైతులు మోసపోతున్నారు. కేవలం ఇది ఒకటి మాత్రమే ఇంకా కొన్ని కంపెనీల మందులు వాడి నష్ట పోయిన రైతులు కోకొళ్ళలుగా ఉన్నారు. రోజుకో కంపెనీలు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తూ రైతులను మోసం చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సంబందిత అధికారులు వీటిపై దృష్టి సారించాలని కోరుతున్నారు. ఇదే విధంగా అమాయక రైతులను మోసం చేసిన వారిపై క్రిమినల్ కేసులు పెట్టాలని రైతులు కోరుతున్నారు.

## ఘనంగా సావిత్రిబాయి పూలే వర్ధంతి



**తొర్రూరు,మర్చి 10,ప్రభాతవార్త:** మండల విద్యాశాఖ,ఉపాధ్యాయ సంఘల సమన్వయ కమిటి ఆధ్వర ్యంయలో ఆదివారం ఘనంగా సావిత్రిబాయి పూలే వర్ధంతి నిర్వహించారు.డివిజన్ కేంద్రంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయం వద్ద సావిత్రిబాయి పూలే విగ్రహానికి తొర్రూరు మండల విద్యాశాఖ అధికారి బుచ్చయ్య పాల్గొని పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కులమత భేదాలకు అతీతంగా మొట్టమొదటగా బాలికల పాఠశాలను ప్రారంభించి కుల వ్యవస్థకు, పితృస్వామ్యానికి వ్యతిరేకంగా, శూద్రుల, అస్పృశ్యుల,మహిళల సకల హక్కుల కోసం పోరాటం చేయటం తమ సామాజిక బాధ్యతగా భావించి సంప్రదాయలను, ఆధిపత్యవర్గాలను ధిక్కరించి భారతదేశపు మొట్టమొదటి ఉపాధ్యాయురాలుగా పాఠశాలలు ప్రారంభించి,దళితుల,స్త్రీ ల విద్యా వ్యాప్తికి కృషి చేసిందని అన్నారు.వారి జీవితకాలంలో మొత్తం 52 పాఠశాలలు ప్రారంభించి ఆమె మానవ హక్కుల గురించి ఇతర సామాజిక సమస్యల గురించి స్త్రీలను చైతన్య పరచడానికి మహిళా సేవామండల్ అనే మహిళా సంఘన్ని కూడా స్థాపించింది.సావిత్రిబాయి పూలే పేరిట విశ్వ విద్యాలయంతో పాటు పలు సంస్థలు, వీధులు, విద్యా సంస్థలు,స్కాలర్ షిప్‌లు, వెలిగాయి. సావిత్రి బాయి పూలే జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకుంటున్నామని, తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల సంఘాల బాధ్యులు జి.విప్లవ్ రెడ్డి,కొలుపుల శ్రీనివాస్,కిషన్ నాయక్, బిక్షపతి, చంద్రమౌళి, దర్గయ్య, సురేందర్, అరుణ్ కుమార్, రమేష్, ముత్తిలింగం, యాకుబ్, నరేందర్, నాగరాజు, ఉపేందర్ రెడ్డి,రాజ సుకన్య, జ్యోతి, మాధవి, యాకుబి, మల్లేశం, విమల, తదితరులు పాల్గొన్నారు.

# భరోసా ఇచ్చిన మాజీ ముఖ్యమంత్రి



**పోచమ్మ మైదాన్, మార్చి 10, ప్రభాతవార్త :** గ్రేటర్ వరంగల్ మొదటి మేయర్, తూర్పు మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ఆధ్వర్యంలో ఆదివారం గ్రేటర్ వరంగల్ డిప్యూటీ మేయర్, తూర్పు కార్పొరేటర్లు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావును నందినగర్‌లోని తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కేసిఆర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజానీకం మనతోనే ఉన్నారని, పార్టీ నుంచి పోయే వారిని పోనియండి, ఈ సమయంలో పార్టీలో నిలబడి వారికే భవిష్యత్ ఉంటుందని, ఎవరూ అధైర్యపడవద్దని ఎన్నికల్లో గెలుప ఓటములు సహజమని, రెట్టింపు ఉత్సాహంతో తిరిగి మళ్లీ ప్రజల ఆశీర్వాదం పొంది బంగారు తెలంగాణను నిర్మించుకుందామని అన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ కార్యకర్తలు అందరూ కష్టపడి పని చేయాలని, అన్ని జిల్లాలకు వస్తానని, పార్టీని ప్రతిష్టంగా నిర్మాణం చేసుకుందామని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ రిజ్వానా షమీమ్ మసూద్, కార్పొరేటర్లు మరుపల్లి రవి, పల్లం పద్మరవి, సిద్దం రాజు బోగి సువర్ణ సురేష్‌లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు రాణి రుద్రమ, సమ్మక్క సారక్కలను స్ఫూర్తిగా తీసుకోవాలి

అన్నిరంగాల్లో మహారాణులుగా ఎదగాలి
చట్టాల పై అవగాహన పెంపొందించుకోవాలి
మహిళలు నాయకత్వ లక్షణాలను పెంచుకోవాలి
పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. దనసరి అనసూయ (సీతక్క)






**ములుగు, మార్చి 10, ప్రభాతవార్త :** ప్రస్తుత పోటీ ప్రపంచంలో మహిళలు రాణి రుద్రమ దేవిని, సమ్మక్క సారక్కలను స్ఫూర్తిగా తీసుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖా మంత్రి డా. దనసరి అనసూయ (సీతక్క) అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని ములుగు జిల్లా కేంద్రంలో తన తండ్రి స్మారకార్థం ఏర్పాటు చేసిన సర్వర్ చారిటబుల్ ట్రస్టు వ్యవస్థాపక అధ్యక్షురాలు తస్లీమా మహ్మద్ ఆధ్వర్యంలో ములుగు జిల్లాలోని మహిళల అభ్యున్నతికి, మహిళల సాధికారిత, స్వయం సహాయక సంఘాలకు చట్టాలపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. మంత్రి సీతక్క మొదట జ్యోతి ప్రజ్వలన చేసి, కేక్ కట్ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమం అమెరికాలోని ఎన్నారైల సహకారంతో మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించినట్లు నిర్వాహకురాలు తస్లీమా తెలిపారు. ఈ సందర్భంగా మహిళలకు, విద్యార్థినీలకు శాలువా, సర్టిఫికెట్, మెమొంటో అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మంత్రి సీతక్క మాట్లాడుతూ మహిళలు ఇలానే జీవించాలనే ఫార్ములా ఏమి లేదని, తన కోసం తన కుటుంబం కోసం ఆడవాళ్లు తీసుకునే నిర్ణయాలను గౌరవించాలని, మహిళలకు తన శక్తి సామార్థ్యాలెంటో మహిళలకు తెలుసునని, సమ భావనతోనే మహిళా సాధికారిత సాధ్యం అవుతుందని, ఏ రంగాల్లో నైనా మహిళలు మహారాణులుగా ఎదుగుతున్నారని అన్నారు. విశిష్ట అతిథిగా విచ్చేసిన ఎవరెస్టు అధిరోహించిన మాలావత్ పూర్ణ మాట్లాడుతూ మహిళలు తాము ఒదుగుతూ, ఆప్యాయత అనురాగాలు పంచుతూ, కుటుంబ బాధ్యతల భారాన్ని మోస్తు అందరికీ మహిళలు ఆదర్శంగా నిలుస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా గోల్కొండ బుచ్చన ఆధ్వర్యంలో కళాకారులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు. మిమిక్రీ కళాకారుడు ఉపేందర్ ప్రదర్శ ఇవ్వగా ములుగులో బిట్స్, మైనార్టీ స్కూల్ విద్యార్థినీలు, జగ్గన్నపేట ఆశ్రమ పాఠశాల గిరిజన విద్యార్థులు, సెంట్ ఆంటోని స్కూలు విద్యార్థులు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ఇండిపెండెంట్ జర్నలిస్టు తులసీ చంద్, ప్రీతి దయాల్, నిహారిక రెడ్డి, జ్యోతి, వసుద, ములుగు మహిళా జర్నలిస్టు పెండ్యాల ఇందిరాదేవి, సుమారు ఐదువేల మంది మహిళలు పాల్గొన్నారు.

## అంబులెన్స్‌లో మహిళ ప్రసవం



**ఆత్మకూరు,మర్చి ప్రభాతవార్త:** శాయంపేట మండలంకు చెందిన చిల్ల నాగాంజలి ఆదివారం ఉదయం పురిటి నొప్పులు రావడంతో 108కి ఫోన్‌లో సమాచారం అందించారం. దింతో సమాచారం అందుకున్న ఆత్మకూరు మండల అంబులెన్స్ సిబ్బంది గర్భిని మహిళలను ఎంజీఎం అసుపత్రిక తరలిస్తుండగా మార్గ మంద్యలో మగ బిడ్డకు జన్మనించినట్లు తల్లి బిడ్డ క్షేమంగా ఉన్నారని ఎంజీఎంకు తరలిచినట్లు అంబులెన్స్ సిబ్బంది రమేష్ తెలిపారు.

వరంగల్ వార్త

# విద్యారంగ బలోపేతానికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి

**ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 10 ప్రభాతవార్త :** గత బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో రాష్ట్ర విద్యారంగం ప్రభుత్వ నిరాధారణకు గురై పూర్తి సంక్షోభంలో కూరుకపోయిందని, కొత్తగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగ బలోపేతానికి చర్యలు తీసుకుని విద్యారంగ అభివృద్ధికి చొరవ చూపాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని వామపక్ష విద్యార్థిసంఘాల నాయకులు ఆదివారం కేయూలో అందచేయడం జరిగింది. యూనివర్శిటీలలో ఖాళీగా ఉన్న టీచింగ్, నాన్‌టీచింగ్ పోస్టులను రెగ్యులర్ ప్రాతిపదికన భర్తీచేయాలి. రాష్ట్రంలోని ఒక్కొక్క యూనివర్శిటీకి వేయికోట్ల రూపాయలు కేటాయించి నాణ్యమైనపరిశోధనలకు, అభివృద్ధికి సహకరించాలని కోరారు. కార్యక్రమంలో వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు వెంకటరెడ్డి, బి.నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.



# మహిళలకు విద్యకు దారిదీపం సావిత్రిబాయి పూలే

**- ఆచార్య కూరపాటి వెంకటనారాయణ**

**ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 10 ప్రభాతవార్త :** మహాత్మా జ్యోతిరావుపూలే మార్గదర్శనంలో సావిత్రిబాయి చేపట్టిన కార్యక్రమాలు ఈనాటికి ఆచరణీయమేనని రాష్ట్ర ఉద్యమకారుల కమిటీ చైర్మన్ ఆచార్య కూరపాటి వెంకటనారాయణ కొనియాడారు. ఆదివారం పూలే ఆశయ సాధన సమితి ఆధ్వర్యంలో కాకతీయ విశ్వవిద్యాలయం దూరవిద్య కేంద్రంలో చదువుల తల్లి సావిత్రిబాయి పూలే 127వ వర్ధంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆచార్య కూరపాటి వెంకట్‌నారాయణ ముందుగా విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ సమాజంలోని అట్టడుగు వర్గాల స్త్రీలకు విద్యను అందించేందుకు ఎన్నో అవమానాలు, కష్టాలు విమర్శలు దాడులు ఎదుర్కొని ఉక్కు సంకల్పంతో తన కర్తవ్యాన్ని నిర్వర్తించిన ధీశాలి సావిత్రిబాయి పూలే అన్నారు. పూలే ఆశయ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ సంగని మల్లేశ్వర్ మాట్లాడుతూ సమాజంలో వివక్షత రూపుమాపి అందరికి విద్య అందిన



రోజు మనం ఆమెకు ఇచ్చే నిజమైన నివాళి అవుతుందని అభిప్రాయం వ్యక్తంచేశారు. కార్యక్రమంలో ఆచార్య వడ్డే రవీందర్, ఆచార్య ఎం.సారంగపాణి, డాక్టర్ గజ్జల మల్లేశం, డాక్టర్ ఎం.సదాలక్ష్మి, డాక్టర్ దేవోజినాయక్, కుమార్, శ్యాం తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులపై దాడులపట్ల ఖండన

**- ఆందోళనచేసిన జర్నలిస్టులు - దాడివిషయమై స్పందించని మంత్రి**

**- జిల్లా వ్యాప్తంగా ఆందోళనలకు జర్నలిస్టు సంఘాల పిలుపు**

**కలెక్టరేట్, మార్చి 10 ప్రభాతవార్త :** వరంగల్ నగరంలో మంత్రులు పొంగులేటి, సీతక్క, కొండాసురేఖ కార్యక్రమంలో జర్నలిస్టులకు తీవ్ర అవమానం జరిగింది. ఆదివారం పలు శంకుస్థాపన, ప్రారంభోత్సవ కార్యక్రమాల కవరేజికి వెళ్లిన జర్నలిస్టులను వరంగల్ ఈస్ట్‌జోన్ డీసీపీ దుర్భాషలాడుతూ నెట్టివేశారు. తాము కవరేజికి వచ్చామని చెప్పినా వినకుండా జర్నలిస్టులపై దాడికి దిగడాన్ని జర్నలిస్టులు ముక్తకంఠంతో ఖండించారు. మంత్రుల సాక్షిగా జరిగినా ఈ ఘటనపై వారు స్పందించకపోగా మంత్రి కొండా సురేఖ జర్నలిస్టులు సంయమనం పాటించాలంటూ చెప్పడం వారి నిర్లక్ష్యానికి నిదర్శనంగా కనిపించింది. గతంలో కూడా డీసీపీ బారి జర్నలిస్టులపట్ల అవమానకరంగా వ్యవహరించడం తనకు రాజకీయంగా సపోర్ట్ ఉందని తనను ఎవరూ ఏమీ చేయలేరంటూ చెప్పుకుంటున్నారు. విధినిర్వహణలో ఉన్న ప్రభుత్వ ఉద్యోగులకు విధులకు భంగం కలిగిస్తే ఎలాంటి చట్టాలు వర్తిస్తాయో అవే చట్టాలు విధుల్లో ఉన్న జర్నలిస్టులకు కూడా వర్తింపచేయాలని డిమాండ్‌చేస్తూ ఐజేయు వరంగల్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రామ్‌చందర్, దుర్గాప్రసాద్, నేషనల్ కౌన్సిల్ సభ్యులు మిద్దెల



రంగనాథ్, సంగోజు రవి డిమాండ్‌చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి జర్నలిస్టుల విషయంలో చాలా హుందాగా వ్యవహరిస్తుండగా కొందరు మంత్రులు మాత్రం చాలా అవమానకరంగా వ్యవహరిస్తూ పోలీసులు, పార్టీ కార్యకర్తలతో జర్నలిస్టులపై దాడులకు ఉసిగొల్పడం ఎంతవరకు సమంజసమని వారు ప్రశ్నిస్తున్నారు. సోమవారం లోగా మంత్రి సురేఖ స్వయంగా డీసీపీ బారీపై చర్యలు తీసుకోవాలని తేనిపక్షంలో తమ ఆందోళనలు రాష్ట్రవ్యాప్తంగా చేఇస జరిగిన సంఘటన సీఎం దృష్టికి తీసుకెళ్లుతామని తెలిపారు. ఈ సంఘటనపై జర్నలిస్టు సంఘాలన్నీ ఒక్కతాటిపైకి వచ్చి సోమవారం వరంగల్ సీపీ అంబర్‌కిషోర్‌ఝూను కలిసి మెమోరాండం ఇచ్చే కార్యక్రమానికి హాజరుకావాలని కోరారు.

# సామాజిక విప్లవ చైతన్య దీపిక

**- రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నేదునూరి జ్యోతి**

**ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 10 ప్రభాతవార్త :** దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 77సంవత్సరాలు గడిచినప్పటికి మహిళకు సమాన పనికి సమాన వేతనం రాజకీయరంగంలో వ్యాపారరంగంలో చట్టసభలలో మహిళా జనాభా ఆధారితంగా 50శాతం రిజర్వేషన్లు అందాల్సి ఉండగా కేవలం 10శాతం రిజర్వేషన్లు కల్పించి పాలకులు మహిళలను ఆదుకున్నట్లుగా ఫోజులు కొడుతున్నారని నేదునూరి జ్యోతి తీవ్రంగా విమర్శించారు. ఆదివారం కేయూలోని సావిత్రిబాయి పూలే 191వ వర్ధంతిని సావిత్రిబాయి పూలే విగ్రహానికి పూలమాలలు సమర్పించి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జ్యోతి మాట్లాడుతూ వెలుగుతున్న భారతదేశం కుములుతున్న భారతదేశంగా ఏర్పడిపోయిందని ఆవేదన వ్యక్తంచేశారు. కార్యక్రమంలో బచ్చుల స్వప్న, లక్ష్మి,శ్రీలత, గూడెపు భార్గవి, సీతాలక్ష్మి, బొంత సాంబలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



# కేయూ భూములు కాపాడాలి

**ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 10 ప్రభాతవార్త :** కేయూ భుములను కబ్జాలు చేసిన భూ ఆక్రమణ దారులపై తక్షణమే చర్యలు తీసుకుని యూనివర్శిటీ భుములను కాపాడాలని యూనివర్శిటీకి చెందిన సుమారు 652ఎకరాల విస్తీర్ణానికి సంబంధించి బౌండరీస్ ఫిక్స్ చేసిన తరువాతనే ప్రహరీగోడలను నిర్మించాలని కేయూలో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలకు విచ్చేసిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి గిరిజన శక్తి స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజునాయక్, గుగులోతు రిప్రజెంటేసన్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీజీబీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడ రంజిత్‌కుమార్, కేయూ ఎన్ఎస్‌యుఐ అధ్యక్షులు మహ్మద్ పాషా, బీఎస్ఎఫ్ వరంగల్ జిల్లా అధ్యక్షులు కొడెపాక రాజేందర్, పరిశోధక విద్యార్థులు పాల్గొన్నారు.



# కేయూలో ఘనంగా సావిత్రిబాయి పూలే వర్ధంతి



**ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 10 ప్రభాతవార్త :** దేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిభాయిపూలే అని విశ్వవిద్యాలయ బీసీ సెల్ సంచాలకులు డాక్టర్ ఆకుతోట శ్రీనివాసులు అధ్యక్షతన నిర్వహించిన సావిత్రిబాయి పూలే 127వ వర్ధంతి సందర్భంగా విచ్చేసిన విశ్రాంత ఆచార్యులు కె.మురళీ మనోహర్ ముఖ్య అతిథిగా విచ్చేసి దూర విద్యకేంద్ర ప్రాంగణంలో ఉన్న పూలే దంపతుల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా బోధనా బోధనేతర ఉద్యోగుల, పరిశోధకులు, విద్యార్థులతో మాట్లాడారు. గొప్పసంఘ సంస్కర్త, సామాజికసేవకరాలు అని కొనియాడారు. కార్యక్రమంలో దూరవిద్యకేంద్ర సంచాలకులు ఆచార్య వి.రామచంద్రం, హాస్టల్ డైరెక్టర్ పి.శ్రీనివాసరావుతోపాటు పలువురు బోధనా బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# నాగుర్ల వెంకన్నకు జన్మదిన శుభాకాంక్షలు




**నడికూడ,ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకన్న జన్మదినం సందర్భంగా పలువురు శుభాకాంక్షలు తెలిపారు. నడికూడ మండల కేంద్రానికి చెందిన నాగుర్ల యువసేనా నాయకుడు, ఆరె కుల సంక్షేమ సంఘం నడికూడ మండల అద్యక్షుడు లోకటి నగేష్ హన్మకొండలోని ఆయన నివాసంలో పుష్ప గుచ్ఛం ఇచ్చి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# రైస్‌మిల్లు యజమానిపై కేసు నమోదు

**కలెక్టరేట్, మార్చి 10 ప్రభాతవార్త :** ప్రభుత్వం ఖరీఫ్ సీజన్‌లో ధాన్యాన్ని సేకరించి రైస్‌మిల్లర్ వారికి అప్పజెప్పగా నిబంధనలు ఉల్లంఘించినందుకు రైస్‌మిల్ యజమానిపై కేసునమోదు చేయడం జరిగింది. వివరాలు ఇలా ఉన్నాయి.. ఈసంవత్సరంలో ఖరీఫ్ సీజన్‌లో ప్రభుత్వం పల్లారుగూడ గ్రామంలోని శ్రీ మహాలక్ష్మి బిన్నిరైస్‌మిల్ వారికి 1534.360ఎంటీఎస్ వరిధాన్యాన్ని ఇచ్చి తిరిగి ప్రభుత్వానికి 1028.021ఎంటీఎస్ బియ్యాన్ని ఇవ్వాలని చెప్పగా అట్టి రైస్‌మిల్ యజమాని కలకొండ యాకామ్రాచారి ప్రభుత్వానికి కేవలం 543.905ఎంటీఎస్ బియ్యాన్ని మాత్రమే ఇచ్చి మిగతా ఇవ్వాల్సిన 722.562ధాన్యాన్ని దారిమళ్లించి తన సొంతంగా అమ్ముకుని 2కోట్ల 34లోల 73వేల 935రూపాయలు అక్రమానికి పాల్పడినట్లు పౌరసఫరాల శాఖ ఫిర్యాదు ఇవ్వగా యజమానిపై కేసునమోదు చేసినట్లు సంగెం ఎస్ఐ నరేష్ తెలిపారు.

జనగామ వార్త



# మొదటి చదువుల తల్లి సావిత్రిబాయి పూలే

రఘునాథపల్లి, మార్చి10 (ప్రభాతవార్త : అఖండ భారతంలో మొదటి చదువుల తల్లి సావిత్రిబాయిపూలే అని తాజా మాజీ సర్పంచ్ కొయ్యడ మల్లేశ్ అన్నారు. మండలకేంద్రంలోని ఏఎస్ఆర్ గార్డెన్‌లో ఆదివారం చదువుల తల్లి సావిత్రిబాయి పూలే 127వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమవేశంలో ఆయన మాట్లాడుతూ సావిత్రిబాయిపూలే గొప్ప సంఘ సంస్కర్త, ఉపాధ్యాయురాలు, రచయిత్రి, నిమ్నవర్గాల అభ్యున్నతికి కృషిచేశారని తెలిపారు. విద్య ద్వారానే స్త్రీకి విముక్తి కలుగుతుందని భావించి తన భర్త జ్యోతిరావుపూలే సహకారంతో 1848లో జనవరి 1న పూణేలో మొట్టమొదటిగా బాలికల పాఠశాలను ప్రారంభించిన గొప్ప మానవతామూర్తి అని కొనియాడారు. కార్యక్రమం అనంతరం జనగామ జిల్లాకు సంబంధించిన స్టూడెంట్ మేనేజ్మెంట్ హాస్టల్ పూర్వ విద్యార్థులు అపూర్వ ఆత్మీయ సమ్మేళనం జరిగింది. కార్యక్రమంలో జేరిపోతుల సుధాకర్, రడపాక ఆడాం, కోతివిజయ్, గద్దల కిషోర్, కంతి సిద్దిరాములు, జేరిపోతుల రాజశేఖర్, పొడ మల్లేశ్, ముసిపట్ల నరేందర్, కత్తి మొగిలి, కేశవకృష్ణ, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.



## నేడు మున్నూరుకాపుసంఘం రౌండ్‌టేబుల్ సమావేశం

జనగామ టౌన్, మార్చి10 (ప్రభాతవార్త : నేడు (సోమవారం) జనగామ జిల్లా మున్నూరు కాపుసంఘం ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం జరుగునని మున్నూరుకాపు సంఘం జనగామ జిల్లా అధ్యక్షులు పోగుల సారంగపాణి ఆదివారం ఒక ప్రకటనలో తెలియచేశారు. ఈ కార్యక్రమానికి మున్నూరుకాపుసంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొండ దేవయ్య పటేల్, ఎండిఎఫ్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు ఎర్రరవికుమార్ పటేల్, రాష్ట్ర యువత అధ్యక్షులు బండి సంజీవ్‌పటేల్ పాల్గొంటారని, జనగామ జిల్లా మున్నూరు కాపు బాంధవ్యులు కమిటీ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొని పైనాన్స్ కార్పోరేషన్ సాధించుకోవాలని కోరారు.

## హ్యాండ్‌బాల్ క్రీడల్లో బంగారుపతకం సాధించిన క్రీడాకారుడు

రఘునాథపల్లి, మార్చి10 (ప్రభాతవార్త : మండలంలోని కోమల్ల గ్రామానికిచెందిన తాటికొండ వేణు హ్యాండ్‌బాల్ క్రీడల్లో ప్రతిభ కనబరిచి బంగారుపతకం సాధించాడు. వరంగల్ జిల్లాలోని పైడిపల్లిలో ఈనెల 8, 9, 10న జై జవాన్ జైకిసాన్ ఆధ్వర్యంలో నిర్వహించిన తెలంగాణ స్టేట్ లెవల్ జూనియర్ బాయ్స్ 2024జిల్లాస్థాయి హ్యాండ్‌బాల్ క్రీడల్లో వరంగల్ టీం తరుపున పాల్గొని ప్రతిభ కనబరిచి టీంతో కలిసి గోల్డ్‌మెడల్ సాధించాడు. ఈసందర్భంగా గ్రామస్తులు, నాయకులు క్రీడాకారుడు వేణును అభినందించారు.



## ఆలీంపూర్‌లో నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

బచ్చన్నపేట, మార్చి10 (ప్రభాతవార్త : మండలంలోని ఆలీంపూర్ సబ్‌స్టేషన్ పరిధిలోగల ఆలీంపూర్, వీఎస్ఆర్‌నగర్, దుర్గమ్మగుడి ప్రాంతంలో విద్యుత్‌సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని బచ్చన్నపేట ఎఈ రాజ్‌కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆలీంపూర్ సబ్‌స్టేషన్‌లో లోడు అనుకూలంగా మరో 5.0ఎంవిఎం ట్రాన్స్ ఫార్మర్ల ఏర్పాటు చేస్తున్నందున ఉదయం 9గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందన్నారు. ఇందుకుగాను రైతులు, ప్రజలు సహకారం అందించాలని కోరారు.

## పేద విద్యార్థి చదువుకు ఆర్థికసాయం అందించిన కడియం కావ్య

జనగామ(చిల్పూర్), మార్చి10 (ప్రభాతవార్త : చిల్పూర్ మండలం రాజవరం గ్రామానికిచెందిన ఒక దళిత యువతికి కడియం ఫౌండేషన్ ఆర్థిక సాయం చేసి ఆదుకుంది. ఇంటర్మీడియట్ ఫీజు చెల్లించేందుకు ఆర్థికస్తోమత లేని దయనీయ స్థితిలో ఉన్న రాజవరం గ్రామానికి చెందిన ఎడ్ల ప్రవల్లిక కుటుంబానికి కడియం ఫౌండేషన్ చైర్పర్సన్ డాక్టర్ కడియం కావ్యను మర్యాదపూర్వకంగా కలువడంతో కుటుంబ సభ్యులకు చదువునిమిత్తం యువతి కష్టపడకూడదనే భావనతో డాక్టర్ కావ్యగారు.10వేలు ఆర్థికసాయం అందచేశారు. అదేవిధంగా యువతి ఇంటర్ పూర్తిచేసేందుకు కడియం ఫౌండేషన్ సహకరిస్తుందని కావ్య ఈసందర్భంగా తెలియచేశారు.



## అనారోగ్యంతో వృద్ధురాలు మృతి

రఘునాథపల్లి, మార్చి10 (ప్రభాతవార్త : మండలంలోని ఖిలాషాపురంలో నక్కమల్లమ్మ అనారోగ్యంతో ఆదివారం మృతిచెందింది. విషయం తెలుసుకున్న ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయసంఘం రాష్ట్ర అధ్యక్షుడు శాగ కైలాసం వృద్ధురాలు మల్లమ్మ భౌతికకాయం సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మల్లమ్మ కుటుంబం హైదరాబాద్‌లో అనాథ ఆశ్రమాలు నెలకొల్పి ఎందరో అనాథలను అక్కున చేర్చుకుని పలువురికి ఆదర్శంగా నిలిచారన్నారు. ఆమె మృతి బాధాకరమని అన్నారు. పరామర్శించిన వారిలో అంబేద్కర్ యువజన సంఘం నాయకులు కొడిదేటి శంకర్, శాగ వెంకటేశ్, నక్క సురేష్, గంధమల్ల మహేందర్, నర్సింగం, కన్నారం లక్ష్మీనారాయణ, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



## సోలార్ విద్యుత్‌లైట్‌ల ప్రారంభం

కురవి,మార్చి10,(ప్రభాతవార్త



మండలంలోని గుండ్రాతిమడుగు గ్రామంలో మాజీ సిఎం ఎస్‌డిఎఫ్ నిధుల నుండి రూ. 5లక్షలతో సోలార్ విద్యుత్‌లైట్‌లను స్థానిక జెడ్పిటిసి బండి వెంకట్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో అన్నివర్గాల ప్రజలకు మేలు జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జంగిలి హరిప్రసాద్, నాయకులు బండి అనిల్‌రెడ్డి, అజయ్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, మైసయ్య, వెంకన్న, ఉపేందర్, రాజు, ఉపేందర్, మల్లేష్, సందీప్, నాగేష్, కార్తీక్, సాదిక్, అక్షయ్, వీరబాబు, చేతన్, అఖిల్, కోటి, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సోడా యూనియన్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

మహబూబాబాద్ నెహ్రూసెంటర్,మార్చి10,(ప్రభాతవార్త : సోడా యూనియన్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కుమ్మరికుంట్ల నాగన్న అన్నారు. ఆదివారం సంఘం జిల్లా అధ్యక్షుడు వరిపెల్లి శ్రీనివాస్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సోడా కార్మికులు అనేక సంవత్సరాలుగా అడ్డాలేక రోడ్లపై తిరుగుతూ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ప్రభుత్వం వెంటనే వారికి అడ్డా ఏర్పాటు చేయాలని అదేవిధంగా లేబర్‌కార్డు ఇచ్చి 50సంవత్సరాలు దాటిన కార్మికునికి వృద్ధాప్య పెంచన్ అందజేయాలన్నారు. కార్మికులకు ఇన్సూరెన్స్ సౌకర్యం ప్రభుత్వమే కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో అఫ్జల్‌పాషా, ముత్తయ్య, మైవెల్లి, శ్రీను, శోభ నారాయణ, వీరస్వామి, ఉపేందర్, వేణు, వెంకన్న, సురేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌పార్టీ 26గ్రామ కమిటీల అధ్యక్షుల ప్రకటన

బచ్చన్నపేట, మార్చి10 (ప్రభాతవార్త : కాంగ్రెస్‌పార్టీ డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి బచ్చన్నపేట కాంగ్రెస్‌పార్టీ మండల ఇన్‌వార్జిగా లక్ష్మాపూర్ గ్రామానికి చెందిన నూకల బాల్‌రెడ్డితోపాటు 26గ్రామాల కమిటీల అధ్యక్షులను నియమిస్తు ఉత్తర్వులు జారీచేశారు. ఈసందర్భంగా గ్రామాల వారీగా అధ్యక్షుల వివరాలు ఇలా ఉన్నాయి. ఆలీంపూర్ గ్రామ కమిటీ అధ్యక్షులుగా పాకాల కర్ణాకర్, బచ్చన్నపేట-మహాత్మాచారి, బండనాగారం-ఇప్ప శ్రీధర్‌రెడినడ, బసిరెడ్డిపల్లి -బాలగోని కనకయ్య, బోనకొల్లూరు-బోదసు స్వామి, చిన్నరామన్‌చర్ల- నిమ్మకరుణాకర్‌రెడ్డి, దబ్బకుంటపల్లి-రొండ్ల శ్రీనివాస్‌రెడ్డి, గంగాపూర్-నర్సింహులు, గోపాల్‌నగర్-నగేష్, ఇటుకాలపల్లి- ఎన్.కిష్టయ్య, కట్కూరు-పుట్టనర్సింహులు, కేశిరెడ్డిపల్లి -బాల్నె రమేష్, కొడ్వటూరు-మల్లం శ్రీనివాస్, కొన్నె-సిద్దిరాములు, లక్ష్మాపూర్-ప్రవీన్, లింగంపల్లి-అన్నెబోయిన సత్తయ్య, మన్సాన్‌పల్లి-గజ్జి సత్తయ్య, నాగిరెడ్డిపల్లి-కుక్కల రాములు, నక్కవానిగూడెం- బోడపట్ల ఐలయ్య, నారాయణపూర్- పరిది శ్రీనివాస్, పడమటికేశ్వాపూర్- చల్లా సంతోష్‌రెడ్డి, పోచన్నపేట-అక్కిరెడ్డి శ్రీధర్, రాంచంద్రాపూర్-నర్మెట అంజనేయులు, సాల్వాపూర్-బత్తిని వెంకటేశ్, తమ్మడపల్లి-శ్రీనివాస్‌రెడ్డి, వీఎస్ఆర్‌నగర్-వంగ సురేందర్‌రెడ్డి లను నియమించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి విజయమే లక్ష్యంగా కృషిచేస్తామని తెలిపారు.

## పోరాటాల ద్వారానే సావిత్రిబాయిపూలే ఆశయాలు సాధ్యం

మహబూబాబాద్,మార్చి10,(ప్రభాతవార్త




పోరాటాల ద్వారానే సావిత్రిబాయిపూలే ఆశయాలు సాధ్యమవుతాయని భగత్‌సింగ్ స్టడీ సర్కిల్ ప్రధాన కార్యదర్శి జి.శ్రీనివాస్, తండా సదానందం, పిఒడబ్ల్యు జిల్లా కోశాధికారి సామ రజితలు అన్నారు. ఆదివారం సావిత్రిబాయి పూలే 127వ వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పిఒడబ్ల్యు పట్టణ అధ్యక్షురాలు మంద పద్మ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సభలో వారు మాట్లాడుతూ అంతరాలు లేని సమాజ సంక్షేమమే లక్ష్యంగా సమసమాజ స్థాపన కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన ఆదర్శమూర్తి సావిత్రిబాయిపూలే అని కొనియాడారు. ఆమె స్ఫూర్తితో ప్రతి ఒక్కరు ఉద్యమించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా సంఘాల నాయకులు టి.లక్ష్మయ్య, పి.కోటేష్, సామ పాపయ్య, ఎం.డి కవిత, కళ్యాణి, అనిత, సునిత, కళ్యాణి, ఉమా, పద్మ, యాకుబి తదితరులు పాల్గొన్నారు.

# పొదుపులతోనే ఆర్థికాభివృద్ధి సాధ్యం

నర్సంపేట, మార్చి 10, (ప్రభాతవార్త)

చిన్న చిన్న మొత్తాల్లో పొదుపులను అభివృద్ధి చేసుకుంటేనే కుటుంబాల ఆర్థికాభివృద్ధి సాధ్యపడుతుందని సమితి అధ్యక్షులు ఎండి సాధిక్‌పాషా అన్నారు. ఆదివారం బ్లాక్ ఆఫీస్ రోడ్డు (కోర్టు వెనుక) 19వ వార్డు సమీపంలో బ్లాక్ ఆఫీస్ రోడ్డు పురుషుల పొదుపు సంఘం అధ్యక్షులు సమితి ఆదేశ్వాల మేరకు కక్కెర్ల రమేష్ అధ్యక్షతన 12వ వార్షిక మహాసభ ఏర్పాటు చేయగా సంఘాల అభివృద్ధి రూపకర్తల చిత్రపటానికి పూలు టెంకాయలు సమర్పించి సహకార పాటతో ఒక నిమిషం మౌనం పాటించారు. ఈ సందర్భంగా వారు



మాట్లాడుతూ సంఘ నియమ నిబంధనలను పాటిస్తూ ప్రతి ఒక్కరు సంఘ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ప్రస్తుతం 450 సభ్యులతో కొనసాగుతూ సొంత భూమిని కొనుగోలు చేసి సొంత భవన ఏర్పాటుకు ముందుకు సాగడం ఆనందదాయకమన్నారు. సమితి ఉపాధ్యక్షులు ఏ.రమేష్, ఇతర సంఘాల అధ్యక్షులు బొమ్మెర శ్రీనివాస్, చలనకంటి కొమురయ్య, ఎం. శ్రీనివాస్, ఆర్.యాదగిరి స్వామి, నాగుల్ మీర, ఎండి. రఫీ, సంఘ ఉపాధ్యక్షులు గొడిశాల గిరినాథ్, ఎదురబోయిన రామస్వామి, కలవచర్ల వాసుదేవాచారి, మహాదేవుని జటీష్, శేర్ల శ్రీనివాస్, పొదిలా రాంచందర్, వస్రం కృష్ణ, బోయిన మహేష్, ఎర్రబెల్లి రాజ్‌కుమార్, కందగట్ల సారంగపాణి, వస్రం ఎల్లస్వామి, గణకులు గోరంటల రమేష్, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## నర్సంపేట వార్త

నర్సంపేట
చెన్నారావుపేట
దుగ్గొండి
నెక్కొండ

## తండా హరికృష్ణ గౌడ్‌కు మోకుదెబ్బ ఆర్థిక సహాయం

నర్సంపేట, మార్చి 10, (ప్రభాతవార్త)



రాజుపేట మండలంలోని గ్రామానికి చెందిన కే.తండా హరికృష్ణగౌడ్ అనారోగ్యంతో మృతిచెందగా విషయం తెలుసుకున్న మోకుదెబ్బగౌడ కులానికి చెందిన వివిధ గ్రూపులలో దాతలు సహాయం కోరారు. దీనికి స్పందించిన గౌడ గీత కార్మికులు, ఉద్యోగస్తులు, వ్యాపారులు, ప్రజాప్రతినిధులు, బంధుమిత్రులు సహాయం చేశారు. దాతల ద్వారా సేకరించిన రూ.65000 హరికృష్ణగౌడ్ స్వగృహంలో ఆయన కుటుంబ సభ్యులకు అందజేశారు. ఇట్టి డబ్బులను హరికృష్ణగౌడ్ కూతుళ్లు స్వప్నికగౌడ్, కృతికగౌడ్‌ల పేర్లమీద ఫిక్స్‌డు డిపాజిట్ చేయడానికి నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో మోకుదెబ్బ రాష్ట్ర నాయకులు మద్దెల సాంబయ్యగౌడ్, ఉపాధ్యాయులు దూపటి కృష్ణమూర్తిగౌడ్, జగిత్యాల ఈవో పిఆర్‌డి తండాజగదీష్‌గౌడ్, కోతి వెంకన్నగౌడ్, గౌడ సంఘం అధ్యక్షులు గొల్లపల్లి సురేష్‌గౌడ్, కార్యదర్శి తడుక శ్రీనివాస్‌గౌడ్, వడ్లకొండ సతీష్‌గౌడ్, తండా అరవింద్‌గౌడ్, మాదారి శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసి కార్మికులకు 30శాతం ఫిట్‌మెంట్ ఇవ్వాలి

నర్సంపేట, మార్చి 10, (ప్రభాతవార్త)

ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా ఆర్టీసి ఉద్యోగులకు 30 శాతం ఫిట్మెంట్ ఇవ్వాలని టీఎస్ఆర్టీసీ, ఎన్ఎమ్‌యూ, ఎస్‌డబ్ల్యూఎఫ్, ఎస్ఎస్‌పిటీ, డిపో సెక్రటరీ ఒరుగంటి కొమ్మాలు డిమాండ్ చేశారు. కేవలం 5 శాతం ఫిట్మెంట్‌తోనే వేతన సవరణ చేయడం దారుణమన్నారు. ఇలా చేయడం కార్మికులకు అన్యాయం చేశారని ఆరోపించారు. గత పాలకులు కార్మిక సంఘాలను నిర్వీర్యం చేశారని ఎన్నో ఆశలతో గెలిపించుకున్న కాంగ్రెస్ పాలకులు సైతం మోసం చేయడం ఎంతవరకు సమాంజసమని ప్రశ్నించారు. కష్టపడి పనిచేస్తున్న కార్మికులను ఆదుకోవాల్సిన బాధ్యత లేదా అని నిలదీశారు. ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా జీతాలతో పాటు ఆర్టీసి కార్మికుల పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని ఒరుగంటి కొమ్మాలు డిమాండ్ చేశారు.

## మానవ హక్కుల సంఘం ప్రధాన కార్యదర్శిగా రమేష్

చెన్నారావుపేట, మార్చి 10, (ప్రభాతవార్త)



జాతీయ మానవ హక్కుల సంఘం జిల్లా ప్రధాన కార్యద ర్శిగా మండలంలోని జల్లి గ్రామానికి చెందిన సంగెం రమేష్ మరో సారి నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర అధ్యక్షులు మొగుళ్ల భద్రయ్య నియామకపు పత్రాన్ని రమేష్‌కు అందించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ తనకు రెండోసారి అవకాశం కల్పించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఇందుకు రాష్ట్ర కమిటికి తాను కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు.

## మృతుడి కుటుంబానికి స్నేహితుల ఆర్థిక సహాయం

నెక్కొండ, మార్చి 10, (ప్రభాతవార్త)



నెక్కొండ మండలంలోని అప్పలరావుపేట గ్రామానికి చెందిన మందపురి బిక్షపతి ఇటీవల ఆర్థిక సమస్యలతో ఆత్మహత్య చేసుకొని మృతిచెందారు. ఆదివారం బాధిత కుటుంబానికి బిక్షపతితో కలిసి చదువుకున్న 1992-93 సంవత్సరం 10వ తరగతి స్నేహితులు 50వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. వారి కుటుంబానికి మనోధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి, అంజన్‌రెడ్డి, రఘు, అన్వర్, పాషా, యాకుబ్‌రెడ్డి, మురళి, ఐలయ్య, కరుణాకర్, శ్రీనివాస్, భాస్కర్, రాజు, విజయ్, అప్పలరావుపేట గ్రామానికి చెందిన పలువురు స్నేహితులు తదితరులున్నారు.

## ఉత్సవ కమిటి చైర్మన్‌గా రమేష్‌నాయక్

చెన్నారావుపేట, మార్చి 10, (ప్రభాతవార్త)



నక్కలగుట్ట లక్ష్మీనర్సింహస్వామి జాతర ఉత్సవ కమిటీ నూతన చైర్మన్‌గా బానోతు రమేష్‌నాయక్‌ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు ఆదివారం గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కాంగ్రెస్ మండల అధ్యక్షులు భూక్య గోపాల్‌నాయక్ ఆధ్వర్యంలో గ్రామ ప్రజలు, భక్తులు బానోతు రమేష్‌ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు. మండల ఉమ్మడి ఎల్లాయిగూడెం పరిధిలోని పదహారుచింతల గ్రామ పంచాయతీ శివారులో ఉన్న నక్కగుట్ట వద్ద ప్రతి ఏటా హోలి పర్వదినాన్ని పురస్కరించుకొని మార్చి 25న జరుపుకునే లక్ష్మీనర్సింహ స్వామి జాతరని ఉమ్మడి ఎల్లయాగూడెం ప్రజలు, భక్తులు, పార్టీలకతీతంగా విచ్చేసి జాతరని విజయవంతం చేయాలని, బానోతు రమేష్‌నాయక్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి రమబాయ్, మైబుసింగ్‌రాథోడ్, గౌరవ అధ్యక్షులు బాణోతు ధన్‌సింగ్, ఎస్టీసెల్ మండల అధ్యక్షులు వీరన్ననాయక్, ఆయా గ్రామాల కాంగ్రెస్ అధ్యక్షులు నర్సు నాయక్, రాందాస్, శంకర్, వైస్ చైర్మన్ హరి, వీరసింగ్, జాను, హరి, భూక్య రవి, కిషన్, వస్‌రాం, సార్యా, తదితరులు పాల్గొన్నారు.

## సావిత్రిబాయి పూలేకి భారతరత్న అవార్డు ప్రకటించాలి

నర్సంపేట, మార్చి 10, (ప్రభాతవార్త)



నర్సంపేట ఎస్టీ బాలికల కళాశాల హాస్టల్‌లో ఏబీఎస్ఎఫ్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే 127 వర్ధంతి సందర్భంగా సావిత్రిబాయిపూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళ్లర్పించారు. అనంతరం ఏబీఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బొట్ల నరేష్ మాట్లాడుతూ భారతదేశంలో ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీ మహిళల చదువుల కోసం, సమాజంలో అసమానతలు తొలగించడం కోసం నిరంతరం పాటుపడిన మహిళ చైతన్య మూర్తి, సమాజంలో రుగ్మతలు రూపుమాపడానికి విశ్లేషణ కృషిచేసిన సామాజిక మహిళా ఉద్యమకారుని సావిత్రిబాయిపూలే అని అన్నారు. కావున కేంద్ర ప్రభుత్వం స్పందించి సావిత్రిబాయిపూలే జయంతి సందర్భంగా భారతరత్న అవార్డు ప్రకటించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు, నాయకురాల్లు పార్థు, రమేష్, ప్రవళిక, స్వప్న, రమ్యశ్రీ, గంగ రచన, మౌనిక, యూస్సీ తదితరులు పాల్గొన్నారు.

## ఖాదర్‌పేటలో సీసీ రోడ్డు పనులు ప్రారంభం

చెన్నారావుపేట, మార్చి 10, (ప్రభాతవార్త)

మండలంలోని ఖాదర్‌పేట గ్రామంలో ఆదివారం సీసీ రోడ్డు పనులు ప్రారంభమయ్యాయి. పనులను ముఖ్య అతిథిగా పాల్గొన్న కాంగ్రెస్ మండల అధ్యక్షులు భూక్యగోపాల్‌నాయక్ ప్రారంభించారు. ఈ మేరకు గ్రామంలో ఆదివారం మండల నాయకులు, గ్రామకాంగ్రెస్ నాయకులు, ఎమ్మెల్యే దొంతి చొరవతో ప్రత్యేక నిధుల ద్వారా అభివృద్ధి పనులు చేయడం ఎంతో సంతోషకరమని ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు గూడ మహేందర్, జిల్లా కార్యదర్శి మొగిళి వెంకట్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్యగౌడ్, మాజీ సర్పంచ్ సిద్ధన రమేష్, సీనియర్ నాయకుడు కూస సుదర్శన్‌పటేల్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు బండి హరీష్, కూస వెంకట్‌రెడ్డి, బీసీ సెల్ మండల అధ్యక్షులు పెండ్లి రాజేందర్, మాజీ వార్డు సభ్యులు చాపల మధుకర్, పెంతల రాజు, నాయకులు నిలుగొండ సూరయ్య, మేడిద అవోక్, కూస కుమారస్వామి, గ్రామ యూత్ కాంగ్రెస్ ఆ్యక్షులు కూస కరుణాకర్, చెవ్వ యాదగిరి, పెండ్లి అయిలయ్య, కూస రవి, గోనె సాయిబాబు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# మహిళలు ఏ రంగంలోనైనా రాణించగలరు.!

**- భూపాలపల్లి ఎమ్మెల్యే**

**గండ్ర సత్యనారాయణరావు**

*భూపాలపల్లి రూరల్, మార్చి 10 ప్రభాతవార్త:*

మహిళలు ఏ రంగంలోనైనా రాణించగలరని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. ఆదివారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలో మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించిన మహిళా దినోత్సవ వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడారు. దేశ ప్రథమ పౌరురాలు, చంద్రయాన్ ప్రాజెక్టు డైరెక్టర్ మహిళలే అని గుర్తు చేశారు. ప్రస్తుతం తెలంగాణ మంత్రివర్గంలో పంచాయితీరాజ్‌శాఖ మంత్రిగా కొనసాగుతున్న సీతక్క ఎందరికో ఆదర్శప్రాయురాలన్నారు. మహిళలు ఏలాంటి



సమస్య వచ్చినా భయపడకుండా ధైర్యంగా పోరాడి ముందుకు సాగాలని సూచించారు. మహిళలు లేనిదే మానవ మనుగడ లేదని, మహిళా సమస్యల పరిష్కారానికి సేవకుడిగా ఎళ్లవేళలా అందుబాటులో ఉంటానని స్పష్టం చేశారు. అనంతరం వివిధ రంగాల్లో రాణిస్తున్న మహిళలు, కౌన్సిలర్లు, పలువురు అధికారినిలను శాలువాతో ఘనంగా సత్కరించారు.

జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

## జంక్షన్ జామ్.... తోపుడు బండ్ల గేమ్!

**-అంబులెన్సుకు దారి ఉండదు**

**-రోడ్డుపైనే వాహనాల నిలిపివేత**

**-పట్టించుకోని అధికారులు**

**-ఇదీ పరకాల పురోగతి**

*పరకాల- ప్రభాతవార్త*

పరకాల బస్‌స్టేషన్ చౌరస్తా సెంటర్... అదీ జంక్షన్ కావాల్సి ఉంది. నాలుగు ప్రధాన రహదారులకు కూడలి. పరకాల నుంచి హన్మకొండ, హుజురాబాద్, అంబాల, సిఎస్ఐ రోడ్డుకు టర్నింగ్ పాయింట్, అయితే ఈ కూడలిలో నడిరోడ్డు మీద తోపుడు బండ్లు పెట్టుకొని ఇష్టారాజ్యంగా వ్యవహరించడం గమనార్హం. ఆ తోపుడు బండ్ల వ్యాపారుల వద్దకు వచ్చిన వారు కూడా తమ వాహనాలను రోడ్డుమీదనే నిలుపడంతో జంక్షన్‌లో ట్రాఫిక్ జామ్ అయిపోతోంది. అంబులెన్సు నిత్యం సిఎస్ఐ రహదారి గుండానే క్షతగాత్రులను ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుంది. ఆ సమయంలో రహదారికి అడ్డంగా ఉన్న తోపుడు బండ్లు, నడిరోడ్డు మీద నిలిపిన వాహనాల వల్ల సరైన సమయంలో బాధితులను ఆస్పత్రికి చేర్చలేని దుర్భర పరిస్థితి ఏర్పడుతోంది. బస్టేషన్ చౌరస్తా సెంటర్ వద్ద ట్రాఫిక్‌ను నియంత్రించడానికి పోలీసు శాఖ ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం గమనార్హం. సైడు కాల్వలు దాటి నడిరోడ్డు మీద తోపుడు బండ్లు పెడుతున్నా పురపాలక సంఘం కూడా ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో వేలాది రూపాయలు అద్దె చెల్లిస్తూ ఆ రహదారుల్లోని భవనాల్లోని వ్యాపారస్తులు తీవ్ర నష్టానికి గురి అవుతున్నారు. ఆ దుకాణాదారులు అభ్యంతరం చెబితే వారిని తోపుడు బండ్ల వారు ఏరి పారేయడం సర్వ సాధారణం. దీనిని పరిష్కరించాల్సిన అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం వారి విధి నిర్వాహణకు దర్పణం.

## ఉద్యమకారుల మహాసభను విజయవంతం చేయాలి

*చెన్నారావుపేట, మార్చి 10, ప్రభాతవార్త*

హైదరాబాద్‌లో ఈ నెల 12న జరిగే తెలంగాణ ఉద్యమకారుల సంఘం మహాసభను విజయవంతం చేయాలని ఉద్యమకారుల ఫోరం జిల్లా ఉపాధ్యక్షుడు మల్లాడి వీరారెడ్డి అన్నారు. ఈ మేరకు మండల కేంద్రం చెన్నారావుపేటలో మండల కమిటీ అధ్యక్షుడు ఉప్పునూతుల లింగమూర్తి అధ్యక్షతన ఆదివారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షుడు మాట్లాడుతూ తెలంగాణ ఏర్పడ్డాక ఉద్యమకారులకు కనీస గుర్తింపు లభించలేదన్నారు. తెలంగాణ రాష్ట్రం కోసం ఎన్నో విధాలుగా పాటుపడ్డామన్నారు. హైదరాబాద్‌లో జరిగే ఈ మహాసభలో పలు అంశాలపై చర్చ ఉంటుంది కావున ఉద్యమకారులు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. మండల ప్రధాన కార్యదర్శి మేడిది లక్ష్మణ్, గౌరవ అధ్యక్షుడు ఆంగోతు వీరాసింగ్, కోశాధికారి సింగారపు సునిల్‌కుమార్, శీలం రాజు, బానోతు గణేష్, నూకల ముత్తయ్య, కాటి రాంబాబు, అరుణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది

*నల్లబెల్లి, మార్చి 10, ప్రభాతవార్త*



మండలంలోని గుండ్లపహాడ్, బజ్జితండా గ్రామాలలో ఇటీవల వివిధ కారణాలతో మృతిచెందిన కుటుంబ సభ్యులను నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఆయన వెంట మండల పార్టీ అధ్యక్షులు బానోతు సారంగపాణి, ఎంపిపి ఊడుగుల సునిత ప్రవీణ్‌గౌడ్, వైస్ ఎంపిపి గందె శ్రీలత శ్రీనివాస్‌గుప్తా, సొసైటి చైర్మన్ చెట్టుపల్లి మురళీధర్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి కోటిలింగాచారి, క్లస్టర్ ఇంచార్జిలు శివాజీ, ప్రతాప్, సూరయ్య, గ్రామాల సర్పంచ్‌లు ఎంపిటిసిలు పార్టీ అధ్యక్షులు ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహిళలు పెట్టుబడి రంగాల్లో రాణించాలి

*హసన్ పర్తి ప్రభాతవార్త:*

మహిళా మణులు కుటుంబ ఎదుగుదలకు ఉపయోగపడే పెట్టుబడి రంగాల్లో రాణించాలని టీచర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు మాటేటి రవీందర్ తెలిపాడు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా హసన్ పర్తి మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల ఆవరణంలో ఆదివారం జరిగిన మహిళా దినోత్సవం ఆశయం మహిళలపై పెట్టుబడి పెట్టండి పురోగతిని వృద్ధి చేయండి అనే అంశాన్ని అనుసరించి సంఘ సభ్యులు మణులకు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు మాట్లాడుతూ.. వమిళా శక్తి ఆదిపరాశక్తిక గుర్తించి ఈ సన్మానం నిర్వహిస్తున్నట్లు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు వల్లాల సదానందం, ప్రధాన కార్యదర్శి గుడికందుల సురేష్, కోశాధికారి గూడూరు లక్ష్మీనారాయణ, కార్యవర్గ సభ్యులు సారంగపాణి, వీ.సహోదరు రెడ్డి, మారం స్వరూప, శీలం పార్థసారధి, వెలుగటి కిషన్ రెడ్డి, మేకల రామయ్య, హనుమండ్ల గౌరీశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన మార్నేని రవీందర్

*హసన్ పర్తి ప్రభాతవార్త:*



వరంగల్ డిసిసిబి చైర్మన్ కాంగ్రెస్ పార్టీలో చేరిన తర్వాత మర్యాద పూర్వకంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆదివారం కలిసి భొకే అందజేశారు. హనుమకొండ జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షుడు పింగిలి వెంకట్‌రావు, నరసింహారెడ్డితో కలిసి మార్నింగ్ రవీందర్రావు, ఆయన సతీమణి మధుమతి, సుమారు 100 మంది కార్యకర్తలు రేవంత్ రెడ్డిని కలిసిన వారిలో ఉన్నారు.

## వాస్తుసిద్ధాంతి డాక్టరేట్ పదిరావూరికి అరుదైన గౌరవం

*అశ్వాపురం, మార్చి 10, ప్రభాతవార్త.*



మండలపరిధిలోని మొండి కుంటకు చెందిన వాస్తుసిద్దాంతి డాక్టరేట్ పదిరావూరి శ్రీనివాసాచారికి మరో అరుదైన గౌరవం దక్కింది. ఇప్పటికే గృహ వ్యాపార జ్యోతిష్యం నక్షత్ర వాస్తు రంగాలలో వాస్తుసామ్రాట్, సనాతన ధర్మం వైదిక జ్యోతిష్యంలో ప్రావీణ్యం కనబరిచినందుకు దైవాంగ రత్న జ్యోతిష్య చక్ర అవార్డు, జ్యోతిష్య జ్ఞాన రత్న అవార్డులు పొంది అంతర్జాతీయ జ్యోతిష్య ఫెడరేషన్ సభ్యుడిగా తిరుమల తిరుపతి దేవస్థానంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చైర్‌పర్సన్‌గా రాణిస్తున్న ఆయనకు ఈ నెల 23నుండి 26వరకు అంతర్జాతీయ జ్యోతిష ఫెడరేషన్ ఆధ్వర్యంలో దుబాయ్ దేశంలో నిర్వహించనున్న 2024సంవత్సర ఇంటర్నేషనల్ సమ్మిట్ ఎక్జిక్యూటివ్ అవార్డుల ప్రధానోత్సవానికి విశిష్ట అతిథిగా హాజరు కావాలని ప్రత్యేక ఆహ్వానం అందజేసింది. దీంతో పదిరావూరి కుటుంబసభ్యులు బంధువులు స్నేహితులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

**పదిరావూరికి అభినందనల వెల్లువ :** వాస్తు జ్యోతిష్యంలో అంతర్జాతీయ గుర్తింపుపొందిన పదిరావూరి శ్రీనివాసాచారికి మాజీ ఎంపీపీ కొల్లు మల్లారెడ్డి మొండికుంట మాజీ సర్పంచ్ ఉపసర్పంచ్‌లు మర్రి మల్లారెడ్డి మేడవరపు సుధీర్ ఎంపీటీసీ కమటం నరేష్ స్నేహితులు తునికేసి సురేందర్‌రెడ్డి కమటం వెంకన్న తూము సత్యనారాయణ కూసుకుంట్ల శ్రీనివాసరెడ్డి రెడ్డి మహేష్ అభినందనలు తెలిపారు.

## ప్రజాదీవెన సభకు ఉద్యమకారులు నిరుద్యోగులు అధికసంఖ్యలో హాజరుకావాలి

*అశ్వాపురం, మార్చి 10, ప్రభాతవార్త.*

నేడు మణుగూరులో నిర్వహించే ప్రజాదీవెన సభకు ఉద్యమకారులు నిరుద్యోగులు ప్రజలు అధికసంఖ్యలో హాజరుకావాలని టీజేఎస్ భద్రాద్రికొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి పగడాల కరుణాకర్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం మండలకేంద్రంలో ఏర్పాటుచేసిన టీజేఎస్ పార్టీ ముఖ్యనాయకుల సమావేశంలో పగడాల మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం 100రోజులలో ఆరు గ్యారెంటీల అమలుకు కార్యాచరణ సిద్ధం చేసిందని, గత పాలకుల నియంతృత్వ దోపిడీ ప్రగతిభవన్ గడీలను బద్దలుకొట్టి ప్రజాప్రభుత్వంగా నిరూపించిందని, నిరుద్యోగులకు టీఎస్‌పీఎస్‌సీ ద్వారా ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ జారీ చేసిందని, ఉద్యమకారులకు 250గజాల ఇంటిస్థలాన్ని ప్రకటించిందని



ప్రజాసమస్యల మీద గళం వినిపించే హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్‌లో ధర్నాచౌక్‌ను ప్రజలకు అంకితం చేసిందని, ప్రజలు స్వేచ్ఛగా బ్రతకడానికి అవకాశం కల్పించిందని అన్నారు. ప్రజాదీవెన సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు సురకంటి ప్రభాకర్‌రెడ్డి మండల కార్యదర్శి పిప్పళ్ళ శ్రీనివాస్ బూర్గంపాడు మండల అధ్యక్షుడు మూల నాగిరెడ్డి గూడూరు శ్రీనివాసరెడ్డి బుర్రి యాకయ్య రవి మధు పుల్లయ్య రాజయ్య ఉపేందర్ బన్ను శివ తదితరులు పాల్గొన్నారు.

# ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి

-పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి

-ఎమ్మెల్యే కోరం కనకయ్యకు వినతి

మహబూబాబాద్,మార్చి10,(ప్రభాతవార్త)

ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగులను వెంటనే రెగ్యులర్ చేయాలని ఎన్.హెచ్.ఎం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రుక్కుద్దీన్ ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం ట్రైబల్ టీంతో కలిసి ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్యకు సంబంధిత వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇతర రాష్ట్రాల్లో ఎన్‌హెచ్ఎంలను రెగ్యులరైజ్‌చేసి కేంద్రం నుండి 60శాతం, రాష్ట్రం నుండి 40శాతం కేటాయించారని అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో కూడా ఆ విధానాన్ని అమలువరుచాలని కోరారు. గత ప్రభుత్వం వేతనాలు చెల్లించకుండా మా జీవితాలతో చెలగాటం ఆడారన్నారు. పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. గత 23సంవత్సరాలుగా పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు ప్రతి ఒక్కరికి క్యాడర్ ఫిక్స్ చేయాలన్నారు. మేము కరోనా సమయంలో ప్రాణాలకు తెగించి విశిష్ట



సేవలందించామని గత ప్రభుత్వం దానిని గుర్తించకుండా మాపై నిర్లక్ష్యంగా వ్యవహరించారన్నారు. కనీస ఉద్యోగ భద్రత లేకుండా పోయిందని అయినా ప్రజా శ్రేయస్సు కోసం ఉద్యోగరిత్యా అనేక సేవా కార్యక్రమాలు చేశామని అన్నారు. గత ప్రభుత్వంలో తీవ్ర అన్యాయం జరిగిందని నూతన ప్రభుత్వంలోనైనా న్యాయం జరుగాలని కోరుతున్నామన్నారు. ఎన్‌హెచ్ఎం స్టాఫ్ నర్సుల వేతనాలను రూ.44.600కు పెంచాలన్నారు. అర్బన్, ప్రైమరీ హెల్త్ సెంటర్‌లో పిహెచ్ఎం జీతం రూ.40వేలు చెల్లించాలన్నారు. ఎన్‌హెచ్ఎం స్కీంలో పనిచేస్తున్న అకౌంటెంట్, డిఈవోస్‌లను ఎల్.డి కంప్యూటర్‌గా క్యాడర్ ఫిక్స్ చేయాలన్నారు. ఎన్‌హెచ్ఎం ఫార్మసిస్టులు, ల్యాబ్ టెక్నిషియన్లకు సమాన పనికి సమాన వేతనం అందించాలన్నారు. ఆయుష్ డిపార్ట్‌మెంట్‌లో పనిచేస్తున్న మెడికల్ ఆఫీసర్‌లకు కనీస బేసిక్ వేతనం ఇవ్వాలన్నారు. బ్లడ్‌బ్యాంకు అటెండర్, డ్రైవర్‌కు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్నారు. పల్లె దవాఖాన మెడికల్ ఆఫీసర్స్‌కి 30శాతం పిఆర్‌సిని కలుపుతూ రూ.52వేల వేతనం అందించాలన్నారు. ఎన్‌హెచ్ఎం స్కీంలో పనిచేస్తున్న ఉద్యోగులకు వయస్సుతో నిమిత్తం లేకుండా రెగ్యులర్ చేయాలని ఉద్యోగ నియామకాలలో వయసు సడలింపు చేయాలన్నారు. ఎన్‌హెచ్ఎం స్కీంలో అతి తక్కువ జీతాలతో పనిచేస్తున్నారని వీరందరికి రాష్ట్ర ప్రభుత్వం పిఆర్‌సి ప్రకారం ప్రభుత్వ ఉద్యోగుల బేసిక్, డిఎ, హెచ్ఆర్ఏ చెల్లించాలని వీరందరి సర్వీసులు క్రమబద్దీకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పి జిల్లా అధ్యక్షుడు కిషోర్, ట్రైబల్ ఎన్‌హెచ్ఎం నాయకులు పవన్, హర్షిత్‌నాయక్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

మహబూబాబాద్ వార్త
మహబూబాబాద్, తొర్రూరు
మహబూబాద్
మరిపెడ
కురవి
గార్ల

## వీరభద్రస్వామిని దర్శించుకున్న మాజీ కేంద్రమంత్రి బలరాంనాయక్

కురవి,మార్చి10,(ప్రభాతవార్త)



భద్రకాళి సమేత వీరభద్రస్వామిని ఆదివారం మాజీ కేంద్రమంత్రి, మహబూబాబాద్ కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి పోరిక బలరాంనాయక్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి తీర్థప్రసాదాలు అదించారు. ఆయన వెంట ఆలయ ఈవో సత్యనారాయణ, చైర్మన్ రవీందర్‌రెడ్డి, ధర్మకర్తలు బాలగాని శ్రీనివాస్‌గౌడ్, నారాయణ రాజేంద్రకుమార్, దొంగల జనార్ధన్‌రెడ్డి, చిన్నం గణేష్, పలువురు ధర్మకర్తలు, కాంగ్రెస్ మండలపార్టీ నాయకులు అవిరె మోహన్‌రావు, నాయకులు తదితరులు ఉన్నారు.

## వచ్చిపోయే వారికి టికెట్ ఇవ్వొద్దు

-పార్టీకోసం నిరంతరం కష్టపడ్డ వారికే ప్రాధాన్యం ఇవ్వాలి

-మరిపెడ బిజెపి జనరల్ సెక్రటరీ కట్టోజు గంగాధర్

మహబూబాబాద్,మార్చి10,(ప్రభాతవార్త)

ఎన్నికల సమయంలో పార్టీలోకి వచ్చిపోయే వారికి టికెట్ ఇవ్వొద్దని పార్టీకోసం నిరంతరం కష్టపడే వారికి మాత్రమే ప్రాధాన్యత ఇచ్చి పార్టీ టికెట్ కేటాయించాలని మరిపెడ మండల బిజెపి పార్టీ జనరల్ సెక్రటరీ కట్టోజు గంగాధర్ బిజెపి నాయకత్వాన్ని కోరారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ దేశం కోసం, ధర్మం కోసం బిజెపి పార్టీని సంస్థాగతంగా ముందుకు నడిపించే పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకునే వారికి మాత్రమే టికెట్ కేటాయించాలన్నారు. బిజెపి పార్టీ బలోపేతం కోసం అహర్నిశలు కృషిచేసిన వారు ఎందరో ఉన్నారని వారికి మాత్రమే పార్లమెంట్ అభ్యర్థి టికెట్ కేటాయించాలని అప్పుడు పార్టీ గెలుపుకు బాటలు పడుతాయన్నారు. వచ్చిపోయే వారిని నమ్ముకుంటే జిల్లాలో పార్టీ తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నరేంద్రమోడి నాయకత్వంలో మహబూబాబాద్ నియోజకవర్గంలో పార్టీ గెలుపు కోసం అహర్నిశలు పనిచేస్తామని అన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో పలు నియోజకవర్గంలో అప్పుడే వచ్చిన వారికి టికెట్ ఇవ్వడంతో వారు కనీసం గ్రామాల్లో తిరుగకుండా ప్రచారం కూడా చేయకుండా పార్టీ మనుగడే ప్రశ్నార్ధకంగా మారిందని అన్నారు. అందుకే రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీకోసం పనిచేసే వారికే టికెట్ కేటాయించాలని బిజెపి నాయకత్వాన్ని కోరారు. రాష్ట్రంలో ఇప్పుడిప్పుడే బిజెపి ఓటుశాతం పెరుగుతుందని దాన్ని సద్వినియోగం చేసుకోవాలంటే పార్టీలో క్రియాశీలకంగా పనిచేసే సరైన అభ్యర్థికి మాత్రమే టికెట్ ఇవ్వాలన్నారు. అయితే భారత ప్రధానమంత్రి నరేంద్రమోడి దేశంలోనే కాకుండా రాష్ట్రంలో కూడా అనేక కర్మాగారాలు ఏర్పాటు చేసి నిరుద్యోగులకు ఉపాధి కల్పించారన్నారు. అలాంటి మహోన్నత వ్యక్తి మూడవసారి ప్రధానమంత్రిని చేయడమే లక్ష్యంగా మేమందరం కలసికట్టుగా పనిచేసి పార్టీని విజయతీరాలకు చేర్చుతామన్నారు.

## బిఆర్ఎస్ కార్యకర్తలకు అండగా ఉంటా

కురవి,మార్చి10,(ప్రభాతవార్త)



మండలంలోని కందికొండ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ కార్యకర్త జటంగి వెంకన్న(35) శనివారం రాత్రి గుండెపోటుతో మరణించగా విషయం తెలుసుకున్న నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ వెంకన్న భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను ఓదార్చి బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఆయన వెంట నాయకులు బజ్జూరి పిచ్చిరెడ్డి, తోట లాలయ్య, గుగులోతు రవినాయక్, రామచంద్రయ్య, బండి మాధవ్, యతిరాజు, శ్రీను, ఉప్పలయ్య, దల్‌సింగ్, మహేష్, సురేష్, దస్రు, నర్సింహా, వెంకన్న, గిరి, వెంకటేశ్వర్లు, సృజన్ తదితరులు పాల్గొన్నారు.

## అపోలో డయాగ్నస్టిక్ ఆధ్వర్యంలో హెల్త్‌క్యాంపు

మహబూబాబాద్ నెహ్రూసెంటర్,మార్చి10,(ప్రభాతవార్త)



అపోలో డయాగ్నస్టిక్ ఆధ్వర్యంలో మహబూబాబాద్ మున్సిపాలిటి పరిధిలో స్థానిక హైమాగార్డెన్‌లో ఆదివారం హైమాగార్డెన్ వెల్ఫేర్ సొసైటి అధ్యక్ష, కార్యదర్శులు వంకాయలపాటి లెనిన్‌బాబు, వల్లగుండ్ల రాజేష్‌లు ప్రారంభించి హెల్త్‌క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అందరు ఆరోగ్యంగా ఉండాలనే ప్రతి ఆరు నెలలకు ఒకసారి తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలన్నారు. హెల్త్‌క్యాంపులకు పలువురికి అన్ని రకాల రక్తపరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హైమాగార్డెన్ కోశాధికారి విశ్వనాథం, వెంకటేశ్వర్లు, బిక్కి వెంకటేశ్వర్లు, బి.శ్రీధర్, జి.రాధాకృష్ణ, నవీన్‌రెడ్డి, అశోక్‌బాబు, విజయ్, శంకర్, రవీందర్, శ్రీనివాస్, వేణుగోపాల్, జివి యాదవ్, వీరభద్రం, రాఘవేందర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగులకు పదవి విరమణ అనివార్యం

-జిల్లా ఎస్పి సుధీర్ రాంనాథ్ కేకన్

మహబూబాబాద్,మార్చి10,(ప్రభాతవార్త)

ప్రభుత్వంలో ఉద్యోగం చేసే ప్రతి ఒక్కరికి పదవి విరమణ అనివార్యమని మహబూబాబాద్ జిల్లా ఎస్పి సుధీర్ రాంనాథ్ కేకన్ అన్నారు. ఆదివారం హోంగార్డు ఏ.సంజీవ పదవి విరమణ పొందగా అతని ఎస్పి ఘనంగా సన్మానించారు. అనంతరం ఎస్పి మాట్లాడుతూ పదవి విరమణ అనంతరం తమ శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపాలని సూచించారు. పదవి విరమణ అనంతరం ఎలాంటి సహాయం అవసరం ఉన్నా పోలీస్‌శాఖ తరుపున ఎల్లప్పుడు అందుబాటులో ఉంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ హోంగార్డ్స్ భాస్కర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## సామాజిక విప్లవ కారిణి సావిత్రిబాయిపూలే

కురవి,మార్చి10,(ప్రభాతవార్త)



సావిత్రిబాయి పూలే ప్రముఖ సామాజిక విప్లవ కారిణి అని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్‌రెడ్డి అన్నారు. ఆదివారం సావిత్రిబాయిపూలే 127వ వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ 100సంవత్సరాల క్రితం అంటరానితనం, స్త్రీల పట్ల భయంకర వివక్షత ఉన్న సమయంలో అక్షరముతోనే స్త్రీలలో అభివృద్ధి సాధ్యమని తన భర్త మహాత్మజ్యోతిరావుపూలే ప్రోత్సాహంతో విద్య నేర్చుకొని మహిళల కోసం ప్రత్యేకంగా పాఠశాలలను ఏర్పాటు చేసి ఎన్ని ఆటంకాలు ఎదురైనా స్త్రీలకు విద్య నేర్పిన మొట్టమొదటి మహిళా గురువు సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు కామ సంజీవరావు, సిపిఐ మండల కార్యదర్శి కరణం రాజన్న, తురక రమేష్, పొలెపాక వెంకన్న, సామెల్, వీరన్న, బూర్గుల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర మంత్రిని కలిసిన కాంగ్రెస్ మానుకోట ఎంపి అభ్యర్థి బలరాంనాయక్

మహబూబాబాద్,మార్చి10,(ప్రభాతవార్త)



ఇటీవల మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థిగా ఖరారైన మాజీకేంద్ర మంత్రి పోరిక బలరాంనాయక్ ఆదివారం రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి, మహబూ బాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్చం అందజేసి శాలువాతో సత్కరించారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం

పెద్దవంగర,మార్చి10,(ప్రభాతవార్త

కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని మండలపార్టీ అధ్యక్షుడు ముద్దసాని సురేష్ అన్నారు. ఆదివారం మండలంలోని బొమ్మకల్ గ్రామంలో సిసిరోడ్డు పనులను ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో గ్రామాలు అభివృద్ధికి నోచుకోలేదన్నారు. నిర్లక్ష్యపు పాలన చేసి ప్రజలను మోసం చేశారన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీల్లో ఇప్పటికే నాలుగు అమలు చేశామని త్వరలోనే మిగిలిన రెండు గ్యారెంటీలను అమలు చేస్తామన్నారు. రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వంపై ప్రజలకు నమ్మకం పోయిందని రాష్ట్రంలో ఆ పార్టీ కనుమరుగు అవడం ఖాయం అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు జాటోత్ నెహ్రూనాయక్, పొడిశెట్టి సైదులుగౌడ్, బీసు హరికృష్ణగౌడ్, మోతీరామ్, బద్రునాయక్, వెంకటయ్య, రమేష్, బుద్దా వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



## మతతత్వ పార్టీలను తరిమికొట్టాలి

చిన్నగూడూరు,మార్చి10,(ప్రభాతవార్త

దేశంలో మతతత్వ పార్టీలు ప్రాంతీయ విద్వేశాలను రెచ్చగొట్టే శక్తులను ప్రతిఘటించాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తమ రాజకీయ లబ్ధికోసం అమాయక ప్రజల్లో చిచ్చుపెట్టి పబ్బం గడుపుతున్నారన్నారు. దేశంలో 40శాతం సంపద కుబేరుల్ల చేతుల్లో మాత్రమే ఉందని దేశ సంపదను కార్పొరేట్ శక్తులకే దొచిపెడుతున్నారని ఆరోపించారు. రాబోయే ఎన్నికల మతతత్వ పార్టీ బిజెపికి తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి గంజి శేషాద్రిరెడ్డి, నాయకులు రాముడుగు బ్రహ్మం, దొంతు స్టాలిన్, పొలెపాక వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



## రైతులకు సాగునీరు అందించాలి

### మాజీ ఎమ్మెల్యే

నర్సింహులపేట, మార్చి 10, (ప్రభాతవార్త

రైతుల పంటలకు సాగునీరు అందించి పంటలను కాపాడాలని డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ అన్నారు. ఆదివారం బిఆర్ఎస్ మండల అధ్యక్షులు మైదం దేవేందర్ అధ్యక్షతన మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ....రానున్న పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ఈ నెల 14న మండల కేంద్రంలో సన్నాహాక సమావేశం నిర్వహించడం జరుగుతుందని,ఈ సమావేశానికి ఎంపి అభ్యర్థి మాలోతు కవిత పాల్గొంటారన్నారు.వచ్చే ఎంపి ఎన్నికల్లో బిఆర్ఎస్ ఎంపి అభ్యర్థి కవితను బారీ మేజారితో గెలిపించుకోవడానికి ప్రతి ఒక్కరు సైనికుల్లా పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మెన్ నూకల వెంకటేశ్వర్‌రెడ్డి,మాజీ చైర్మెన్ బొల్ల రమేష్,ఎంపిటీసీ ఫోరం అధ్యక్షులు రవి,నాయకులు సత్తిరెడ్డి,జగదీష్,అల్లిపురం రవీందర్ రెడ్డి,బండి రమేష్,కాలు నాయక్,రామన్న,శంకర్,వంశీ,నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# తొర్రూరు వార్త

## క్రీడలు మానసికోల్లాసాన్ని కలిగిస్తాయి

నర్సింహులపేట,మార్చి 10, (ప్రభాతవార్త



క్రీడలు మానసికోల్లాసాన్ని కలిగిస్తాయని స్థానిక ఎస్సై గుండ్రాతి సతీష్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణంలో రాజీవ్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఉమ్మడి వరంగల్,నల్గొండ,ఖమ్మం జిల్లాల స్థాయి కబడ్డీ క్రీడలు నిర్వహిస్తున్న క్రమంలో ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ....గ్రామీణ స్థాయిలో జిల్లా స్థాయి క్రీడలు నిర్వహించడం అభినందనీయం అన్నారు.నేటి యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి క్రీడా పోటీలలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నిర్వాహణ కమిటీ సభ్యులు దోమల యాదగిరి,కాసా యాకన్న,రేఖ అనీల్,గౌని యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబాన్ని నాయకుల

తొర్రూరు,మార్చి 10,(ప్రభాతవార్త




తొర్రూరు డివిజన్ కేంద్రానికి చెందిన బొమ్మగాని ఆదిత్య ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి,నియోజక వర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఆదేశాల మేరకు ఆదివారం వారి కుటుంబాన్ని పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.వారి కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని,పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడు కుంట మన్నారు.పరామర్శించిన వారిలో మునిసిపల్ చైర్మన్ రామచంద్రయ్య,వైస్ చైర్మన్ సురేందర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్,9,10 వార్డుల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ముద్దసాని సురేష్,కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పెదగాని సోమయ్య,కుషాల్,వెంకటాచారి,బిజ్జాల అనిల్,దొంగరి శంకర్,రమేష్,తోట శ్రీకాంత్,వెంకన్న కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లోని కొన్ని ఆలయాలకు ప్రత్యేక నిధులు

మంగపేట మార్చి10, (ప్రభాతవార్త

కాంగ్రేస్ పార్టీ అధికారంలోకి వచ్చి తర్వాత మారు మూల గ్రామాల్లో ఉన్న ఆలయాలను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా చర్యలు తీసుకుంటున్నారని అందులో బాగంగానే మంగపేట మండలంలోని కొన్ని గ్రామాల్లో ఉన్న ఆలయాలకు ప్రత్యేక నిధుల ద్వారా ఆలయాల అభివృద్ధికి నిధులను గ్రామీణాభివృద్ధి, స్త్రీ, శిశుసంక్షేమ శాఖా మంత్రి సీతక్క మంజూరు చేసినట్లు కాంగ్రేస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి అయ్యోరి యానయ్య అన్నారు. దోమెడ గ్రామంలో జరుగుతున్న నాగులమ్మ జాతరకు మంత్రి సీతక్క రూపాయలు 5లక్షలు మంజూరు చేశారు. ఈసందర్భంగా త్వరలో జరగబోయో జాతరకు నిమ్మగూడెం(తిమ్మాపూర్) గ్రామ పంచాయితీలోని ముసలమ్మ ఆలయం నిర్మాణం కోసం అయ్యోరి యానయ్య కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. అదే విధంగా వాగొడ్డు గూడెంలో ప్రత్యేక అభివృద్ధి నిధుల క్రింద సమ్మక్క సారక్క ఆలయ నిర్మాణ అభివృద్ధి పనులను మండల కిసాన్ కాంగ్రేస్ పార్టీ అధ్యక్షులు చౌళం వెంకటేశ్వర్లు ప్రారంభించారు. ఈకార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షులు కుర్సం వెంకటేశ్వర్లు, చప్పిడి వెంకటేశ్వర్లు, కాంగ్రేస్ పార్టీ సీనియర్ నాయకులు కొమురం కన్నయ్య, ఎండీ ఆసిఫ్, సోయం అచ్చయ్య, బొగ్గుల క్రిష్ణమూర్తి, గట్టిపల్లి బాలక్రిష్ణ, సోయం నీలయ్య, పాయం సత్యం, జాడి సమ్మయ్య, సోది సాంబశివరావు, బొగ్గుల వెంకటేశ్వర్లు, దుర్గం రామ్మూర్తి, బోడ లాలయ్య, బిజ్జా భూషనం, మేకల లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.



## పూర్వ విద్యార్థుల సమ్మేళనం

ఇనుగుర్తి,మార్చి 10, (ప్రభాతవార్త

మండల కేంద్రంలని జడ్పి ఉన్నతపాఠశాలలో 1993..94వ విద్యాసంవత్సరం 10వ తరగతికి చెందిన పూర్వ విద్యార్థులు ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించుకున్నారు.పాఠశాలలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం బాగంగా రూ.70వేలతో సరస్వతి విగ్రహాన్ని ఏర్పాటు చేశారు.అనంతరం పాఠశాలలో తమతమ బాల్యంలో జరిగిన తీపి జ్ఞాపకాలను సభావేదిక ద్వార నెమరువేసుకున్నారు.అనంతరం పూర్వపు గురువులను సన్మానించారు.ఈ కార్యక్రమంలో కర్ర శ్రీనివాస్‌రెడ్డి,కన్నా సాంబయ్య,రెహామాన్,నారాయణ,సత్తయ్య,శ్రీరాములు,విజయలక్ష్మి,రవీంద ర్,రాజేందర్‌లతోపాటు పలువురు పూర్వపు విద్యార్థులు పాల్గొన్నారు.



## వృద్ధాశ్రమంలో పెళ్ళి రోజు వేడుక

### పండ్లు, భోజనం, బియ్యం అందజేత

మంగపేట మార్చి10, (ప్రభాతవార్త

మంగపేట మండలంలో ఉన్న వృద్ధాశ్రమంలో కొందరు వృద్ధులు ఉన్నారు. వారి బాగోగులు చూసుకుంటున్నారు కొమురగిరి సామ్రాజ్యం. అయితే మండలంలో ఏశుభకార్యం జరిగినా ఈవృద్ధాశ్రమానికి వచ్చి వారి మధ్య గడుపుతున్నారు కొందరు ప్రముఖులు.మంగపేట మండలంలోని రాజుపేట గ్రామానికి చెందిన బీఆర్ఎస్ ములుగు జిల్లా సీనియర్ నాయకులు ఎల్లపెల్లి నర్సింహారావు-సుధారాణి దంపతుల పెళ్ళి రోజు సందర్భంగా ఆదివారం మంగపేటలోని కస్తూరిబాయి వృద్ధాశ్రమంలో వారి పెళ్ళి రోజును పురస్కరించుకుని వారికి పండ్లు, స్వీట్లు, 1క్వింటా బియ్యం పంపిణీ చేశారు. వృద్ధాశ్రమంలో ఉన్న వారికి భోజనాలు ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మెన్ తోట రమేష్, సుంకర రంగరామ క్రిష్ణ, శేషగిరి, సాయి, మండల సోషల్ మీడియా ఇంచార్జి గుడివాడ శ్రీహరి పాల్గొన్నారు.



# తునికాకు టెండర్స్ వెంటనే పూర్తి చేయాలి



*గూడూరు, మార్చి 10, ప్రభాతవార్త*

ఏజెన్సీ ప్రాంతంలోని నిరుపేద కుటుంబాలకు యాసంగి పంటలా ఆదాయిన్న సమకూర్చే తునికాకు సేకరణ టెండర్ ప్రక్రియను ప్రభుత్వం వెంటనే పూర్తి చేయాలని సిపిఐఎంఎల్ మాస్‌లైన్ (ప్రజాపంథ) జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి డిమాండ్ చేసారు. మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో ఆదివారం నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. కోర్ ఏరియా పేరుతో జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతాలలో తునికాకు టెండర్లు రద్దుచేసే ఆలోచనలు విరమించుకోవాలన్నారు. ఆకు సేకరణ ద్వారా ఏజెన్సీ ప్రాంత ప్రజలకు ఆదాయంతో పాటు ప్రభుత్వానికి కూడా రాయాల్టి ద్వారా అదనపు ఆదాయం సమకూరుతుందన్నారు. వన్యప్రాణులపై ఉన్న ప్రేమ, భాధ్యత మనుషులపై లేకపోవడం విచారకరమన్నారు. ఆకు సేకరణ వివరాలను కంప్యూటర్లలో పొందుపరచే విషయంలో గతంలో చోటు చేసుకున్న అవినీతి కుంభకోణంపై కొంతమంది అధికారులనే భాధ్యులను చేసి సస్పెండ్ చేసారని, అవినీతి పాల్పడి నిధులు స్వాహా చేసిన అధికారుల నుండి వాటిని రికవరీ చేయాలని డిమాండ్ చేసారు. ఏజెన్సీ ప్రాంత సమస్యలపై ప్రభుత్వం వెంటనే స్పందించి వాటి పరిష్కారానికి వెంటనే చర్యలు చేపట్టాలన్నారు. ఉపాధి కూలీల బయోమెట్రిక్ నిబంధనలకు సంబంధించి పునఃపరిశీలన చేయాలని, లేకుంటే ఇంటర్నెట్ సదుపాయం లేని మారుమూల ప్రాంతాల్లో ఉపాధి కూలీలకు అన్యాయం జరుగుతుందన్నారు. మూడు నెలలుగా ఉపాధి కూలీలకు వారు చేసిన పనులకు వేతనాలు అందలేదని, వాటిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేసారు. ప్రభుత్వ ఆరు గ్యారంటీ పథకాలను చిత్తశుద్ధితో అమలు చేయాలన్నారు. ఈ సమావేశంలో డివిజన్ కమిటీ సభ్యుడు ఈరెల్లి మల్లేష్, బుడిగె వెంకటయ్య, కొమురమల్లు, వెంకటరామనర్సయ్య, బుచ్చిరాములు, వెంకటయ్య, కుమార్, రాజు, స్వామి, ప్రశాంత్, సురేష్, రవి పాల్గొన్నారు.

# పంచాయతి కార్యదర్శుల బదిలీలు చేపట్టాలి

*కేసముద్రం, మార్చి 10, ప్రభాతవార్త*

గ్రామపంచాయతీలలో విధులు నిర్వహిస్తున్న పంచాయతి కార్యదర్శుల బదిలీ ప్రక్రియను ప్రభుత్వం వెంటనే చేపట్టాలని నేషనల్ హ్యూమన్‌రైట్స్ జిల్లా వర్కింగ్ ప్రసిడెంట్ పానుగంటి విష్ణువర్ధన్ డిమాండ్ చేసారు. నాలుగేళ్ల ప్రొహిబిషన్ కాలం ముగిసి తమ సర్వీసులు రెగ్యులరైజ్ అయిన కార్యదర్శులను పంచాయతిరాజ్ చట్టం ప్రకారం బదిలీల ప్రక్రియ కొనసాగించాలని కోరారు. ప్రొహిబిషన్ కాలాన్ని కూడా సర్వీస్‌గా పరిగణించి సర్వీస్ బుక్‌లలో నమోదు చేయాలన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల ధృష్ట్యా కార్యదర్శులు బదిలీల ప్రక్రియపై ప్రభుత్వ ధృష్టి సారించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన ద్వారా అమలు చేస్తున్న పథకాలు క్షేత్రస్థాయిలోకి తీసుకువెళ్లడంలో కొందరు అధికారులు విఫలమవుతున్నారని, ఇలాంటి వారి పట్ల ప్రభుత్వం కఠిన నిర్ణయాలు తీసుకోవాలని కోరారు. పంచాయతి కార్యదర్శులు తమతమ గ్రామాల్లో స్థానికంగా ఉంటు సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్న నిబంధన ఉన్నప్పటికీ 90శాతం మంది షటిల్ సర్వీసులే చేస్తున్నారన్నారు. సమయపాలన పాటించకుండా వ్యవహరిస్తున్నప్పటికీ సంబంధితశాఖ ఎంపిఓ నుండి డిపిఓ వరకు ఎందుకు చర్యలు తీసుకోవడంలేదో తెలియడంలేదని, ఈ వ్యవహారంపై జిల్లా కలెక్టర్ ధృష్టి సారించాలని విష్ణువర్ధన్ విజ్ఞప్తి చేసారు.

## గురువులను సన్మానించిన పూర్వ విద్యార్థులు

*గూడూరు, మార్చి 10, ప్రభాతవార్త*



తాము పాఠశాల విద్యను అభ్యసిస్తున్న రోజుల్లో తమకు విద్యాబుద్దులు నేర్పిన గురువులను పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించి తమ గురుభక్తిని చాటుకున్నారు. గూడూరులోని బాలుర ఉన్నతపాఠశాల ప్రాంగణం దీనికి వేదికగా మారింది. ఈ పాఠశాలలో 2002-2003 విద్యాసంవత్సరంలో ఎస్ఎస్‌సి చదువుకున్న విద్యార్థులంతా ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం జరుపుకున్నారు. తమకు పాఠాలు చెప్పిన గురువులు వీరబ్రహ్మాచారి, త్రిశూలం, రాంచందర్, రజిత, అయూబ్‌ఖాన్, భిక్షపతి, సర్వన్, యాదగిరి, ప్రసాద్‌లను ఈ వేడుకకు ఆహ్వానించి, ఘనంగా సన్మానించి వారి పట్ల తమకున్న కృతజ్ఞతాభావాన్ని, అభిమానాన్ని చాటుకున్నారు. సమ్మేళనం సందర్భంగా పాఠశాలలో కలుసుకున్న విద్యార్థులు తమ జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. పూర్వ విద్యార్థులు బీరవెల్లి శ్రీధర్, ఓంప్రకాష్, ప్రసన్నకుమార్, బాబు, రాజు, వేణు, అజార్‌ల ఆధ్వర్యంలో ఈ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు.

## పిల్లలతో సహా తల్లి అదృశ్యం

*చెన్నారావుపేట, మార్చి 10, ప్రభాతవార్త*

పిల్లలతో సహ తల్లి అదృశ్యమైన సంఘటన మండలంలోని లింగగిరి గ్రామంలో నెలకొంది. ఎస్ఐ గూడ అరుణ్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన ఏడెల్లి రాజు భార్య స్వప్న కూతురు శ్రావణి, కుమారుడు మనోజ్‌లు ఉన్నారన్నారు. రాజు జేసిబి డ్రైవర్‌గా పనిచేశాడన్నారు. కాగా కుమార్తె, కుమారుడితో సహా తల్లి కనిపించకుండా పోయిందన్నారు. పలు చోట్ల వెతికినా ఆచూకి కనిపించలేదన్నారు. కాగా భర్త ఏడెల్లి రాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

## ఎల్కతుర్తిలో ఉరివేసుకొని హోటల్ కూలి మృతి

*ప్రభాతవార్త, ఎల్కతుర్తి:*

మండలంఒని దేవునూరి గ్రామానికి చెందిన కోటి అనే వ్యక్తి ఆదివారం హాంగింగ్ వేసుకొని మృతి చెందినట్లు యజమాని శ్రీధర్ తెలియజేశారు. యధావిధంగా ఓటరు యజమాని షట్టర్ తీయగా కోటి యాంగింగ్ చేసుకొని కనిపియ్యగా పోలీసులకు సమాచారం అందించినట్లు వారు తెలిపారు. యాజమాని తెలిపిన వివరాలు ప్రకారం. కోటి ఉదయం పూట యధావిధంగా పనిచేస్తూ 6 గంటల ప్రాంతంలో సెటరుకు ఉరివేసుకుని మృతి చెందినట్లు శ్రీధర్ తెలియజేయగా శ్రీధర్ తెలిపినా ప్రకారం పంచనామా చేసి దర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక ఎస్ఐ రాజ్‌కుమార్ తెలియజేశారు. మృతుని విరవాలు తెలియాల్సి ఉంది.

# మహిళాభ్యున్నతికి జీవితాన్ని అంకితం చేసిన సావిత్రిబాయి పూలే

*మోత్కూర్ ప్రభాతవార్త:*

మహిళల హక్కుల కోసం వారి అభ్యున్నతి కోసం జీవితాన్ని అంకితం చేసిన గొప్ప సంఘ సంస్కర్త సావిత్రిబాయి పూలే అని టీఎస్ యుటిఎఫ్ మోత్కూర్ మండల శాఖ అధ్యక్షులు ఎ.సత్తయ్య అన్నారు. ఆదివారం మున్సిపల్ కేంద్రంలోని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ప్రాంతీయ కార్యాలయంలో సావిత్రిబాయి పూలే వర్ధంతిని పురస్కరించుకొని ఆమె చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ ఆత్మకూరు, గుండాల మండల అధ్యక్షులు దర్శనం వెంకన్న, దోర్నం వెంకన్న, సీనియర్ నాయకులు దునుక సోమేశ్వర్, సుబ్రహ్మణ్య శర్మ, తొర్ర ఉప్పలయ్య, గుండా మల్లేశం, దడిపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

*కేసముద్రం, మార్చి 10, ప్రభాతవార్త*



కేసముద్రం హైస్కూల్‌కు చెందిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని రెడ్డి ఫంక్షన్‌హాల్ ఈ వేడుకకు వేదికగా మారింది. ఈ పాఠశాల 2002-03 ఎస్ఎస్‌సి విద్యార్థుల బృందం ఆదివారం ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో పూర్వ ప్రధానోపాధ్యాయుడు స్వరాజ్‌బాబు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు పాజిటివ్ దృక్పథంతో మెదలాలని, అది జీవితంలో మనను ఉన్నత శిఖరాలకు చేర్చుతుందని అన్నారు. సమ్మేళనం సందర్భంగా అప్పట్లో పాఠశాలలో విద్యాబోధన చేసిన గురువులు ఉపేందర్‌రెడ్డి, రమేష్‌రెడ్డి, నమ్మాళ్వార్, రాజవీరు, లక్ష్మయ్య, వెంకటేశ్వర్లు, దుర్గాప్రసాద్, అజీజ్‌ఖాన్, మురళీకృష్ణ, సాయిలు, కళ్యాణి, బండారు మధు, విశ్రాంత అటెండర్ మదార్‌లను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు అశోక్‌స్టాలిన్, మహేందర్, సంపత్, నేతాజి, సాంయ్య, బాలు, లవన్, బాలరాజు, వాల్య, జయ, జ్యోతి పాల్గొన్నారు.

## విఓఏలకు కనీస వేతనాలు ఇవ్వాలి

*కేసముద్రం, మార్చి 10, ప్రభాతవార్త*

ప్రభుత్వానికి, మహిళా పొదుపు సంఘాలకు మధ్య వారధిగా ఉంటూ తమ సేవలందిస్తున్న విఓఎలకు కనీస వేతనాలు చెల్లించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని విఓఎలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు. ఏ ప్రభుత్వంలోనైనా క్షేత్రస్థాయిలో తమ సేవలందిస్తున్న విఓఎలను ప్రభుత్వాలు మారిన వారి పరిస్థితిని పట్టించుకోవడం లేదు. ప్రస్తుతం కేవలం నెలకు రూ.3900 వేతనంతో తమ సేవలందిస్తున్న విఓఎలకు సముచిత స్థానం కల్పించే దిశగా పాలకులు పట్టించుకోవడం లేదు. వేతనాలు ఇస్తామని ఎప్పటికప్పుడు హామీలు ఇస్తున్నప్పటికీ వాటిని నెరవేర్చడంలో మొండి చేయి చూపిస్తున్నారని విఓఎలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ యంత్రాంగం చేసే ప్రతి పనిలో విఓఎల భాగస్వామ్యం ఉంటున్నదని, ప్రస్తుత ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారంటీ పథకాలకు లబ్దిదారుల ఎంపిక కొరకు తమతో ఇంటింటి సర్వే చేయించారని అంటున్నారు. ఇప్పటికైనా తమ సేవలను గుర్తించాలని, చాలీచాలని వేతనాలతో తాము పడుతున్న కష్టాలను ధృష్టిలో ఉంచుకొని కనీస వేతనాల చెల్లింపుకు చర్యలు తీసుకోవాలని విఓఎలు కోరుతున్నారు.

## చతీష్‌ఘడ్‌లో మండలవాసి మృతి

*ఇనుగుర్తి, మార్చి 10,ప్రభాతవార్త*



మండల కేంద్రానికి చెందిన వృత్తిరీత్య డ్రైవర్‌గా పనిచేస్తున్న యువకుడు చతీష్‌ఫడ్‌లో మృ తిచెంది న సంఘటన శనివారం రాత్రి చోట ుచేసుకుంది .స్దానికులు తెలిపిన వివరాల ప్రకారం. ..మండల కేంద్రానికి చెందిన మహ్మద్ షబ్బీర్ (32) వృత్తిరీత్య డ్రైవర్ కావడంతో శనివారం రాత్రి చతీ ష్ఘడ్‌లో జరిగిన రోడ్డు ప్ర మాధంలో మృతిచెందినట్లు తెలి పారు.మృతునికి బార్యతోపాటు 8స ంవత్సరాల కూతురు ఉనా ్నరు.కాగ షబ్బీర్ మృతితో గ్రామ ంలోవిషాదఛాయలు నెలకొన్నాయి.

# ప్రజా రంజక పరిపాలనే సీఎం రేవంత్‌రెడ్డి ధ్యేయం

**ఆరుగ్యారంటీలను అమలు చేస్తున్నా పారదర్శకమైన ప్రభుత్వం**

**నేటి ఇందిరమ్మ ఇండ్లకు శ్రీకారం**

**నేడు ఇందిరమ్మ ఇండ్లకు సీఎం చేతుల మీదుగా శ్రీకారం**

**మహిళలకు 2500 పథకం అమలుకు త్వరలోనే మార్గదర్శకాలు**

**ప్రభాతవార్తతో అటవీ పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ**



**ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:** తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడమే కాకుండా శ్రీమతి సోనియాగాంధీ ప్రకటించిన ఆరు గ్యారంటీలను పారదర్శకంగా అమలు చేస్తూ ప్రజారంజకమైన పరిపాలనను సీఎం రేవంత్‌రెడ్డి అందిస్తున్నారని రాష్ట్ర అటవీ పర్యావరణ శాఖ, దేవాదాయ శాఖమంత్రి వర్యులు కొండా సురేఖ అన్నారు. వరంగల్ నగరంలోని పశ్చిమ తూర్పు నియోజకవర్గాల్లో జిల్లా ఇంచార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డితో కలిసి ఆదివారం పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. మంత్రులు స్థానిక ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డితో కలిసి ఆదివారం ఓరుగల్లు నగరంలో సుడిగాలి పర్యటన చేశారు. అనంతరం హరిత కాకతీయలో మంత్రి సురేఖ ప్రభాతవార్తతో మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడి మూడు నెలల్లోపే తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలు అమలు చేశామని ప్రజాఅభిష్టం మేరకు పారదర్శకమైన పరిపాలన అందిస్తూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసినప్పటికి పథకాల అమలులో తమ ప్రభుత్వం ముందుందని సురేఖ అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం కోసం ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ఒక్కో లబ్ధిదారునికి ఇల్లు కట్టుకుంటే రూపాయలు ఐదు లక్షలు అందిస్తామని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పినట్లుగానే నేడు భద్రాచలంలో సీఎం రేవంత్‌రెడ్డి డిప్యూటి సీఎం బట్టివిక్రమార్కతో కలిసి నేడు ఇందిరమ్మ ఇండ్ల పథకానికి శ్రీకారం చుడుతున్నట్లు మంత్రి కొండా సురేఖ తెలిపారు. నివాస స్థలాలు లేని నిరుపేదలకు సైతం స్థలాన్ని కేటాయిస్తూ ఐదు లక్షలు మంజూరు చేసే విధంగా ప్రణాళికను తమ ప్రభుత్వం రూపొందించిందని మంత్రి తెలిపారు. మహిళలకు నెలకు రూ.2500 పథకాన్ని త్వరలోనే అమలుపర్చుటకు సీఎం రేవంత్‌రెడ్డి కసరత్తు చేస్తున్నారని మంత్రి అన్నారు. ఓరుగల్లు నగరాన్ని గత ప్రభుత్వం పట్టించుకోలేదని పది సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో గూడులేని నిరుపేదలు నివేశన స్థలాలు లేక ఇండ్లు రాక పలు ఇబ్బందులు పడ్డారని డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లను సైతం నిర్మించి లబ్ధిదారులకు పంచలేక పోయిందని మంత్రి అన్నారు. అసలైన లబ్ధిదారులను ఎంపిక చేసి పార్టీలకు అతీతంగా ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని లబ్ధిదారులకు అమలు చేసే దిశగా తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంత్రి కొండా సురేఖ అన్నారు. ఓరుగల్లు నగరంలో గత ప్రభుత్వం గత ఎమ్మెల్యేలు భూకబ్జాలకు పాల్పడ్డారని ప్రభుత్వ భూములను కాజేశారని ప్రైవేటు వ్యక్తుల భూములను సైతం బెదిరించి లాక్కున్న సంఘటనలు కోకొల్లలుగా ఉన్నాయని రాష్ట్ర వ్యాప్తంగా కల్వకుంట్ల కుటుంబం సహజ వనరులను విధ్వంసం చేయడమే కాకుండా ప్రాజెక్టు పేరుతో కమీషన్లకు కక్కుర్తిపడి కాళేశ్వరం కృంగిపోవడానికి కారకులయ్యారని కొండా సురేఖ అన్నారు. ఓరుగల్లు నగర అభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని దశల వారిగా నగరాన్ని అతి సుందరంగా తీర్చిదిద్దుతామని గత కాంగ్రెస్ ప్రభుత్వంలో చేసిన అభివృద్ధి తప్పా నగరంలో ఏమి అభివృద్ధి జరగలేదని సీఎం రేవంత్‌రెడ్డి రాష్ట్ర ఓరుగల్లు నగర అభివృద్ధికి కట్టుబడి ఉన్నారని సురేఖ తెలిపారు. అప్పుల కుప్పగా ఉన్న రాష్ట్రాన్ని తయారు చేసినా, అన్ని వర్గాల ప్రజల కోసం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు పరుస్తున్నామని ప్రజా పరిపాలన ధ్యేయంగా అవినీతి లేని సుపరిపాలనను అందించే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని కొండా సురేఖ తెలిపారు.

# రాష్ట్ర ప్రభుత్వం విద్య ఆరోగ్యానికి ప్రాధాన్యతిస్తుంది

**-మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి**

**ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 10 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్య, ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇస్తుందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్ శాఖమంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. కాకతీయ విశ్వవిద్యాలయ కె-హబ్‌తోపాటు పలు భవనాల ప్రారంభోత్సవాలు, నూతన భవనాల నిర్మాణానికి శంకుస్థాపనల కార్యక్రమానికి మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి కేయూ వీసీ ఆచార్య తాటికొండ రమేష్ అధ్యక్షతన ఫారెస్ట్, ఎన్విరాన్‌మెంట్, ఎండోమెంట్ మంత్రి కొండా సురేఖ, పంచాయతీరాజ్‌శాఖమంత్రి ధనసరి అనసూయ, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కెఆర్.నాగరాజులతో కలిసి ప్రారంభించారు. వీటిలో కె-హబ్, ఎస్‌టి బాలికల హాస్టల్ (సమ్మక్క), పీవీనరసింహారావు విజ్ఞానకేంద్రం, బాలుర డైనింగ్‌హాల్, కిచెన్, పరిపాలన భవనంలోని రెండవ అంతస్తు కొరకు 14కోట్లు, ఆరువందల ఎకరాలకు పైగా ఉన్న విశ్వవిదానయలయ భూములు కబ్జాల బారినపడకుండా ప్రహరీగోడ, పగిడిద్దరాజు బాలుర హాస్టల్, సారలమ్మ బాలికల హాస్టల్, జనగాం యూనివర్శిటీ పీజీ కాలేజీలో అకాడమిక్ బ్లాక్‌లకు రూ.33కోట్లు విలువైన పనుల నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్, ఇతర జిల్లా అధికారులతోపాటు విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డి, డెవల్మెంట్ ఆఫీసర్ ఎన్.వాసుదేవరెడ్డి సమక్షంలో ఈ ప్రారంభోత్సవాలు నిర్వహించారు. కార్యక్రమంలో బోధన, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# కంఠాత్మకూర్ పెట్రోల్ బంకు వద్ద వినియోగదారుల ఆందోళన

**కల్తీ పెట్రోల్ పోస్తున్నారంటూ ఆరోపణ**

**నడికూడ,ప్రభాతవార్త:** హన్మకొండ జిల్లా నడికూడ మండలం కంఠాత్మకూర్ శివారులోని పరకాల-హన్మకొండ దారిలో ఉన్న కనకదుర్గ ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంకులో కల్తీ పెట్రోల్ పోస్తున్నారంటూ కొందరు వినియోగదారులు ఆదివారం ఆందోళన చేపట్టారు. కంఠాత్మకూర్ గ్రామానికి చెందిన అభిరానందన్ అనే వినియోగదారుడి బైక్‌లో ఉదయం పెట్రోల్ కొట్టించగా కొద్ది సేపటికి బైక్ ట్రబుల్ ఇవ్వడంతో మెకానిక్ వద్ద చూపించగా పెట్రోల్ ప్రాబ్లమ్ అని వెంటనే పెట్రోల్ బంకుకు వచ్చి బైక్‌లో నుండి పెట్రోల్ తీసి చూడగా పెట్రోల్ తేడా ఉందని బంక్ సిబ్బందికి తెలపడంతో ఎలాంటి ప్రాబ్లమ్ అయినా తమదే భాధ్యత అని సిబ్బంది చెప్పినట్లు బాధితుడు తెలిపాడు. బైక్‌లో పెట్రోల్ మార్చి మళ్లీ పెట్రోల్ పోసినా మళ్లీ బండి ట్రబుల్ ఇస్తుందంటూ సాయంత్రం బంకు వద్ద వినియోగదారునితో పాటు మరికొందరు బంక్ వద్ద ఆందోళన చేపట్టగా పెట్రోల్‌లో ఎలాంటి తేడా లేదని బంక్ మేనేజరుకు,వినియోగదారులకు మధ్య వాగ్వివాదం జరిగింది. వాహనదారులు మీడియాతో మాట్లాడుతూ ఈ బంకులో కల్తీ జరుగుతుందని ఆరోపిస్తూ కల్తీ పెట్రోల్‌తో లక్షల విలువచేసే వాహనాలు పాడవుతున్నాయని సంబంధిత అధికారులు పరిశీలించి చర్యలు తీసుకోవాలని వారు కోరారు.





# రైతు ఆత్మహత్యల నివారణకు చర్యలు చేపట్టాలి



**నర్సంపేట, మార్చి 10, ప్రభాతవార్త**

అన్ని పంటలకు కనీస మద్దతు ధర(ఎంఎస్‌పి) ఇవ్వాలని, దీనికి చట్టబద్ధత కల్పించాలని, అప్పుడే రైతు మనుగడకు బరోసా కలుగుతుందని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి మూడు శోభన్ తెలిపారు. నర్సంపేట పట్టణంలో జిల్లా అధ్యక్షులు పి.కృష్ణారెడ్డి అధ్యక్షతన జరిగిన ఇల్లా విస్తృత సమావేశంలో శోభన్ మాట్లాడుతూ అప్పుల ఊబిలో కూరుకుపోయి రైతులు బలవన్మరణం చేసుకోవడం పట్ల తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. దేశాన్ని ఆర్థికంగా ముందుకు నడిపిస్తున్న పత్తి పండించే రైతుల దుస్థితి ఇలా ఉంటే ఇక దేశంలో ఇతర ప్రాంతాల రైతుల పరిస్థితి ఇంకెంత దయనీయంగా ఉంటుందో అర్థం చేసుకోవచ్చన్నారు. కనీస మద్దతు ధర లభించకపోవడమే ఇందుకు ముఖ్యకారణమని ఆయన విశ్లేషించారు. దేశంలో మతాన్ని కేంద్రం చేసుకొని మత విద్వేషాలను రగిలిస్తూ తన పరిపాలన కొనసాగించుకోవడం కోసం మతకల్లోహాలను సృష్టిస్తుందని అందులో భాగంగానే ఈ మధ్యకాలంలో మణిపూర్‌లో మనం చూశామని రాబోయే రోజుల్లో బిజెపి అధికారంలోకి వస్తే దేశంలోని అన్ని రాష్ట్రాల్లో మత కలహాలు జరిగే ప్రమాదం ఉందని ఆయన అన్నారు. రైతు వ్యతిరేక చట్టాలను తీసుకువస్తూ రైతులను నష్టం చేసే విధంగా ప్రయత్నం చేస్తుందని కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత రైతు వ్యతిరేక చట్టాలను తీసుకువచ్చిందని దేశంలోని రైతాంగం ముక్తకంఠంతో వ్యతిరేకించారని సుమారుగా సంవత్సరం పాటు జరిగిన ఈ పోరాటంలో 700 మంది అమాయక రైతులు బలిగొన్న చరిత్ర బిజెపికే ఉందని ఆ తర్వాతే రైతు పోరాటాలకు అలోగి రైతు వ్యతిరేక నల్ల చట్టాలను రద్దు చేసిందని కానీ ఆ ప్రమాదం ఇంకా పొంచి ఉందని ఆయన కోరారు. ప్రజల వాస్తవ సమస్యలు, వాటికి గల కారణాలపై దృష్టి సారించే విధంగా ప్రతిఘటనా పోరాటాన్ని నిర్మించడంపై దృష్టి సారించాలని పిలుపునిచ్చారు. దేశంలో పండే అన్ని పంటలకు లాభదాయకమైన ఎంఎస్‌పి కల్పించేందుకు చట్టపరమైన భరోసా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఈసంపల్లి బాబు, జిల్లా ఉపాధ్యక్షులు కోరబోయిన కుమారస్వామి, కడియాల వీరావారి, జిల్లా కమిటీ సభ్యులు ఇస్లావత్ నెహ్రూజీ, చింతకింది తిరుపతి, కట్కూరి శ్రీనివాస్‌రెడ్డి, లింగాల మల్లయ్య, జంగా మల్లికార్జున్, బిల్లా భూపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ వద్దిరాజుకు శుభాకాంక్షలు, కృతజ్ఞతలు



**నెక్కొండ, మార్చి 10, ప్రభాతవార్త**

రాజ్యసభకు తిరిగి ఏకగ్రీవంగా ఎన్నికైన వద్దిరాజు రవిచంద్రకు వరంగల్ జిల్లా నెక్కొండ మండలం సూరిపల్లి ప్రముఖులు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. హైదరాబాద్ బంజారాహిల్స్ ఎమ్మెల్యే కాలనీలో ఎంపి రవిచంద్ర నివాసంలో ఆదివారం సాయంత్రం ఆ గ్రామ మాజీ సర్పంచ్ సింగారపు భాస్కర్ రాజు, శివాలయం గుడిపాలక కమిటీ చైర్మన్ కోటగిరి సాంబయ్య, కార్యదర్శి పూజారి శ్రీనివాస్‌గౌడ్, సభ్యులు బోళ్ల రాజయాదవ్, కొత్తకొండ రాజుగౌడ్, ఆయన్ని కలిసి మొక్కను బహూకరించి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే సూరిపల్లిలో శివాలయం నిర్మాణానికి సహాయం చేసినందుకు గాను హృదయపూర్వక కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలిపారు.

# ప్రశాంతంగా ఉచిత కోచింగ్ ఎంట్రెన్స్ పరీక్ష

**ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 10 ప్రభాతవార్త :** రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో వివిధ పోటీ పరీక్షలకు ఉచితంగా శిక్షణ ఇవ్వడానికి గాను అర్హత పరీక్షను ఆదివారం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో నిర్వహించారు. ఈ పరీక్షకు మొత్తం 1030మంది దరఖాస్తు చేసుకోగా 670మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొ.జ్యోతి ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్షలు ఉదయం 11గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు నిర్వహించడం జరిగిందన్నారు. పరీక్షలను పరిశీలించిన వారిలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పుల్లా రమేష్, డా.జగన్ తదితరులు ఉన్నారు.